ప్రజా కలం
Digital Editions
http://prajakalam.com
epaper.prajakalam.com
paperboy.com
www.magzter.com

https://prajakalam.com
RNI No.TELTEL/2010/33275

# ప్రజా కలం

PRAJA KALAM Telugu Daily
తెలుగు దినపత్రిక

ప్రజా కలం
PRAJA KALAM Telugu Daily
Classifieds
&
Public Notice
Advertising
5 Lines Rs.250 only
క్లాసిఫైడ్స్
సంప్రదించండి
9010972526

శనివారం | 18-01- 2025 | సంపుటి: 15 , సంచిక: 289 | నిజామాబాద్ | పేజీలు: 12, | వెల: 3/-
◆ ఎడిటర్: కలకొండ రామకృష్ణ ◆

Circulated to Hyderabad,Ranagareddy,Nizamabad, Warangal, Mulugu, Shadnagar, Yadadri, Nalgonda, karimnagar, khammam, Medak, Sangareddy, Siddipet, Medchal, Jagityal,Vemulawada

### తెలంగాణలో సింగపూర్ తరహా

# విద్యా విధానం

## ఆ దేశ ఐటీఈతో స్కిల్స్ యూనివర్సిటీ ఒప్పందం

### పారిశ్రామిక అవసరాలకు అనుగుణంగా సిలబస్

**పట్టా పొందగానే ఉద్యోగం దక్కేలా శిక్షణ - విద్యా విధానంలో విప్లవాత్మకమన్న సీఎం రేవంత్**




**హైదరాబాద్, జనవరి 17 (ప్రజాకలం ప్రతినిధి):** కాలేజీలో చదువుతుండగానే విద్యార్థికి ఉద్యోగావకాశం సిద్ధంగా ఉండే విద్యా విధానాన్ని తెలంగాణలో అమలు చేయనున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. సింగపూర్‌లో ప్రభుత్వ అధీనంలోని ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్ (ఐటీఈ)లో ఈ విధానం అమల్లో ఉందని, దీనిని రాష్ట్రంలోని సాంకేతిక విద్యాసంస్థల్లో అమలు చేస్తామని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ఏర్పాటు చేస్తున్న యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీలో తొలుత పూర్తిస్థాయిలో ఈ విధానాన్ని అమలు చేయనున్నట్లు, ఆ తర్వాత ఐటీఐ, పాలిటెక్నిక్, ఇంజనీరింగ్

తరువాయి 2వ పేజీలో...



### ఫార్ములా-ఈ కేసులో

## నేడు గ్రీన్‌కో ఎండీ విచారణ

**చలమలశెట్టి అనిల్‌ను ప్రశ్నించనున్న ఏసీబీ**
**ఏస్ నెక్ట్స్‌జెన్ పుట్టుక, అంతర్ధానం వెనుక సంగతి ఏమిటన్న దానిపై విచారించే అవకాశం!**

హైదరాబాద్, జనవరి 17: ఫార్ములా-ఈ కారు రేసు వ్యవహారంలో కీలకపాత్ర పోషించిన ఏస్ నెక్ట్స్‌జెన్, దాని మాతృసంస్థ గ్రీన్‌కో ఎండీ చలమలశెట్టి అనిల్ కుమార్‌ను శనివారం ఏసీబీ అధికారులు ప్రశ్నించనున్నారు. ఫార్ములా-ఈ కారు రేసు కేసు విచారణ ప్రారంభమయ్యాక ఏసీబీ అధికారులు ఇప్పటికే గ్రీన్‌కో, ఏస్ నెక్ట్స్‌జెన్, ఏస్ రేస్, ఏస్ అర్బన్ డెవలపర్స్ కార్యాలయాల్లో సోదాలు నిర్వహించి పలు కీలక ఆధారాలు సేకరించారు. మరోవైపు చలమలశెట్టి అనిల్‌కుమార్‌కు, మాజీమంత్రి కేటీఆర్‌కు మధ్య సాన్నిహిత్యం ఉందని, అందుకే త్రైపాక్షిక ఒప్పందానికి ముందు గ్రీన్‌కో నుంచి బీఆర్ఎస్ పార్టీకి రెండు

తరువాయి 2వ పేజీలో...

### నాలుగేళ్లలో పథకాలన్నీ

## అమలు చేసి చూపిస్తాం



**కేటీఆర్‌కు నోటి దురుసు: చామల కిరణ్‌కుమార్‌రెడ్డి**
**ప్రజల దృష్టిని మరల్చేందుకు రైతు దీక్ష : జీవన్‌రెడ్డి**

**హైదరాబాద్, జనవరి 17 (ప్రజాకలం ప్రతినిధి):** 'మా ప్రభుత్వానికి ఇంకా నాలుగేళ్ల టైమ్ ఉంది. ఈ నాలుగేళ్లలో అన్ని స్కీములూ అమలు చేసి చూపిస్తం' అని కాంగ్రెస్ ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి వ్యాఖ్యానించారు. నాలుగేళ్లలో పథకాలు అమలు చేయకుంటే ప్రజలే తమకు బుద్ధి చెబుతారన్నారు. కేటీఆర్‌కు నోటి దురుసు ఎక్కువైందని, అతి త్వరలో ఆయన చేసిన స్కామ్‌లన్నీ బయటికి రాబోతున్నాయని శుక్రవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. త్వరలోనే కేటీఆర్ పిచ్చాసుపత్రికి వెళ్లడం ఖాయమన్నారు. 2014, 2018 ఎన్నికల మ్యానిఫెస్టోల్లోని అంశాల్లో 20 శాతం కూడా బీఆర్ఎస్ అమలు చేయలేదన్నారు. కేటీఆర్‌కు చేయాల్సింది లై డిటెక్టర్ టెస్టు కాదని, నార్కో అనాలసిస్ టెస్టు అని ఎమ్మెల్యే మధుసూధన్‌రెడ్డి అన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం చేసింది రుణమాఫీ కాదని, వడ్డీ మాఫీనేనని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి అన్నారు. ఏకకాలంలో రూ. 2 లక్షల మేరకు రుణమాఫీ చేశామని.. సన్న వడ్లకు బోనస్‌ఇస్తున్నామనిచెప్పారు. ఈనెల 26 నుంచి రైతు భరోసా, ఆత్మీయ భరోసాల కింద ఏడాదికి రూ. 12 వేలు చొప్పున ఇవ్వనున్నట్లు గుర్తు చేశారు. వీటన్నింటి నుంచి ప్రజల దృష్టిని మళ్లించేందుకే కేటీఆర్ రైతు దీక్ష పేరిట నాటకాలాడుతున్నారని విమర్శించారు. కాగా, నిండు సభలో అంబేద్కర్‌ను కేంద్ర హోంమంత్రి అమిత్‌షా అవమానిస్తే.. ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్ దేశాన్నే అవమానించారని కాంగ్రెస్ సీనియర్ నేత వి. హన్మంతరావు మండిపడ్డారు.



### బీఆర్ఎస్ చీకటి ఒప్పందాల వల్లే

## కృష్ణా జలాల్లో రాష్ట్రానికి తీరని అన్యాయం

### మన వాటా సాధించడంలో విఫలం

**- రాష్ట్ర ప్రయోజనాల కోసమే కాంగ్రెస్ పోరాటం: మంత్రి ఉత్తమ్**

**హైదరాబాద్, జనవరి 17 (ప్రజాకలం ప్రతినిధి):** కృష్ణా జలాల్లో న్యాయమైన వాటా సాధించడంలో పదేళ్లపాటు బీఆర్ఎస్ ప్రభుత్వం విఫలమయిందని, రాష్ట్ర ప్రయోజనాలను తాకట్టుపెట్టిందని నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. 2015 జూన్‌లో నీటి వాటాల పంపిణీకి ఒప్పందం జరగ్గా... 811 టీఎంసీల్లో ఏపీ 512 టీఎంసీలు వాడుకోవడానికి, తెలంగాణ కేవలం 299 టీఎంసీలు వాడుకునేలా చేసుకున్న ఒప్పందంపై అప్పటి టీఆర్ఎస్ ప్రభుత్వం సంతకాలు చేసిందని చెప్పారు. కృష్ణా జలాలను పదేళ్లపాటు పట్టించుకోని బీఆర్ఎస్ నేతలు, ఇప్పుడు నీతులు వల్లిస్తున్నారని ఆక్షేపించారు. కృష్ణా జలాలకు సంబంధించి తెలంగాణలో ఉన్న పరివాహక ప్రాంతం, ఆయకట్టు ఆధారంగా వాటాలు పెరగాలని కాంగ్రెస్ పార్టీ తొలినుంచి పోరాటం చేస్తోందని ఉత్తమ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఆ రోజు టీఆర్ఎస్(బీఆర్ఎస్) చేసుకున్న ఈ చీకటి ఒప్పందంతో తెలంగాణకు తీరని అన్యాయం జరిగిందని మండిపడ్డారు. కృష్ణా జలాల్లో న్యాయమైన వాటాలను తేల్చాలని పోరాటం చేయకుండా తాత్కాలిక కేటాయింపులకు ఎందుకు అంగీకరించారని నిలదీశారు. కృష్ణా జలాల్లో తెలంగాణకు 70 శాతం, ఏపీకి 30 శాతం మాత్రమే కేటాయింపులు ఉండాలనే వాదనను కాంగ్రెస్ ప్రభుత్వం కృష్ణా ట్రైబ్యునల్‌లో లేవనెత్తిందన్నారు. తెలంగాణకు న్యాయంగా దక్కాల్సిన వాటా విషయంలో బీఆర్ఎస్ ప్రభుత్వ వైఖరిని కాంగ్రెస్ నిలదీసినందుకే సెక్షన్ (3) అంశం తెరపైకి వచ్చిందన్నారు. నదీ జలాల వాటాలు తేల్చకుండా జాప్యం కావడంలో ప్రధాన దోషి బీఆర్ఎస్ అని, వాళ్ల హయాంలోనే తెలంగాణకు ద్రోహం జరిగిందన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాతనే ట్రైబ్యునల్ ద్వారా తొందరగా నీటి కేటాయింపులు చేయాలని కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి పెంచామన్నారు. బీఆర్ఎస్ హయాంలోనే ఏపీ ప్రభుత్వం కృష్ణా జలాలను అడ్డగోలుగా తరలించిందని, పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటరీ సామర్థ్యాన్ని అదనంగా మరో 44 వేల క్యూసెక్కులకు పెంచిందని విమర్శించారు. పోతిరెడ్డిపాడు విస్తరణ పనులకు ఏపీ ప్రభుత్వం అనుమతులిస్తే.... బీఆర్ఎస్ ప్రభుత్వం ఎందుకు చూసీ చూడనట్లు నటించిందని ప్రశ్నించారు. ఇక గోదావరి జలాలను రాయలసీమ దాకా తీసుకెళ్లి రాయలసీమను సస్యశ్యామలం చేస్తామని చెప్పిందెవరు...? కేసీఆరా...? కాదా...? అని నిలదీశారు.

### రేవంత్.. రుణమాఫీపై గ్రామాల్లో

## తేల్చుకుందామా?

**ఈ నెల 26న రైతు భరోసా**
**రూ.15వేలు ఇవ్వాలి**
**లేదంటే వెంటాడుతాం..**
**ఎన్ని కేసులైనా తగ్గం: కేటీఆర్**



షాద్‌నగర్, జనవరి 17: ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు హామీల్లో అర గ్యారెంటీని (మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం) మాత్రమే అమలు చేసి మిగతావి తుస్సుమనిపించారని.. ఇది రేవంత్‌రెడ్డి ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనమని మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. "రైతులందరికీ రుణ మాఫీ కాలేదని నిరూపించడానికి మేం సిద్ధం. పూర్తయిందని మీరు రుజువు చేస్తే రాజకీయ సన్యాసం తీసుకుంటాం. మా ఎమ్మెల్యేలతో పాటు పార్టీ కార్యకర్తలం తా రాజీనామా చేస్తారు. రేవంత్.. మాతో గ్రామాలకు మీరు వస్తారా? మీకు సమయం లేకుంటే మంత్రులనైనా పంపించండి" అని సవాల్ విసిరారు. అమ్మకు అన్నం పెట్టనోడు.. పిన్నమ్మకు బంగారు గాజులు చేయిస్తా అన్నట్లుగా తెలంగాణలోనే పూర్తిగా విఫలమైన సీఎం రేవంత్ ఢిల్లీలో చక్రం తిప్పుతానని అనడం పెద్ద జోక్‌గా పేర్కొన్నారు. రంగారెడ్డి జిల్లా షాబాద్‌లో శుక్రవారం బీఆర్ఎస్ రైతు దీక్ష కార్యక్రమంలో కేటీఆర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..

తరువాయి 2వ పేజీలో...

## అర్హులకు ఇందిరమ్మ ఇళ్లు

**- త్వరలో సర్వేయర్లు, గ్రామాధికారుల నియామకం : మంత్రి పొంగులేటి**



హైదరాబాద్, జనవరి 17 : రాష్ట్రంలో సర్వేయర్లు, గ్రామాధికారుల నియామకాలను త్వరలో చేపట్టనున్నట్లు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఇందుకోసం విధివిధానాలను తక్షణమే రూపొందించి, ఎంపిక, పరీక్ష నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. గ్రామాల్లో రెవెన్యూ వ్యవస్థ, సర్వేయర్ల నియామకం, ఇందిరమ్మ ఇళ్ల పథకం అమలు తదితర అంశాలపై సచివాలయంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారితో కలిసి శుక్రవారం ఆయన సమీక్ష నిర్వహించారు.

గతంలో వీఆర్వో, వీఆర్ఏలుగా పనిచేసిన వారికి పరీక్ష నిర్వహించేందుకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని రెవెన్యూ ముఖ్య కార్యదర్శి నవీన్ మిత్తల్‌ను ఆదేశించారు. రాష్ట్రంలో ప్రస్తుతం 450 మంది సర్వేయర్లు ఉన్నారని, అదనంగా మరో 1000 మంది సర్వేయర్ల అవసరం ఉందన్నారు. అందుకు అవసరమైన ఎంపిక ప్రక్రియకు ప్రణాళికలు రూపొందించాలని, ఎంపిక పారదర్శకంగా చేపట్టాలని అధికారులకు సూచించారు. ఇందిరమ్మ ఇళ్లకు అర్హులైన లబ్ధిదారులతో కూడిన జాబితాలను గ్రామసభల్లో పెట్టాలని అధికారులను ఆదేశించారు. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో ఇళ్ల నిర్మాణానికి ప్రత్యేక కార్యచరణ సిద్ధం చేయాలని సూచించారు.

## తెలంగాణలో సింగపూర్ తరహా
# విద్యా విధానం

మొదటి పేజీ తరువాయి...

లాంటి సాంకేతిక విద్యలో అమలు చేయాలని భావిస్తున్నట్లు పేర్కొన్నారు. సింగపూర్ ఐటీఈ.. పదో తరగతి చదివే విద్యార్థుల స్థాయి నుంచి, చదువు పూర్తి చేసిన యువత, ఆసక్తి ఉన్న ఏ వయసు వారికైనా పరిశ్రమలు, ఐటీ సంస్థల సహకారంతో జాబ్ రెడీ శిక్షణనిస్తుంది. 'స్కిల్స్ ఫర్ ఫ్యూచర్, స్కిల్స్ ఫర్ లైఫ్' అనే నినాదంతో పనిచేస్తున్న ఐటీఈలో ప్రస్తుతం 28 వేల మంది శిక్షణ పొందుతున్నారు. మొత్తం 100 ఫుల్ టైమ్ కోర్సులకు ఆన్‌లైన్, క్యాంపస్ శిక్షణ లభిస్తుంది. దీనికితోడు ఐటీఈకి 5వేల పరిశ్రమలతో భాగస్వామ్యం ఉంది. పరిశ్రమలు తమకు అవసరమైన మానవ వనరులకు నేరుగా శిక్షణ ఇచ్చి.. ఉద్యోగ అవకాశాలు కల్పిస్తాయి. ఈ విధానాన్ని తెలంగాణ రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ ఇప్పటికే అధ్యయనం చేసింది. అక్కడి విధానాన్ని రాష్ట్ర అవసరాలకు అనుగుణంగా మార్పులు చేసి ఇక్కడ అమలు చేయాలని నిర్ణయించింది.

**ఐటీఈతో స్కిల్స్ యూనివర్సిటీ ఒప్పందం**

సింగపూర్ ఐటీఈ స్ఫూర్తితో తెలంగాణలో ఏర్పాటైన యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ.. తన శిక్షకులకు ఐటీఈతో శిక్షణ (ట్రెయినింగ్ ఫర్ ట్రెయినర్స్) ఇప్పించేలా పరస్పర అవగాహన ఒప్పందం (ఎంవోయూ) కుదుర్చుకుంది. ప్రస్తుతం సింగపూర్ పర్యటనలో ఉన్న సీఎం రేవంత్‌రెడ్డి, ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు శుక్రవారం ఐటీఈ ప్రతినిధులతో సమావేశమయ్యారు. వీరి సమక్షంలో ఐటీ, పరిశ్రమల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేశ్‌రంజన్, యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ వైస్ చాన్స్‌లర్ సుబ్బారావు, ఐటీఈ డిప్యూటీ డైరెక్టర్ ఫాబియన్ చియాంగ్ ఒప్పంద పత్రాలను మార్చుకున్నారు. ఈ ఒప్పందంతో.. పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా ఉన్న సింగపూర్ ఐటీఈ తమ పాఠ్యాంశాలను (కరికులమ్) తెలంగాణ రాష్ట్రంతో పంచుకోనుంది. ఇక్కడి పారిశ్రామిక అవసరాలకు అనుగుణంగా విద్యార్థులకు కావాల్సిన సహకారం అందించనుంది. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ.. విద్యా విధానంలో ఇదో విప్లవాత్మకమైన నిర్ణయమన్నారు. చదువు పూర్తయ్యాక ఉద్యోగం వస్తుందా, రాదా.. అన్న ఆందోళనలో ఉండే యువతకు తాజా ఒప్పందం శుభవార్త అని వ్యాఖ్యానించారు. ఈ ఒప్పందంతో రాష్ట్రంలోని యువతకు ఉపాధి అవకాశాలు లభించడంతోపాటు పరిశ్రమలకు నైపుణ్యమున్న మానవ వనరులు లభిస్తాయని పేర్కొన్నారు. ఐటీఈ ప్రతినిధులతో భేటీ అనంతరం సింగపూర్ విదేశాంగ మంత్రి వివియన్ బాలకృష్ణన్‌తో సీఎం రేవంత్, మంత్రి శ్రీధర్‌బాబు సమావేశమయ్యారు. రాష్ట్ర ప్రభుత్వానికి సింగపూర్ ఐటీఈ అందిస్తున్న సహకారానికి ధన్యవాదాలు తెలిపారు. పారిశ్రామిక రంగంలో సింగపూర్ ప్రపంచానికే ఆదర్శంగా నిలుస్తోందని సీఎం రేవంత్ కొనియాడారు.

## రేవంత్.. రుణమాఫీపై గ్రామాల్లో
# తేల్చుకుందామా?

మొదటి పేజీ తరువాయి...

ప్రతి రైతుకు రూ.15 వేలు చెల్లించాల్సిందే. రైతు కూలీలకు కూడా రూ.12 వేలు ఇవ్వాల్సిందేనని అన్నారు. రైతు భరోసా పథకం కింద రూ.15 వేలు ఇస్తామని చెప్పి రూ.12 వేలకు కుదించడం సరికాదన్నారు. "లోక్‌సభ ఎన్నికలకు ముందు రైతు భరోసా జమ చేసి తర్వాత చేతులెత్తేశారు. వానాకాలం పంట రైతు భరోసా రూ.7500 ఇవ్వలేదు. వేం నిలదీస్తుంటే దసరా, దీపావళి అని దాటవేశారు. ఇప్పుడు జనవరి 26 అని చెబుతున్నారు. ఇకనైనా ఇస్తారా? ఈ దీక్ష ఆరంభం మాత్రమే. కాంగ్రెస్ హామీలను అమలు చేయకుంటే వెంటాడుతూనే ఉంటాం. ప్రశ్నిస్తే రేవంత్ సర్కార్ కేసులు పెడుతోంది. ఎన్ని కేసులైనా భయపడేదే లేదు" అని అన్నా రు. ఒక్కో రైతుకు ప్రభుత్వం రూ.17,500, రాష్ట్రంలోని 1.67 కోట్ల మంది మహిళలకు రూ.30 వేలు బాకీ పడిందని.. స్థానిక సంస్థల ఎన్నికలప్పుడు కాంగ్రెస్ వాళ్లు ఓట్ల కోసం వస్తే ముందు ఈ డబ్బులను చెల్లించి ఓట్లు అడగండి అని డిమాండ్ చేయాలని ప్రజలకు పిలుపునిచ్చారు.

**రాహుల్, రేవంత్ పైనే కేసులు పెట్టాలి**

సీఎం రేవంత్ పచ్చి మోసగాడు, అబద్ధాల కోరు అని.. హామీలు అమలు చేయనందుకు రేవంత్, కాం గ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీపై మోసం కేసు పెట్టాలని కేటీఆర్ వ్యాఖ్యానించారు. త్వరలోనే చేవెళ్ల నియోజకవర్గానికి ఉప ఎన్నిక రాబోతుందని జోస్యం చెప్పారు. దీక్షలో ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి, ఎమ్మెల్సీ నవీన్‌రెడ్డి, మాజీమంత్రులు మహమూద్ అలీ, సబిత, శ్రీనివాసగౌడ్, మాజీ ఎమ్మెల్యేలు పట్నం నరేందర్‌రెడ్డి, అంజయ్య యాదవ్, మెతుకు ఆనంద్ పాల్గొన్నారు.

**అలీబాబా అరడజన్ దొంగల్లా రేవంత్ దోపిడీ ముఠా సంచారం**

రాష్ట్రంలో అలీబాబా అరడజన్ దొంగల మాదిరిగా సీఎం రేవంత్‌రెడ్డికి సంబంధించిన దోపిడీ ముఠా సంచరిస్తోందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వ్యాఖ్యానించారు. సీఎం సోదరులు తిరుపతిరెడ్డి, కొండల్‌రెడ్డితో పాటు వేం నరేందర్‌రెడ్డి, రోహిన్‌రెడ్డి, ఫహీం, ఖురేషి, ఏవీ రెడ్డిలు ముఠాగా ఏర్పడి రాష్ట్రంలో తిరుగుతున్నారన్నారు. ఈ ముఠా పలు కంపెనీల యాజమాన్యాన్ని బ్లాక్‌మెయిల్ చేస్తూ డబ్బులు వసూలు చేస్తోందని ఆరోపించారు. కబ్జా లు, భూదందాలే వీరి లక్ష్యం అని అన్నారు. శుక్రవారం కేటీఆర్ మీడియాతో చాట్‌చాట్‌గా మాట్లాడారు. "రేవంత్‌రెడ్డి పెద్ద అవకాశవాది.. మోసకారి.. ఇందుకు నిదర్శనం ఎన్నికల హామీలను విస్మరించడమే.. అలాగే రాహుల్‌గాంధీ, ప్రియాంకాగాంధీలు కూడా తెలంగాణ ప్రజలను మోసం చేసి వెళ్లిపోయారు. తెలంగాణ కాంగ్రెస్ చేస్తున్న మోసాలపై సోనియా, రాహుల్, ప్రియాంక గాంధీలను పార్టీ నాయకులు ప్రశ్నించాలి" అని కేటీఆర్ అన్నారు. కాంగ్రెస్ ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి జగిత్యాలలో జరుగుతున్న పార్టీ విభేదాల గురించి ఎలా ప్రశ్నిస్తున్నారో అలాగే రాష్ట్రంలో జరుగుతున్న మోసాల గురించి కూడా ప్రశ్నిస్తే బాగుంటుందన్నారు. బీజేపీ, కాం గ్రెస్ పార్టీలు కలిసి ఈడీ, ఏసీబీ కేసులు పెడుతున్నా తాము ప్రజల తరఫున ప్రశ్నిస్తూనే ఉంటామని స్పష్టం చేశారు. గ్రీన్ కో కంపెనీకి గత బీఆర్ఎస్ ప్రభుత్వం నుంచి రూపాయి లాభం కూడా జరగలేదని, మరి క్విడ్‌ప్రోకో అనే మాట ఎందుకు వస్తుందో అర్థం కావడం లేదన్నారు. ఒక మంత్రిగా నిర్ణయం తీసుకున్నానని, ఇప్పటికీ దానికే కట్టుబడి ఉన్నానని స్పష్టం చేశారు. త్వరలోనే పది నియోజకవర్గాల్లో ఉప ఎన్నికలు వస్తాయని చెప్పారు.

# ఫార్ములా-ఈ కేసులో నేడు గ్రీన్‌కో ఎండీ విచారణ

మొదటి పేజీ తరువాయి...

విడతలుగా రూ.41 కోట్ల ఎలక్టోరల్ బాండ్లు వచ్చాయని కాంగ్రెస్ నాయకులు ఆరోపిస్తున్నారు. కాగా, హైదరాబాద్ వేదికగా 4 సెషన్లలో ఫార్ములా-ఈ కారు రేసు నిర్వహించడం కోసం పురపాలకశాఖ, ఫార్ములా-ఈ ఆపరేషన్స్ (ఎఫ్ఈవో), ఏస్ నెక్స్ట్‌జెన్ మధ్య 2022 అక్టోబరు 25న త్రైపాక్షిక ఒప్పందం జరిగింది. ఏస్ నెక్స్ట్‌జెన్ ప్రమోటర్‌గా ఉంటూ 9, 10, 11, 12 సెషన్లకు సంబంధించిన ఫీజును ఎఫ్ఈవోకు చెల్లిస్తోంది. వాస్తవానికి ప్రమోటర్ పాత్రలో తెరపైకి వచ్చిన ఏస్ నెక్స్ట్‌జెన్, దీని సిస్టర్ కంపెనీ ఏస్ రేస్‌కు స్పోర్టింగ్‌లో ఎలాంటి అనుభవం లేదు. ఈ కంపెనీలన్నింటిలో చలమలశెట్టి అనిల్‌కుమార్ కీలక హోదాల్లో ఉన్నారు. బ్రిటన్‌కు చెందిన ఎఫ్ఈవోతో మాజీ మంత్రి కేటీఆర్ తొలి దఫా చర్చలు జరిపిన తర్వాత హఠాత్తుగా ఏస్ నెక్స్ట్‌జెన్, ఏస్ రేస్ కంపెనీలను 2022 జూలైలో రిజిస్ట్రేషన్ చేయించారు. రిజిస్ట్రేషన్‌కు 15రోజుల ముందే గ్రీన్‌కో నుంచి రూ.10 కోట్ల ఎలక్టోరల్ బాండ్లు బీఆర్ఎస్ పార్టీకి అందాయి. అంతకు 2నెలల ముందు అదే సంస్థ నుంచి రూ.31 కోట్ల ఎలక్టోరల్ బాండ్లు గులాబీ పార్టీకి వచ్చాయి. ఆ తర్వాతే ఏస్ నెక్స్ట్‌జెన్, ఏస్ రేస్ కంపెనీలు తెరపైకి రావడం, వీటిలో ఏస్ నెక్స్ట్‌జెన్‌కు ప్రమోటర్ హోదా దక్కడం జరిగింది. ఏస్ నెక్స్ట్‌జెన్ కంపెనీ.. ఎఫ్ఈవోకు చెల్లించాల్సిన ఫీజు కోసం అనిల్‌కుమార్ చలమలశెట్టికి చెందిన ఏస్ అర్బన్ డెవలపర్స్ నుంచి రూ.90 కోట్ల రుణం తీసుకుంది. ఈ విషయం ఇటీవలే ఏసీబీ తనిఖీల్లో వెల్లడైంది. అయితే 10వ సెషన్ రేసు ప్రారం భం కావడానికి ముందే ఏస్ నెక్స్ట్‌జెన్ వెనక్కి తగ్గింది. ఓవైపు ఫార్ములా-ఈ కారు రేసు వల్ల రూ. 700 కోట్ల వ్యాపారం జరిగిందని కేటీఆర్ చెబుతుంటే.. ఈ కంపెనీ రెండో సెషన్‌కు వెళ్లకుండా వెనక్కి తగ్గడానికి కారణమేంటన్న విషయంపై స్పష్టత కోసం ఏసీబీ అధికారులు యత్నిస్తున్నారు. ఏస్ నెక్స్ట్‌జెన్ వెనక్కి తగ్గడం వల్లే రెండో ఒప్పందం జరగడం, ఒప్పందానికి ముందే రూ.45.71 కోట్లను హెచ్ఎండీఏ నిధుల నుంచి ఎఫ్ఈవోకి చెల్లింపులు జరిగాయి. అనిల్‌కుమార్ కంపెనీల నుంచి రూ.41 కోట్లు బాండ్ల రూపంలో అందడం వల్లే కేటీఆర్ ఈ కంపెనీపై న్యాయపరమైన చర్యలు తీసుకోవద్దని అధికారులను ఆదేశించారా? అనే విషయాలను ఏసీబీ పరిశీలిస్తున్నట్లు సమాచారం.



# డ్రగ్స్ రహిత తెలంగాణ కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

## - రాష్ట్ర మంత్రి కొండా సురేఖ

హైదరాబాద్ (ప్రజాకలం ప్రతినిధి): డ్రగ్స్ రహిత తెలంగాణ కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ పిలుపునిచ్చారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పిలుపు మేరకు డ్రగ్స్, మత్తు పదార్థాలకు వ్యతిరేకంగా రాష్ట్ర ప్రజలను జాగృతం చేసేందుకు తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్స్ యూనియన్ రాష్ట్రవ్యాప్త ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించడం అభినందనీయమని అన్నారు.

వరంగల్ జిల్లాలో నిర్వహించబోయే డ్రగ్స్ వ్యతిరేక ప్రచార కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్ ను మంత్రి సురేఖ శుక్రవారం సెక్రటేరియట్ లో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ స్టేట్ జర్నలిస్టు యూనియన్ అధ్యక్షులు పురుషోత్తం నారగోని, ప్రధాన కార్యదర్శి తోకల అనిల్ కుమార్, ములుగు జిల్లా అధ్యక్షుడు రాజు, మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు చిర్రగోని ఉదయ్ ధీర్,వరంగల్ జిల్లా ఉపాధ్యక్షులు లింగబత్తిని కృష్ణ, శ్రీనాథ్ తదితరులు పాల్గొన్నారు.

# కావాలనే కేసులు..

## - విచారణ తర్వాత కౌశిక్ రెడ్డి కామెంట్స్

%హైదరాబాద్, జనవరి 17: బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి విచారణ ముగిసింది. బంజారాహిల్స్ సీఐ విధులకు ఆటంకం కలిగించారని కౌశిక్ రెడ్డిపై కేసు నమోదు అయ్యింది. ఈ కేసుకు సంబంధించి శుక్రవారం ఉదయం మాసబ్ ట్యాంక్ పోలీసుల ఎదుట ఎమ్మెల్యే విచారణకు హాజరయ్యారు. దాదాపు గంట పాటు విచారణ చేసిన పోలీసులు.. ఆయన స్టేట్‌మెంట్‌ను రికార్డు చేశారు. కౌశిక్ రెడ్డిని మాసబ్ ట్యాంక్ పోలీసులు 32 ప్రశ్నలు అడిగి స్టేట్‌మెంట్‌ను రికార్డు చేశారు. విచారణ అనంతరం బీఆర్ఎస్ ఎమ్మెల్యే మీడియాతో మాట్లాడుతూ.. తనపై ప్రభుత్వం అక్రమ కేసులు బనాయిస్తున్నారని ఆరోపించారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఆరు హామీలపై ప్రశ్నిస్తే తనపై కేసులు పెడుతున్నారని విమర్శించారు. 420 హామీలు, ఆరు గ్యారెంటీలపై ప్రశ్నిస్తూనే ఉంటానని స్పష్టం చేశారు. డిసెంబర్ 4న తాను బంజారాహిల్స్ పోలీస్‌స్టేషన్‌కు ఫిర్యాదు చేయడానికి వెళ్ళానని.. బంజారాహిల్స్ ఏసీపీ అపాయిట్మెంట్ తీసుకుని మరీ వెళ్లినట్లు తెలిపారు. తన ఫోన్ ట్యాపింగ్ జరిగినట్లు ఫిర్యాదు చేయడానికి పోతే తిరిగి తనపైనే కేసులు పెట్టారన్నారు. తాను ఇచ్చిన ఫిర్యాదుపై ఇప్పటి వరకు ఎందుకు ఎఫ్ఐఆర్ నమోదు చేయలేదని ప్రశ్నించారు. పండుగ రోజు కూడా దొంగ లాగా తనను అరెస్ట్ చేసి తీసుకుపోయారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈరోజు మాసబ్ ట్యాంక్ పోలీసులు 32 ప్రశ్నలు సంధించారన్నారు. "అడిగిన ప్రశ్నే అడిగారు.. నేను అన్నింటికీ సమాధానం చెప్పాను" అని ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి వెల్లడించారు. కాగా.. గత ఏడాది డిసెంబర్ 4న తన ఫోన్ ట్యాపింగ్ జరిగిందని బంజారాహిల్స్



పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయడానికి కౌశిక్ రెడ్డి వచ్చారు. అయితే తన వాహనాన్ని సీఐ వాహనానికి అడ్డుపెట్టి అనుచరులతో ఆయన హల్‌చల్ చేశారు. దీంతో పోలీసుల విధులకు ఆటంకం కలిగించాడని గతంలో కౌశిక్ రెడ్డిపై పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ వ్యవహారంపై బంజారాహిల్స్ పీఎస్‌లో ఇన్‌స్పెక్టర్ రాఘవేందర్ ఫిర్యాదు చేశారు. దీంతో కౌశిక్ రెడ్డిపై పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ కేసులో దర్యాప్తు అధికారిగా మసాబ్ ట్యాంక్ ఇన్‌స్పెక్టర్‌ను పోలీస్ ఉన్నతాధికారులు నియమించారు. అందులో భాగంగా విచారణకు హాజరు కావాలంటూ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డికి పోలీసులు నోటీసులు జారీ చేశారు. దీంతో కౌశిక్ రెడ్డి పోలీసుల ఎదుట విచారణకు హాజరయ్యారు.

# బాధితులకు అండగా నిలవాలి

## - జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యులు వడ్డేపల్లి రాంచందర్




వరంగల్ : ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల్లో పోలీసు శాఖ సత్వరమే స్పందించి, బాధితులకు అండగా నిలవాలని జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యుడు వడ్డేపల్లి రామచందర్ ఆదేశించారు. శుక్రవారం సాయంత్రం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జాతీయ ఎస్సీ కమిషన్ సంచాలకులు సునీల్ కుమార్ బాబు, రీసర్చ్ అధికారి డి. వరప్రసాద్, జిడబ్ల్యూఎంసీ కమిషనర్ డాక్టర్ అశ్వినీ తానాజీ వాఖడే, అదనపు కలెక్టర్ సంధ్యారాణి, డిసిపి రవీందర్, డిఆర్ ఓ విజయలక్ష్మి లతో కలిసి జాతీయ కమిషన్ సభ్యులు రామచందర్ జిల్లాలో ఎస్సీల సంక్షేమం, తీసుకుంటున్న చర్యలు తదితర అంశాలపై అన్ని శాఖల అధికారులతో శాఖల వారీగా సుదీర్ఘంగా సమీక్షించారు. ఈ సందర్భంగా విద్య, వైద్యం, రుణాలు, సంక్షేమ, అభివృద్ధి, రంగంలో ఎస్సీ వర్గాల ప్రజలకు అందిస్తున్న సంక్షేమం, సదుపాయాలను గురించి జిడబ్ల్యూ ఎంసీ కమిషనర్ డాక్టర్ అశ్వినీ తానాజీ వాఖడే వివరించారు. అనంతరం జిల్లా అధికారులు శాఖల వారీగా అమలు చేసిన ప్రగతి నివేదికలను వివరించారు. రెవెన్యూ శాఖ, విద్యా శాఖ, వ్యవసాయ, పంచాయతీరాజ్ శాఖ పరిశ్రమలు, ఎస్సీ సంక్షేమ శాఖ, గ్రామీణ అభివృద్ధి శాఖ, సిరికల్చర్, జిడబ్ల్యూఎంసి, ఎస్.సి కార్పొరేషన్, దళిత బంధు, తదితర శాఖలు ఎస్సిలకు సంక్షేమం అమలు, పోలీసు శాఖ ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల వివరాల ప్రగతిని అధికారులు వివరించారు. ఈ సందర్భంగా జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యులు రామచందర్ మాట్లాడుతూ ప్రతి ఒక్క అధికారి క్రమశిక్షణతో విధులు నిర్వహిస్తూ ప్రజలకు సేవ చేయాలని, విధి నిర్వహణలో క్రమశిక్షణ చాలా కీలకమని అన్నారు. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులలో సకాలంలో పరిహారం అందేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో అన్నీ శాఖల జిల్లా అధికారులు, ఏసీపీ లు, లీడ్ బ్యాంక్ మేనేజర్, ఆర్డీవోలు తదితరులు పాల్గొన్నారు.

# కేటీఆర్‌కు కాంగ్రెస్ ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి కౌంటర్

హైదరాబాద్: మాజీ మంత్రి కేటీఆర్‌కు కాంగ్రెస్ ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి కౌంటర్ ఇచ్చారు. కేటీఆర్‌పై విచారణ జరుగుతోందని తనపై వచ్చిన ఆరోపణలను కేటీఆర్ వక్రీకరించే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. ఫార్ములా కేసు రేసు నుంచి దృష్టి మరల్చే ఎత్తుగడలను కేటీఆర్ చేస్తున్నారని ఆక్షేపించారు. ఇవాళ(శుక్రవారం) సీఎల్పీ మీడియా పాయింట్‌లో జీవన్‌రెడ్డి మాట్లాడుతూ.. తాము దీక్ష చేస్తేనే కాంగ్రెస్ ప్రభుత్వం రైతు భరోసా అమలు చేస్తుందని



చెప్పుకోవడానికి బీఆర్ఎస్ నేతలు ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఏడాదిలో దేశంలో ఎక్కడ లేని విధంగా రైతు సంక్షేమం కోసం పాటు పడుతుందని తెలిపారు. రైతు భరోసా పేరుతో ఈనెల 26వ తేదీ నుంచి రైతుకు ప్రోత్సాహం కింద ఎకరాకు రూ.12 వేలు ఇస్తామని జీవన్‌రెడ్డి చెప్పారు. రైతు కూలీలకు ఆత్మీయ భరోసా కింద రూ.12 వేల ఆర్థిక సహాయం అందజేస్తామని అన్నారు. బీఆర్ఎస్ పదేళ్లలో రైతు బంధు పేరుతో ఏడాదికి రూ.8వేల నుంచి రూ.10 వేలు ఇచ్చిందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రూ.10 వేల నుంచి రూ.12 వేలు ఇస్తుందని స్పష్టం చేశారు. భవిష్యత్తులో రూ.14వేలు కూడా కాంగ్రెస్ ఇవ్వబోతోందని అన్నారు. దేశంలో ఎక్కడ లేని విధంగా ఎకరాకు రూ.500 బోనస్ తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇస్తుందని చెప్పారు. రేషన్ కార్డుల ప్రక్రియ కూడా ఈనెల 26వ తేదీ నుంచి ప్రభుత్వం ఇస్తుందని చెప్పారు. బీఆర్ఎస్ హౌసింగ్ స్కీంను మర్చిపోయిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో ఉన్న ప్రతి నియోజకవర్గానికి 3500 ఇళ్లు ఇస్తుందని అన్నారు. బీఆర్ఎస్ 2023 ఎన్నికల సమయంలో రైతు రుణమాఫీ ఎత్తివేసిందన్నారు. బీజేపీ రుణమాఫీ మాట ఊసే ఎత్తలేదని చెప్పారు. కాంగ్రెస్ రుణమాఫీ చేస్తుంటే కిషన్ రెడ్డి కేంద్ర మంత్రిగా ఉండి నీతి ఆయోగ్‌లో ప్రస్తావిస్తే బాగుండేదని తెలిపారు. రైతాంగానికి ఉచిత విద్యుత్ మొదటగా కాంగ్రెస్ ప్రభుత్వమే ఇచ్చిందని జీవన్‌రెడ్డి గుర్తుచేశారు.

# క్రీడలతో శరీరక, మానసిక ఆరోగ్యం - సీపీ అంబర్ కిషోర్ ఝా

వరంగల్ క్రైమ్ :

వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో మూడవ స్పోర్ట్ అండ్ గేమ్స్ మీట్ 2025ను వరంగల్ పోలీస్ కమిషనర్ శుక్రవారం ప్రారంభించారు. మూడు రోజుల పాటు హనుమకొండలోని జవహర్ లాల్ నెహ్రూ స్టేడియంలో జరుగుతున్న పోలీస్ క్రీడల్లో తోలి రోజు ప్రారంభోత్సవ కార్యక్రమానికి వరంగల్ పోలీస్ కమిషనర్ ముఖ్య అతిథిగా హజరై క్రీడలను ప్రారంభించారు. ఈ సందర్భంగా పోలీస్ క్రీడాకారులు నిర్వహించిన మార్చ్‌ఫాస్ట్‌ను నిర్వహించగా, క్రీడలు నిర్వహిస్తున్న మైదానంలో పోలీస్ కమిషనర్ క్రీడా జెండాను ఎగురవేయడంతో పాటు, అకాశంలోకి పావురాలను, బెలూన్లను ఎగురవేయడగా పోలీస్ క్రీడాకారులు తీసుకవచ్చిన క్రీడా జ్యోతిని పోలీస్ కమిషనర్‌కు అందజే సారు. ఈ క్రీడల ప్రారంభోత్స వం సందర్భంగా పురుషుల, మహిళలకు ఎర్పాటు చేసిన ఎనిమిది వందల మీటర్ల పరుగు పోటీలతో , వాలీబాల్ క్రీడలను వరంగల్ పోలీస్ కమిషనర్ ప్రారంభించారు.



**గళం మీది కలం మాది**

మీ ప్రాంతంలో ఏ సమస్యనైనా పరిష్కరించడానికి 'ప్రజాకలం' మీకు తోడుగా ఉంటుంది. మీ సమస్యల వివరాలను, ఫోటోలను మాకు వాట్సప్ ద్వారా పంపవచ్చు. లేదా ఫోన్లో వివరించవచ్చు. వాటిని బాధ్యుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తాం.

జగిత్యాల: 94403 52123
పెద్దపల్లి :9849007793,9121348522
మెట్‌పల్లి : 95535 39999
రుద్రంగి : 86888 05981
బుగ్గారం : 99897 94948
గోదావరిఖని : 99899 35750
సిరిసిల్ల : 9014368563

◆ కరీంనగర్ ◆ జగిత్యాల ◆ పెద్దపల్లి ◆





# ప్రజాకలం

◆ ఉమ్మడి కరీంనగర్ ◆

శనివారం, జనవరి 18, 2025




## రెస్క్యూ సిల్వర్ జూబ్లీ అవార్డు గ్రహీతలను సన్మానించిన సింగరేణి రెస్క్యూ జిఎం..



గోదావరిఖని, జనవరి 17 : (ప్రజా కలం ప్రతినిధి) రామగుండం ఏరియాలోని ప్రధాన రెస్క్ స్టేషన్ లో శుక్రవారం రోజు జరిగిన కార్యక్రమంలో సింగరేణి రెస్క్యూ సర్వీసులో 25 సంవత్సరాలు పూర్తి చేసుకుని ఝార్ఖండ్ రాష్ట్రంలోని ధన్బాద్ లో రెస్క్యూ సిల్వర్ జూబ్లీ అవార్డు తీసుకున్న చల్లా రవీందర్ రెడ్డి, బత్తుల రమేష్, మడికంటి శ్రీనివాస్, మహమ్మద్ ఖాసిం, కటుకూరి రవీందర్ రెడ్డి లను శాలువాలతో ఘనంగా సన్మానించారు. రెస్క్యూ జనరల్ మేనేజర్ కారెం శ్రీనివాస్ రెడ్డి రెస్క్యూ సూపరింటెండెంట్ బింగి మాధవరావు, ఇన్స్పెక్టర్ భాస్కర్ రెడ్డి, నరసింహమూర్తి తో పాటు రెస్క్యూ స్టేషన్ సిబ్బంది జక్కుల కిషన్ రావు, వి కళాధర్, మురళీకృష్ణ, అఖీపుద్దీన్, సంజీవ్, శ్రావణ్, ఎస్.కె నవాబ్, యాక్టివ్ రెస్క్యూ ట్రైన్ పర్సన్స్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా రెస్క్యూ జనరల్ మేనేజర్ శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ రెస్క్యూలో 25 సంవత్సరాలు ఎన్నో కష్టాలకు ఓర్చుకొని పూర్తి చేయడం చాలా సింగరేణికే గర్వకారణం అని ఇకముందు కూడా ఇంత ఆరోగ్యంగా సేవలందించాలని సింగరేణి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని ఈ అవార్డును ధన్బాద్ లో కుటుంబ సభ్యులతో కలిసి తీసుకోవడం కూడా ఎంతో సంతోషమని వీరిని ఉద్దేశించి మాట్లాడుతు అభినందనలు తెలిపారు.

## పద్మశాలి ఉద్యోగుల సంఘం నూతన క్యాలెండర్ ఆవిష్కరణ



పెద్దపల్లి,జనవరి 17:(ప్రజాకలం జిల్లాప్రతినిధి

జిల్లా కలెక్టరేట్ ఆవరణలో శుక్రవారం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అరుణశ్రీ,పెద్దపల్లి ఆర్డీఓ గంగయ్య,తపస్ రాష్ట్ర కమిటీ ఉపాధ్యక్షులు బొద్దుల గంగయ్య చేతుల మీదుగా తెలంగాణ పద్మశాలి ఉద్యోగుల సంఘం నూతన క్యాలెండర్ ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ అరుణశ్రీ మాట్లాడుతూ ఉద్యోగులు ఐక్యతగా ఉండి సేవాభావంతో పనిచేయాలని అన్నారు.సమాజ సేవలో పద్మశాలి ఉద్యోగులు ముందుండాలని, ఒకరికొకరు పరస్పరం సహకరించుకుని, అవసరాలకు సహాయంచేస్తూ,పేదలకు అండగా ఉండే కార్యక్రమాలతో అందరిమన్నలను పొందాలని పిలుపునిచ్చారు.మొదట అరుణశ్రీ కలిసిన సంఘ సభ్యులు కులదైవం మార్కండేయ ప్రతిమను జ్ఞాపికగా అందించి సంఘ కార్యక్రమాల గురించి వివరించారు. తదుపరి మార్కండేయుని ఫోటోకు పూలమాల వేసి,నమస్కరించి టిపియుయస్ క్యాలెండరును ఆవిష్కరణ చేసారు.జిల్లా పద్మశాలి ఉద్యోగుల సంఘం అధ్యక్షులు కొలిపాక సారయ్య అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమములో జిల్లా ప్రధాన కార్యదర్శి పరికిపండ్ల కోటేశం,సలహాదారులు డాక్టర్ దుబాసి విష్ణుమూర్తి,ఆర్గనైజింగ్ సెక్రటరీ కుందారపు నరేష్ లతో పాటు ప్రాథమిక సభ్యులు ఎనగందుల రాజప్రసాద్,చింతకింది రమేష్,స్వరూప రాణి,పల్లెర్ల కుమారస్వామి,ఆడెపు శ్రీనివాస్,ఒడ్నాల రజిత,బొమ్మ మమత తదితరులు పాల్గొన్నారు.

## గద్దర్ గళమే ప్రజలకు దిక్సూచి

### -గద్దర్ గళం రాష్ట్ర ఉపాధ్యక్షుడు గజ్జల స్వామి

### -జనవరి 31న కరీంనగర్ లో గద్దర్ విగ్రహ ఏర్పాటు




పెద్దపల్లి,జనవరి 17:(ప్రజాకలం జిల్లాప్రతినిధి)

ప్రజా సమస్యల కోసం పాటలు,మాటలు,ఆటల రూపంలో చైతన్యం తెచ్చిన గద్దర్ గళమే ప్రజలకు దిక్సూచి అని గద్దర్ గళం రాష్ట్ర ఉపాధ్యక్షులు,గద్దర్ విగ్రహ కమిటీ చైర్మన్ గజ్జల స్వామి అన్నారు.గద్దర్ గళం ఆధ్వర్యంలో శుక్రవారం పెద్దపల్లి ప్రెస్ క్లబ్ లో కవులు,కళాకారుల ఆత్మీయ సమావేశం జరిగింది.ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా గద్దర్ గళం రాష్ట్ర ఉపాధ్యక్షుడు,బహుజన ఉద్యమ నేత గజ్జల స్వామి హాజరై మాట్లాడుతూ తెలుగు నేల మీద ఎన్నో ఉద్యమాల్లో గద్దర్ పాటలు పోషించిన పాత్ర మరువలేనివన్నారు.గద్దర్ పాటలు సజీవంగా ఉంటాయన్నారు.దేశ సాంస్కృతిక రంగంలో ప్రజాయుద్ధ నౌక గద్దర్ పోషించిన పాత్ర ఎంతో విలువైందని కొనియాడారు.ఆ మహనీయుడి సాంస్కృతిక వారసత్వాన్ని భవిష్యత్ తరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని పేర్కొన్నారు.జనవరి 31న గద్దర్ జయంతిని పురస్కరించుకొని కరీంనగర్ ?లో గద్దర్ విగ్రహాన్ని ఏర్పాటు చేయనున్నట్టు తెలిపారు.ఈ విగ్రహ ఏర్పాటు కార్యక్రమంలో జిల్లాలోని రచయితలు, కవులు,కళాకారులు, అభిమానులు,ప్రజలు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో జిల్లా విగ్రహ ప్రతిష్ట కమిటీ నాయకులు ఆవారు లత,ముఖ్య సలహాదారు కొరి వేణుగోపాల్,న్యాయవాది పూరేళ్ళ రాములు,విగ్రహ కమిటీ కన్వీనర్ మేడి అంజన్న,కో కన్వీనర్లు మసాల స్వామన్న,తగరం శంకర్ లాల్,జాదవ్,పెరుక రాజన్న,పెద్దపల్లి నియోజకవర్గం ఇంచార్జి బొల్లం మల్లేశం,కో ఇంచార్జి ఏట రవి,అసం తిరుపతి,గుల్ల రాజు,తదితులు పాల్గొన్నారు.

## బొగ్గు గని పెన్షన్ దారుల సమస్యలు పరిష్కరించాలి..

గోదావరిఖని, జనవరి 17: (ప్రజా కలం ప్రతినిధి)

దేశ వ్యాప్తంగా ఉన్న బొగ్గు గని రిటైర్డ్ ఉద్యోగులు, కార్మికుల పెన్షన్ పెంపుదల సమస్యను పరిష్కరించాలని కోరుతూ శుక్రవారం సింగరేణి భవన్ హైదరాబాద్ లో జరుగుతున్న 183 వ కోల్ మైన్స్ ప్రావిడెంట్ ఫండ్ ఆర్గనైజేషన్ బోర్డ్ ఆఫ్ ట్రస్ట్ సమావేశానికి విచ్చేసిన కోల్ మంత్రిత్వ శాఖ కార్యదర్శి సి.ఎం.పి.ఎఫ్ ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ విక్రమ్ దేవ్ దత్తా కు, ఎఐటియుసి జాతీయ అధ్యక్షులు రామేంద్ర కుమార్, హెచ్.ఎం.ఎస్ నాయకులు రాకేష్ కుమార్, సిఐటియు నాయకులు డి.రామానందన్ బోర్డు ఆఫ్ ట్రస్ట్ సభ్యులకు కోల్ మైన్స్ పెన్షన్ స్కీం 1998 నుండి ప్రారంభించిన్నప్పటి నుండి బొగ్గు కార్మికులకు రిటైర్డ్ అయిన రోజు నుంచి ఎంత మంజూరు చేయబడిందో అంతే చెల్లించడం వలన అతి తక్కువ పెన్షన్ తో జీవించలేక పోతున్నారు.పెన్షన్ నిధి బలోపేతం చేస్తూ రిటైర్డ్ ఉద్యోగి గౌరవప్రదమైన జీవితం గడపడానికి వారి అవసరాలకు అనుగుణంగా నెలవారి పెన్షన్ సవరించాలని అధికారులకు,మంత్రులకు,రాజకీయ నాయకులకు వినతి పత్రాలు అనేక వేదికల ద్వారా సమర్పించడం జరిగింది.కానీ ఇప్పటి వరకు ఎటువంటి చర్యలు తీసుకొనలేదు. అన్ని పత్రాలు ఆన్ లైన్ కంప్యూటరైజేషన్ చేసిన తరువాత కూడా పెన్షన్ మంజూరు చేయడానికి రెండు మూడు నెలలు ఎదురు చూడవలసి



వస్తుంది.దీనికి ఎస్ బి ఐ ధన్ బాద్ లో జరుగుతున్న జాప్యం నివారించాలి. కోల్ మైన్స్ ప్రావిడెంట్ ఫండ్, బ్యాంకుల వద్ద ఉన్న ఉద్యోగుల సమాచారం మేరకు సవరించిన పెన్షన్ పే ఆర్డర్లు జారీ చేయాలి.రివైజ్ పెన్షన్ పే ఆర్డర్ పొందినప్పటికి పెన్షన్ పొందటానికి అధికారుల సంతకాల కొరకు వృద్దాప్య వితంతువులు తిరగవలసి వస్తుంది.బ్యాంక్ అధికారులకు తగిన మార్గదర్శక సూత్రాలు ఉన్నప్పటికీ అమలు కావడం లేదని,2024 మార్చి 8 న ఇచ్చిన గెజిట్ నోటిఫికేషన్ ప్రకారం అందరికి కనీస పెన్షన్ వెయ్యి రూపాయలు చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు దండంరాజు రాంచందర్ రావు, ఉప ప్రధాన కార్యదర్శి ఆళ వందార్ వేణు మాధవ్ లు వారికి ఇచ్చిన వినతి పత్రం లో పేర్కొన్నారు.

## నగరంలో పారిశుద్ధ్య చర్యలు పకడ్బందీగా చేపట్టాలి..

### - స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే. అరుణ శ్రీ



గోదావరిఖని, జనవరి17: (ప్రజా కలం ప్రతినిధి)

రామగుండం నగరపాలక సంస్థ పరిధిలో పారిశుధ్య చర్యలు పకడ్బందీగా చేపట్టాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణశ్రీ పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ రామగుండం నగరపాలక సంస్థ పరిధిలోని వివిధ ప్రాంతాల్లో పర్యటించి పారిశుధ్య నిర్వహణ ఇతర సమస్యలను ప్రత్యక్షంగా పరిశీలించారు. విఠల్ నగరలో ప్రమాదకరంగా పగుళ్లు చూపిన వంతెన పరిశీలించిన అదనప కలెక్టర్ యుద్ధ ప్రాతిపదికన మరమ్మతులు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. గౌతమి నగర్ లోని కాంపోస్టు యార్డ్, డ్రై రిసోర్సెస్ సెంటర్ ను పరిశీలించారు. తడి చెత్తతో కంపోస్ట్ తయారీ పటిష్టంగా జరిగేలా చర్యలు చేపట్టాలని అన్నారు. అనంతరం ఆదనపు కలెక్టర్ పారిశుధ్య వాహన చోదకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ మాట్లాడుతూ.. ఉదయం 5 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు క్షేత్రస్థాయిలో ఉండి విధులు నిర్వహించాలని ఆదేశించారు. సేకరించిన చెత్తను ఎక్కడపడితే అక్కడ పడ వేయకుండా డంపింగ్ యార్డ్ కు రవాణా చేయాలని అన్నారు. ప్రభుత్వ ఉత్తర్వులకు ప్రకారం పారిశుధ్య కార్మికులకు ఇవ్వవలసిన ఉపకరణాలు దుస్తులు వగైరా వెంటనే అందజేయాలని అధికారులను అదనపు కలెక్టర్ ఆదేశించారు. ఈ పర్యటనలో నగరపాలక సంస్థ అసిస్టెంట్ కమిషనర్ రామలింగం ఈఈ రామన్, సానిటరీ ఇన్స్పెక్టర్లు నాగభూషణం, సునీల్ రాథోడ్, పర్యావరణ ఇంజనీరింగ్ మధుకర్ తదితరులు అదనపు కలెక్టర్ వెంట ఉన్నారు.

## తప్పుడు అఫిడవిట్ సమర్పిస్తే చట్టపరమైన చర్యలు..

### - పోలీస్ కమీషనర్ ఎం. శ్రీనివాస్



గోదావరిఖని, జనవరి 17: (ప్రజా కలం ప్రతినిధి)

తమపై ఎలాంటి పోలీస్ కేసులు లేవు అని క్లియరెన్స్ నిమిత్తం కొంతమంది తప్పుడు అఫిడవిట్ లు సమర్పించడం జరుగుతుందనీ, అట్టి వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తప్పవు అని, కేసులు నమోదు చేయడం జరుగుతుంది అని రామగుండం పోలీస్ కమిషనర్ సిపి ఎం శ్రీనివాస్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధి పెద్దపల్లి, మంచిర్యాల జోన్ పరిధిలోని పాస్ పోర్ట్ కోసం, ఉద్యోగ నియామకాల కోసం, బయట దేశాలకు వెళ్లడం కోసం, తదితర కంపెనీ, సంస్థలు, పరిశ్రమలలో పనిచేయడం కోసం పోలీస్ వెరిఫికేషన్ సర్టిఫికెట్ (పివిసి) పోలీస్ క్లియరెన్స్ సర్టిఫికెట్ (పివిసి) కోసం దరఖాస్తు లు చేసుకొనే వారు కొంతమంది వారిపై గతంలో కేసులు నమోదు కాబడిన కూడా తమపై ఏలాంటి కేసులు లేవని పోలీస్ కేసుల క్లియరెన్స్ నిమిత్తం తప్పుడు అఫిడవిట్ లు సమర్పించడం జరుగుతుందనీ పేర్కొన్నారు. రామగుండం కమీషనరేట్ స్పెషల్ బ్రాంచ్ అధికారులు, సిబ్బంది వారి దరఖాస్తు ఆధారంగా విచారణ చేసినప్పుడు కొంతమంది పై కేసులు నమోదు కాబడినవి అని గుర్తించడం జరిగింది. గతంలో కూడా తప్పుడు అఫిడవిట్ ఇచ్చిన వారిపై కేసులు నమోదు చేయడం జరిగింది. ఇప్పుడు తప్పుడు అఫిడవిట్ లు ఇచ్చిన సుమారు 20 మందిని స్పెషల్ బ్రాంచ్ గుర్తించడం జరిగిందనీ వారిపై చట్టపరమైన కేసులు నమోదు చేయడం జరుగుతుందనీ తెలిపారు. భవిష్యత్తు లో కూడా పోలీస్ వెరిఫికేషన్ సర్టిఫికెట్, పోలీస్ క్లియరెన్స్ సర్టిఫికెట్ కోసం దరఖాస్తు చేసుకునే ప్రతి ఒక్కరు తప్పుడు అఫిడవిట్ సమర్పించినట్లయితే వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది కేసులు నమోదు చేసి జైలుకు పంపడం జరుగుతుందని రామగుండం పోలీస్ కమీషనర్ హెచ్చరించారు. అఫిడవిట్‌నోటరీ చేసే వాళ్ళు కూడా మీ దగ్గరకు అఫిడవిట్ కోసం వచ్చే వాళ్లకు కూడా తప్పుడు సమాచారంతో అఫిడవిట్ సమర్పిస్తే విచారణలో పోలీసు వారు గుర్తించడం ద్వారా కేసులు నమోదు కాబడతాయనితెలియజేయాలని సూచించారు.

## హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఫర్ ఇండియా జిల్లా సహాయ కార్యదర్శిగా రాంకుమార్

పెద్దపల్లి,జనవరి17:(ప్రజాకలం జిల్లాప్రతినిధి)

హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఫర్ ఇండియా జిల్లా సహాయ కార్యదర్శిగా మన్నె రాంకుమార్ నియమితుల య్యారు.ఈ మేరకు పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు కొండల రాజేందర్ కుమార్ శుక్రవారం నియామక ఉత్తర్వులు అందించారు.ఈ సందర్భంగా రాంకుమార్ మాట్లాడుతూ పేద,బలహీన,అగ్రవర్ణ కుల పేదలకు నిస్వార్ధ సేవలందిస్తాన న్నారు. మానవహక్కుల ఉల్లంఘణ లేని సమాజం కోసం కృషి చేస్తానని ప్రకటించారు.అన్యాయం చేసేవా రెవరైనా సరే వదిలిపెట్టబోమని స్పష్టం చేశారు. ప్రజా సమస్యల పట్ల బాధ్యతతో పనిచేస్తానని పేర్కొన్నారు.కాగా తన నియామకానికి సహకరించిన నేషనల్ చైర్మన్ చెన్నుపాటి శ్రీకాంత్,జనరల్ సెక్రటరీ నందం నర్సింహులు,అడిషనల్ జనరల్ సెక్రటరీ మాదాసు చారేంద్ర,జిల్లా అధ్యక్షులు కొండల రాజేందర్ కుమార్ తదితరులకు కృతజ్ఞతలు తెలిపారు.



## బ్యాంకులు, ఎటిఎంల వద్ద పటిష్టమైన భద్రతా ప్రమాణాలు పాటించాలి

### - ప్రతి బ్యాంక్ ఏటీఎం వద్ద తప్పనిసరిగా సెక్యూరిటీ గార్డు, సిసి కెమెరాలు, అలారం సిస్టం ఏర్పాటు చేయాలి - పోలీస్ కమీషనర్ ఎం.శ్రీనివాస్

గోదావరిఖని, జనవరి 17: (ప్రజా కలం ప్రతినిధి)

బ్యాంకు అధికారులు సిబ్బంది, పోలీస్ అధికారులతో సమన్వయంతో పనిచేస్తే నేరాలను నియంత్రించవచ్చని రామగుండము పోలీస్ కమీషనర్ ఎం.శ్రీనివాస్ పేర్కొన్నారు. శుక్రవారం సిపి పోలీసు కార్యాలయంలో కమీషనరేట్ పరిధి పెద్దపల్లి, మంచిర్యాల జోన్ వ్యాప్తంగా ఉన్న ఎసిపి లు వివిధ బ్యాంకుల్లో పని చేస్తున్న బ్యాంకు అధికారులతో బ్యాంకుల, ఏటీఎంల వద్ద భద్రతా ప్రమాణాలు, సిసి కెమెరాల ఏర్పాటు, ఆర్థిక నేరాలు, గతంలో రామ గుండము పోలీస్ కమీషనరేట్ పరిధి లో జరిగిన బ్యాంకు, ఏటీఎం లకు సంబందించిన నేరాల గురించి, భవిష్యత్తు లో తీసుకోవలసిన భద్రత ఏర్పాట్లు, తీసుకోవలసిన జాగ్రత్తలపై, తదితర అంశాలపై సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సిపి మాట్లాడుతూ.. రామగుండము పోలీస్ కమీషనరేట్ పరిధి పెద్దపల్లి జోన్ లో 109 బ్యాంకు లు, 79 ఏటీఎం సెంటర్స్, మంచిర్యాల జోన్ పరిధిలో 109 బ్యాంకు లు, 89 ఏటీఎం సెంటర్స్ లను గుర్తించడం జరిందని అన్నారు. బ్యాంకులు, ఎటిఎంల వద్ద పాటించాల్సిన భద్రతా ప్రమాణాలు బ్యాంకుల వద్ద భద్రతా ప్రమాణాలు తూచ తప్పకుండా పాటించాలని, ఎటిఎం కేంద్రాల వద్ద కచ్చితంగా గార్డును నియమించాలని సిపి ఆదేశించారు. నిరంతరం సెక్యూరిటీ గార్డు, సిసి కెమెరాలు, అలారం సిస్టం ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. రామగుండము కమీషనరేట్ పోలీసులు నిర్వహించిన ఆడిట్‌లో దాదాపు బ్యాంకులు, ఏటీఎంలలో అధిక నాణ్యత లేని సీసీ కెమెరాలు ఉన్నాయని, చాలా బ్యాంకుల వద్ద సెక్యూరిటీ గార్డులు లేరని ఈ సమావేశం అనంతరం అన్ని ఎటిఎంలలో, బ్యాంకులలో అలారం సిస్టమ్‌లతో పాటు సిసిటివి కెమెరాలను తప్పనిసరిగా ఏర్పాటు చేయాలన్నారు. సెక్యూరిటీని నియమించాలని, దోపిడీ సమయంలో సిబ్బంది ఎలా ప్రతిస్పందించాలో దానిపై ఉద్యోగులకు శిక్షణ ఇవ్వాలని సూచించారు. లోపలికి వచ్చే వ్యక్తులను తనిఖీ చేయడానికి డ్యూటీలో ఉన్న గార్డుకు బ్యాంకు ప్రవేశ ద్వారం వద్ద ఒక డిఫ్ ఎండి (డోర్ ఫ్రేమ్ మెటల్ డిటెక్టర్)ను ఏర్పాటు హెచ్ హెచ్ ఎం డి (హ్యాండ్ హెల్డ్ మెటల్ డిటెక్టర్) అందించాలి. సెక్యూరిటీ గార్డును బ్యాంక్ లేదా సెక్యూరిటీ ఏజెన్సీ నియమించినప్పటికీ, అతని వ్యక్తిగత సమాచారం యొక్క పూర్తి రికార్డు, అతని ఫోటోతో పాటు, బ్యాంక్ వద్ద ఉంచాలి. కొత్తగా నియమితులైన వారు లేదా తాత్కాలిక ప్రాతిపదికన నియమించబడిన వారి పట్ల మరింత జాగ్రత్తగా ఉండండి. చాలా నేరాలలో నిందితులు సీసీటీవీలపై స్ప్రే చేసి సిసిటివిలు పని చేయకుండా చేసి దొంగాతనలకు పాల్పడుతారు. అదేవిధంగా డి వి ఆర్ లను దొంగిలించి నాశనం చేయడం చేస్తారు కావున డివిఆర్ లను కనిపించే లాగా కాకుండా సీక్రెట్ ప్రాంతాలలో దాచాలి. అటెన్షన్ డైవర్షన్ గ్యాంగ్‌లో భాగమైన నిజమైన కస్టమర్‌లు మరియు అనుమానాస్పద వ్యక్తులను గుర్తించడానికి, ఆయుదాలు ఉపయోగం పై సెక్యూరిటీ గార్డులకు శిక్షణ ఇవ్వాలని,సెక్యూరిటీ గార్డ్, బ్యాంకు లోపల, బయట పరిసరాల ను,వ్యక్తులను వారి కదలికలు, ప్రవర్తన లను గమనిస్తూ ఉండాలి. బ్యాంక్ అధికారుల కు ఆదేశించారు. ఏటీఏం లో డబ్బులు ఫీల్లింగ్ సమయంలో స్థానిక పోలీస్ అధికారులకు సమాచారం ఇస్తే ఆ ప్రాంతంలోని బ్లూ క్లోట్స్, పెట్రో కార్ సిబ్బందిని అప్రమత్తం చేయడం జరుగుతుందన్నారు. ప్రతి బ్యాంకు అధికారులకు, సిబ్బందికి బ్యాంకు ఉన్న ప్రాంత పోలీస్ స్టేషన్ అధికారుల నెంబర్ లు తెలిసి ఉండాలి. హెల్ప్‌లైన్, పోలీస్ స్టేషన్‌ల సంప్రదింపు నంబర్‌లను బోల్డ్ అక్షరాలతో వ్రాసి బ్యాంకు లోపల తగిన ప్రదేశాలలో ఉంచాలి, తద్వారా అత్యవసర పరిస్థితి ఏర్పడినప్పుడు అవి సులభంగా కనిపిస్తాయి. ఇప్పటివరకు, దొంగలు ఎక్కువగా బ్యాంకులను రోజు తెరిచినప్పుడు లేదా మూసివేయబడిన సమయంలో మరియు వారి భోజన విరామ సమయంలో కూడా లక్ష్యంగా చేసుకున్నారు. కాబట్టి ఈ సమయంలో సెక్యూరిటీ గార్డుతో పాటు బ్యాంకు ఉద్యోగులు మరింత అప్రమత్తంగా ఉండాలి. ఏదైనా ప్రమాదకరమైన సంఘటన జరిగినప్పుడు డయల్ 100 కు, స్థానిక పోలీస్ కి సమాచారం ఉంచాలి. పని వేళల్లో, తర్వాత బ్యాంకు ఆవరణలో కూర్చోవడానికి బదులు, బయట ప్రధాన ద్వారం వద్ద ఉండి అప్రమత్తంగా విదులు నిర్వహించాలి బ్యాంకు సమయం తరువాత బ్యాంకు ను పూర్తిగా డోర్స్ క్లోజ్ చేసి పని చేసుకోవాలి. బ్యాంకుల నుండి బంగారం, డబ్బులు డ్రా చేసుకొని వెళ్ళే వాళ్ళను లక్ష్యంగా చేసుకుని, వారిని అనుసరించి దోచుకుంటారు. బ్యాంకు బయట వాహనాలు నిలిపే ప్రాంతాలలో కూడా సిసి కెమరాలు ఏర్పాటు చేసుకోవాలి. రాత్రి సమయం లో కూడా సెక్యూరిటీ గార్డ్స్ లను ఆకస్మికంగా వారి పనితీరు ను తనిఖీ చేయాలని సూచించారు. ఈ సమావేశం లో అడిషనల్ డీసీపీ అడ్మిన్ సి. రాజు, స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ రాఘవేంద్ర రావు, కమిషనరేట్ పరిధిలోని ఏసీపీలు,ఎ ఆర్ ఏసీపీ లు ప్రతాప్, సిసిఆర్బి ఇన్స్పెక్టర్ సతీష్, ఐటీ అండ్ కమ్యూనికేషన్ ఇన్స్పెక్టర్ రాంప్రసాద్, ఆర్ఐ దామోదర్, బ్యాంకు అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## ఆధ్యాత్మిక వేడుకలో రికార్డులు

ప్రపంచంలోనే అతిపెద్ద ఆధ్యాత్మిక వేడుక మహా కుంభమేళా సంరంభం మొదలైంది. జనవరి 13న పౌర్ణమినాడు మొదలైన కుంభమేళా ఫిబ్రవరి 26న శివరాత్రితో ముగుస్తుంది. 45 రోజుల పాటు మినీ భారతాన్ని తలపించే విధంగా సాగే ఈ మహా కుంభమేళా కోసం పవిత్ర త్రివేణీ సంగమమైన ప్రయాగ్‌రాజ్ భక్త జన సందోహంతో కిటకిటలాడనుంది. దాదాపు 40 కోట్ల మంది భక్తులు పుణ్యస్నానాలు ఆచరించి తరిస్తారని ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం అంచనా వేస్తోంది. దేశ జనాభాలో ప్రతి నలుగురిలో ఒకరు వస్తారన్న మాట. వీరే కాకుండా విదేశాలలోని ప్రవాస భారతీయులు, విదేశీయులు కూడా పెద్దసంఖ్యలో ఇప్పటికే ప్రయాగ్ రాజ్‌కు చేరుకున్నారు. ఈ మహా ఉత్సవం కోసం ఏడాది ముందునుంచే ఏర్పాట్లు మొదలయ్యాయి. రూ. 12,700 కోట్ల బడ్జెట్‌తో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు భారీ ఏర్పాట్లు చేశాయి. పవిత్ర స్నానాలు ఆచరించడం కోసం వచ్చే లక్షలాది భక్తుల కోసం త్రివేణీ సంగమం వద్ద ఓ తాత్కాలిక మహా నగరమే ఏర్పాటయిందని చెప్పవచ్చు.దాదాపు పదివేల ఎకరాల్లో లక్షన్నర రెస్ట్ రూమ్‌లు, వేలాది వాష్‌రూమ్‌లు, అంబులెన్స్‌లు, వందలాది పడకలతో తాత్కాలిక ఆస్పత్రులు ఏర్పాటు చేశారు. లక్షల సంఖ్యలో ప్రత్యేక బస్సులు, వేలాది ప్రత్యేక రైళ్లు నడుపుతున్నారు. ఒక్క రైళ్ల ద్వారానే దాదాపు రెండు కోట్ల మంది వస్తారని రైల్వే శాఖ అంచనా. ఇక ప్రైవేటు వాహనాల్లో వచ్చే వారి కోసం 5 లక్షల కార్ల పార్కింగ్‌కు సౌకర్యాలు కల్పించారు.కాలుష్య నివారణ కోసం పెద్ద సంఖ్యలో విద్యుత్ వాహనాల వినియోగం, అతిపెద్ద నదీ శుద్ధి కార్యక్రమం, వేల సంఖ్యలో పారిశుద్ధి కార్మికులు.. ఇలా ఎన్నెన్నో సదుపాయాలను కల్పించారు. మిగతా కుంభమేళాలకు భిన్నంగా 144 ఏళ్ల తర్వాత జరగనున్న ఈ మహా కుంభమేళాకు ఎన్నో ప్రత్యేకతలున్నాయి. ఆధ్యాత్మికతతో పాటు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని మిళితం చేసి ప్రత్యేక ఏర్పాట్లు చేయడం విశేషం.వేల సంఖ్యలో సీసీ కెమెరాలు, నీటి అడుగునుంచే పర్యవేక్షించే నిఘా కెమెరాలు, పడవలపైనుంచి నిఘా లాంటి ఎన్నెన్నో ఆధునిక సాంకేతికతో భద్రతా ఏర్పాట్లను పర్యవేక్షించనున్నారు. ఇందుకోసం రాష్ట్ర పోలీసులతో పాటుగా వేల సంఖ్యలో పారా మిలిటరీ బలగాల సేవలను ఉపయోగించుకోనున్నారు. అందుబాటులో ఉన్న అన్ని సేవలను ఉపయోగించుకోవడం ద్వారా భక్తులకు మరపురాని ఆధ్యాత్మిక అనుభూతిని అందించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సిద్ధమయ్యాయి.కుంభమేళాకు ప్రత్యేక ఆకర్షణ లక్షల సంఖ్యలో తరలివచ్చే సాధువులేనని చెప్పవచ్చు. హిమాలయాల్లో ఉండే నాగసాధువులతో పాటు వివిధ అఖారాలనుంచి లక్షల సంఖ్యలో సాధువులు ఈ మహా కుంభమేళాకు తరలి రానున్నారు. నాగసాధువులను దర్శించుకొని వారి ఆశీర్వాదాలు తీసుకోవడానికి భక్తులు ఎగబడతారు. మరోవైపు ఇన్ని కోట్లమంది భక్తులకు ఆహార, వసతుల కోసం వివిధ మఠాలు, స్వచ్ఛంద సంస్థలు కూడా తమ శక్తివంచన లేకుండా ఏర్పాట్లు చేశాయి.అవసరమైన సమాచారాన్ని అందించడానికి రాష్ట్రప్రభుత్వం ప్రత్యేక వెబ్‌సైట్‌తో పాటుగా వందల సంఖ్యలో సమాచార కేంద్రాలు సిద్ధం చేసింది. రోజుకు కోటిమంది భక్తులు వచ్చినా ఎలాంటి ఇబ్బందీ కలగకుండా చూడడానికి అన్ని ఏర్పాట్లు చేశామని ఉత్సవాల ప్రారంభం సందర్భంగా యూపీ సీఎం యోగిఆదిత్యనాథ్ చెప్పడం గమనార్హం. ఇక తొలి రోజే కోటికి పైగా భక్తులు పుణ్యస్నానాలు ఆచరించినట్లు అధికారులు చెప్తున్నారు.మకర సంక్రాంతినాడు తొలి రాజస్నానం మొదలు కాగా , మహా శివరాత్రినాటి రాజస్నానంతో మేళా ముగుస్తుంది. మహా కుంభం మొదటి రెండు రోజుల్లో 5.15 కోట్ల మంది స్నానాలు చేయడం కూడా ఒక రికార్డేనట. తొలిరోజు మహాకుంభంలో 1.65 కోట్ల మంది స్నానాలు చేయగా, మకర సంక్రాంతి రోజున 3.50 కోట్ల మంది స్నానాలు చేశారట. హింస జరగలేదు... కులం, మతం, పౌరసత్వం గురించి ఎవరినీ అడగలేదు... ఎవరినీ కించపరచలేదు.. మరే ఇతర మతాన్ని కూడా చిన్నచూపు చూడలేదు. ప్రపంచం నలుమూలల నుంచి ఎందరో ధనవంతులు, స్వదేశీ, విదేశాల నుంచి అన్ని రకాల భక్తులు... ఎంతో భక్తిపూర్వంగా వచ్చి.. తమ తమ భక్తి శ్రద్ధలను ఆచరించి తరించి పరమానంద భరితులయ్యారో. ఇన్ని కోట్ల మందికి ఆహారం, నీరు తదితరాల ఏర్పాటు ఉంది... ప్రయాగ్‌రాజ్‌లో వసతి కూడా ఉంది... భక్తులకు ఇది పూర్తిగా ఉచితం... ఇలాంటి ఉదాహరణ ప్రపంచంలో ఎక్కడా మనకూ కనిపించదు... ఈ ప్రయాగ్‌రాజ్ మహాకుంభం అతీంద్రియమైనది... మరపురానిది... ఊహకందనిది.... ఇది కేవలం భారత్ లో మాత్రమే సాధ్యమవుతున్నది... ఇంత చిన్న నగరంలో ఇందరు భక్తులు రాక పోకలు సాగించడమా? ఇది కలయా నిజమా? అన్న మీమాంశను వదిలి ప్రయాగ్ రాజ్ వెళ్లండి.. 144 ఏళ్ల తర్వాత జరుగుతోన్న మహాకుంభమేళాను ఆస్వాదించి.. ఆ గంగామాయి ఆశీస్సులు పొందండి.. ముక్కోటి దేవతల ఆశీర్వచనాలు అందుకోండంటూ పిలుస్తోంది ఉత్తర ప్రదేశ్!!!మహాకుంభమేళా సందర్భంగా దాదాపు 2 లక్షల కోట్ల రూపాయల వ్యాపారం జరుగుతుందని అంచనా. ప్రపంచంలోనే అత్యంత పురాతనమైన ఆధ్యాత్మిక పండుగగా భావించే ఈ మహాకుంభమేళాలో స్నానమాచరిస్తే ఆత్మశుద్ధిని పొందడమే కాకుండా భగవంతుడికి చేరువవుతారన్నది హిందువుల బలమైన విశ్వాసం. అందుకే ఈ ఆధ్యాత్మిక జనసంద్రం.

## సర్వేలను పరిశీలించిన తహసిల్దార్



ఇబ్రహీంపట్నం జనవరి 17 (ప్రజా కలం ప్రతినిధి ) ఇబ్రహీంపట్నం మండల పరిధిలో గ్రామాల్లో జరుగుతున్న సర్వేలను. ఇందిరమ్మ ఇళ్ల సర్వే రేషన్ కార్డుల సర్వే రైతు భరోసా సర్వేలను ఇబ్రహీంపట్నం తాహసిల్దార్ శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఇబ్రహీంపట్నం మండల పరిధి గ్రామం మైన ఎర్రపూర్ డబ్బా గ్రామాల్లో జరుగుతున్న సర్వేలను పరిశీలించి పలు సూచనలను చేశారు. వ్యవసాయం చేయని భూములను కూడా పరిశీలించారు. ఆయన వెంట అధికారులు ఉన్నారు



## పేద ప్రజలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం

**- పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణ రావు**



పెద్దపల్లి,జనవరి 17:(ప్రజాకలం జిల్లాప్రతినిధి)

ఆడపిల్లల తల్లిదండ్రులకు కళ్యాణలక్ష్మీ బాసటగా నిలుస్తుందని పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణా రావు అన్నారు.ఎలిగేడు మండలంలోని మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం మండలంలోని పలు గ్రామాలకు సంబంధించిన 30 మంది కళ్యాణ లక్ష్మీ,షాదీ ముబారక్ లబ్ధిదారులకు రూ.30,03,480 రూపాయల విలువ గల చెక్కులను ఎమ్మెల్యే విజయరమణ రావు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మహిళా సంక్షేమానికి కట్టుబడి ఉందన్నారు.సంక్షేమ పథకాల ద్వారా తల్లిదండ్రులకు ఆర్థిక భారం తగ్గిస్తూ మహిళలకు ఆత్మ విశ్వాసం కల్పిస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఇందిరమ్మ పాలనలోనే ప్రజలందరూ సుభిక్షంగా ఉంటారని నియోజకవర్గంలోని ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని ప్రజలకు ఏ అవసరం వచ్చిన తనను నేరుగాసంప్రదించవచ్చునని అన్నారు.అనంతరం మండలంలోని లాలపల్లి గ్రామంలో శ్రీ మల్లికార్జున స్వామి కళ్యాణ మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. ఎమ్మెల్యే విజయరమణా రావు ను ఆలయ కమిటీ సభ్యులు శాలువాలతో ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సామా రాజేశ్వర్ రెడ్డి,సంతోష్ రావు,తాసిల్దార్ బషీరుద్దీన్,ఎంపీడీవో భాస్కర్ రావు,హర్షణపెల్లి వెంకటేశ్వర్ రావు,బూర్ల సత్యనారాయణ, నరహరి సుధాకర్ రెడ్డి,అమ్ముల రమేష్,పర్శరాములు, కుమార్,సత్యనారాయణ, వెంకటేష్,తిరుపతి,మాజీ సర్పంచ్ లు,ఎంపీటీసీ లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు,లబ్ధిదారులు, తదితరులు పాల్గొన్నారు.

## స్వయం ఉపాధితో మహిళలు రాణించాలి

**- విజ్జన్న యువసేన వ్యవస్థాపకులు అల్లం వినోద్ రెడ్డి**

**- మహిళకు కుట్టు మిషన్ అందించిన అల్లం**



పెద్దపల్లి,జనవరి17:(ప్రజాకలం జిల్లాప్రతినిధి)

గృహిణి అయిన ప్రతీ మహిళ స్వయం ఉపాధి కోసం శిక్షణ తీసుకొని ఉపాధి పొందే స్థాయి నుంచి పది మందికి ఉపాధి కల్పించే స్థాయికి ఎదుగాలని విజ్జన్న యువసేన వ్యవస్థాపకులు అల్లం వినోద్ రెడ్డి అన్నారు.పట్టణ మున్సిపల్ పరిదిలోని బంధంపల్లి 1వ వార్డు ఎస్సీ కాలనీకి చెందిన నిరుపేద మహిళ కుక్క లలిత కు స్వయం ఉపాధి నిమిత్తం శుక్రవారం అల్లం వినోద్ రెడ్డి కుట్టు మిషన్ అందించి చేయూత నిచ్చారు.ఈ సందర్భంగా అల్లం వినోద్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ వారు ఎంచుకున్న రంగంలో రాణిస్తూ,వారి కుటుంబాలు ఆర్థిక పరిపుష్టి సాధించేందుకు తమకు అభిరుచి ఉన్న రంగంలో మహిళలు శిక్షణ తీసుకోవాలని ఆయన సూచించారు.నేటి సమాజంలో ఉద్యోగం దొరకటమే కష్టమైన తరుణంలో మహిళలు స్వయం ఉపాధి ద్వారా ఆర్థికంగా అభివృద్ధి చెందాలని అన్నారు.నిరుపేదలకు సహాయం అందించడంతో పాటు స్వయం ఉపాధి అందించేందుకు కుట్టు మిషన్ పంపిణి చేసినట్లు పేర్కొన్నారు.పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణా రావు పై ఉన్న అభిమానంతో నియోజకవర్గంలో పలు సేవా కార్యక్రమాలు చేపడుతున్నట్లు వినోద్ రెడ్డి తెలిపారు.కుట్టుమిషన్ అందజేసి తన కుటుంబానికి ఉపాధి మార్గాన్ని చూపిన విజ్జన్న యువసేన వ్యవస్థాపకలు అల్లం అల్లం వినోద్ రెడ్డి కి కుక్క లలిత,వారి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో తాడూరి శ్రీమన్నారాయణ,భూతగడ్డ సంపత్,తూముల భాష్ రావు,తూముల మహేష్,శ్రావణ్,బొడ్డుపల్లి శ్రీనివాస్,శనిగరపు స్వరూప,కుక్క రమ్య,అహ్మద్ రజా తదితరులు పాల్గొన్నారు.

## ఎరుకల హక్కుల సాధనకు ఐక్యతతో ముందుకు సాగాలి

పెద్దపల్లి,జనవరి 17:(ప్రజాకలం జిల్లాప్రతినిధి)



ఏకలవ్య ఉద్యమ స్ఫూర్తి,నాంచారమ్మ ఆశీస్సులతో ఎరుకల హక్కుల కోసం ఐక్యతతో హక్కుల సాధనకు ఎరుకలు ముందుకు రావాలని తెలంగాణ ఎరుకల ప్రజా సమితి పెద్దపల్లి జిల్లా కమిటీ పిలుపునిచ్చింది. శుక్రవారం ఎరుకల ప్రజా సమితి పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు మానుపాటి రవి,కరీంనగర్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు దాసరి కిష్టయ్య ఆధ్వర్యంలో పెద్దపల్లి జిల్లా ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎరుకల ప్రజా సమితి జిల్లా అధ్యక్షులు మానుపాటి రవి,ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షులు దాసరి కిష్టయ్య రాష్ట్ర ఉపాధ్యక్షులు మానుపాటి శ్రీనివాస్,రాష్ట్ర సహాయ కార్యదర్శి రేవల్లి తిరుపతి మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా నివసిస్తున్న ఎరుకల ప్రజలు దాదాపు 90 శాతం పందులపై జీవనోపాధి చేసుకుంటూ జీవిస్తున్నారని,ప్రభుత్వం వారిని గుర్తించి పందులు పెంచుకునే ప్రతి కుటుంబానికి 5 గంటల స్థలం కేటాయించాలని విజ్ఞప్తి చేశారు.అలాగే పెద్దపల్లి జిల్లా వ్యాప్తంగా ప్రతి మండల కేంద్రంలో ఏకలవ్య కమిటీ హాల్ కోసం ఐదు గంటల స్థలం కేటాయించాలని,జిల్లా కేంద్రంలో 10 గుంటల స్థలం కేటాయించాలని కోరారు.ఎరుకల నిరుద్యోగ యువతీ యువకుల కోసం ప్రత్యేక స్వయం ఉపాధి ఏర్పాటు చేసి,జిల్లాలో తెల్ల పందుల పెంపకం కోసం ప్రభుత్వమే శాస్త్రీయ పద్ధతిలో శిక్షణ ఇప్పించాలన్నారు.బ్యాంకులతో సంబంధం లేకుండా 10 లక్షల రుణం ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు.పెద్దపల్లి జిల్లా పరిధిలో ఉన్న మున్సిపాలిటీలలో ఎరుకల ప్రజలకు చెందిన పందులు చంపివేయబడ్డ కుటుంబాలను అదుకొని వారికి అవుట్సోర్సింగ్ ఉద్యోగ అవకాశాలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు.పెద్దపల్లి జిల్లా కేంద్రంలో ఏకలవ్య ఆశ్రమ పాఠశాల ఏర్పాటు చేసినట్లయితే ఎరుకల పిల్లలకు ఉన్నత విద్యకు ఉపయోగపడుతుందన్నారు.ప్రత్యేకంగా ఏకలవ్య సంస్కృతి తెలిసే అవకాశం ఉంటుందన్నారు.ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ప్రతి ఎరుకల మహిళా సంఘాలకు పది లక్షలు వడ్డీ లేని ఋణం,మున్సిపల్ కేంద్రంలో నిర్మించి ఉన్న షెటర్లలో పంది మాంసం అమ్ముకోవడం కోసం షెటర్లు కేటాయించాలని కోరారు.జిల్లా కేంద్రంలో ఏకలవ్య విగ్రహం కోసం స్థలం కేటాయించాలన్నారు.ఎరుకల ప్రజా సమితి బలోపేతంలో భాగంగా త్వరలో పెద్ద ఎత్తున జిల్లా సభ ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు.పెద్దపల్లి జిల్లా వ్యాప్తంగా పాఠశాలలో,కళాశాలలో దాదాపు 100 మంది ఎరుకల విద్యార్థినీ,విద్యార్థులకు ఉచిత విద్యను అందించాలని ప్రభుత్వాన్ని కోరారు.ఎరుకల మహిళలు స్వయంకృషిగా ఎదగాలంటే కుట్టు శిక్షణ కేంద్రాలు బ్యాంగిల్ షాపు సారీ సెంటర్ల కోసం 100 శాతం సబ్సిడీతో ఎరుకల మహిళలకు రుణాలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు.ఈ సమావేశంలో తెలంగాణ ఎరుకల ప్రజా సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు మానపాటి శ్రీనివాస్,రాష్ట్ర సహాయ కార్యదర్శి రేవేల్లి తిరుపతి,కరీంనగర్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు దాసరి కిష్టయ్య,జిల్లా అధ్యక్షులు మానుపాటి రవి,పెద్దపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి అలెపు సది,పెద్దపల్లి జిల్లా ఉపాధ్యక్షులు రేవెల్లి శ్రీనివాస్,అల్లెపు ఆంజనేయులు,కుర్ర ఆకాష్,సార్ల రాజయ్య,పెద్దపల్లి జిల్లా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ పసుపు బోర్డు ప్రకటించిన సందర్భంగా నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం



ఎండపల్లి, జనవరి 17 : ( ప్రజా కలం ప్రతినిధి ) జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలం గొడిశేలపేట గ్రామం లో భూత్ అధ్యక్షుల ఆధ్వర్యం లో జాతీయ పసుపు బోర్డు ప్రకటించిన సందర్భంగా ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ గారికి పసుపు రైతుల ఆధ్వర్యం లో నరేంద్ర మోదీ చిత్ర పటానికి పాలాభిషేకం చేయడం జరిగింది పసుపు రైతులు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గారికి కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమం లో ధర్మపురి అసెంబ్లీ కన్వీనర్ కొమ్ము రాంబాబు ఎండపల్లి మండల అధ్యక్షులు రావు హన్మంత రావు జిల్లా నాయకులు భూత్ అధ్యక్షులు బిజెపి కార్యకర్తలు రైతులు గ్రామ ప్రజలు పాల్గొన్నట్లు ఎండపల్లి బిజెపి మండల అధ్యక్షులు రావు హనుమంతరావు తెలిపారు.

## ప్రభుత్వ కార్యాలయాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

**- సిబ్బంది సమయపాలన పాటిస్తూ విధులను సమర్ధవంతంగా నిర్వహించాలి**

**- సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ప్రభుత్వ కార్యాలయాలను ఆకస్మికంగా తనిఖీ చేసి సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**



పెద్దపల్లి,జనవరి17:(ప్రజాకలం ప్రతినిధి)సమైకృత జిల్లా కలెక్టరేట్ నుంచి పనిచేసే ప్రభుత్వ కార్యాలయాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష స్పష్టం చేశారు.శుక్రవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ప్రభుత్వ కార్యాలయాలను ఆకస్మికంగా తనిఖీ చేసి సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,కార్యాలయాల నిర్వహణ సరిగ్గా లేవని,టాయిలెట్స్ మెయింటెనెన్స్ మరింత మెరుగ్గా ఉండాలని అన్నారు.మన కార్యాలయాలో విధులు నిర్వహించే సిబ్బంది డైనింగ్ హాల్ వద్ద లంచ్ చేయాలని,ఆ డైనింగ్ హాల్ ను శుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు.కార్యాలయ రికార్డులు సరిగ్గా పెట్టుకోవాలని,ఎక్కడ పడితే అక్కడ వేయవద్దని అన్నారు.మన కార్యాలయంలో అనవసరమైన రికార్డులు,చాలా పాతకాలం నాటి ఫర్నిచర్ ను తొలగించాలని అన్నారు.మన కార్యాలయాల్లో పాత పాడైపోయిన బీరువాలు అధికంగా ఉండటం వల్ల ఎక్కువ ప్లేస్ వాటికి పోతుందని,వాటి స్థానంలో నూతన ఫర్నిచర్ ఏర్పాటు చేస్తే మనకు స్పేస్ దొరుకుతుందని అన్నారు. రాబోయే నాలుగు రోజులలో కార్యాలయంలోని స్టాఫ్ వినియోగించుకుని ప్రతి కార్యాలయం శుభ్రం చేసుకోవాలని అన్నారు.మన కార్యాలయంలో ఒక ఫైల్ ఎక్కడ ఉంది అంటే వెంటనే తీసే విధంగా సర్దుకోవాలని,గజి బిజిగా ఫైల్స్ పెట్టడం వల్ల అత్యవసర సమయాలో దొరకడం లేదని కలెక్టర్ పేర్కొన్నారు. ప్రతి ఆఫీస్ పారిశుధ్య నిర్వహణ పట్ల బాధ్యతగా ఉండాలని,తమ కార్యాలయంతో పాటు కలెక్టరేట్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.ప్రతి ఫ్లోర్ వద్ద అదనంగా మరో మూడు పైప్ లైన్ ఔట్ లెట్ ఏర్పాటు చేయాలని కలెక్టర్ ఇంజనీరింగ్ అధికారులకు సూచించారు.మన కార్యాలయంలోని పాత పాడైపోయిన ప్రస్తుతం ఉపయోగంలో లేని ప్రింటర్లు సామాన్లను వెంటనే డిస్పోస్ చేయాలని అన్నారు. కార్యాలయ సిబ్బంది సమయ పాలన పాటిస్తూ విధులను సమర్ధవంతంగా నిర్వహించాలని,కార్యాలయ డ్యూటీ సమయంలో క్షేత్రస్థాయి తనిఖీలకు వెళితే రికార్డులలో ఆ వివరాలు నమోదు కావాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ,వేణు,అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్,అరుణశ్రీ,కలెక్టరేట్ ఏవో శ్రీనివాస్,జిల్లా అధికారులు,సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

### రెండు రోజుల్లో అర్హుల ఎంపికకు

## సర్వే పనులు పూర్తి చేయాలి

**- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**- పెద్దపల్లి పట్టణంలో విస్తృతంగా పర్యటించిన జిల్లా కలెక్టర్**

పెద్దపల్లి,జనవరి17:(ప్రజాకలం ప్రతినిధి)ప్రభుత్వం చేపట్టిన వివిధ పథకాల కార్యక్రమాలకు సంబంధించి అర్హుల జాబితా ఎంపికకు చేపట్టిన సర్వే పనులు రెండు రోజులో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష స్పష్టం చేశారు.శుక్రవారం పెద్దపల్లి పట్టణంలోని బంధం పల్లిలో జరుగుతున్న రేషన్ కార్డ్,రైతు భరోసా,ఇందిరమ్మ ఇండ్ల సర్వే పనులను కలెక్టర్ పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,ప్రభుత్వం నూతనంగా చేపడుతున్న కార్యక్రమాల అర్హుల ఎంపిక ప్రక్రియ సర్వే పెద్దపల్లి పట్టణంలో 2 రోజులలో పూర్తి కావాలని కలెక్టర్ తెలిపారు.అనంతరం వార్డు సమావేశాలు నిర్వహించి రైతు భరోసా,రేషన్ కార్డు,ఇందిరమ్మ ఇండ్లు వంటి పథకాల అర్హుల జాబితా వివరాలను ప్రదర్శించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.గ్రామాలలో వ్యవసాయ యోగ్యం కాని భూములను మాత్రమే రైతు భరోసా జాబితా నుంచి తొలగించాలని కలెక్టర్ అధికారులకు స్పష్టం చేశారు.రేషన్ కార్డులకు సంబంధించి ప్రతి ఇంటికి వెళ్లి కుటుంబ స్థితిగతులను పరిశీలించి అర్హులకు రేషన్ కార్డులు అందేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.ఇందిరమ్మ ఇండ్ల పథకం కింద మొదటి దశలో అత్యంత పేదలకు అవకాశం ఇవ్వాలని కలెక్టర్ సూచించారు.ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంటతహసీల్దార్ రాజ్ కుమార్, డిప్యూటీ తాహసిల్దార్ స్వప్న,సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.



## నరసింహ స్వామిని దర్శించుకున్న జువ్వాడి కృష్ణారావు

మెట్ పల్లి: ప్రతినిధి జనవరి 17 (ప్రజా కలం)కోరుట్ల నియోజకవర్గం మెట్ పల్లి మండలంలోని వెల్లుల్ల గ్రామంలో పురాతన శ్రీ ప్రహ్లాద సహిత లక్ష్మీనరసింహస్వామి జాతర ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు ఈ సందర్భంగా రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు ఈరోజు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు అర్చకులు జువ్వాడి కృష్ణారావుకు వేద ఆశీర్వచనం అందజేసి తీర్థ ప్రసాద వితరణ చేశారు ఈ కార్యక్రమంలో జెట్టి లింగం మాజీ ఎంపీపీ తోగిటి అంజయ్య రాజేష్ మోతే గణేష్ నారాయణరెడ్డి వెంకట్రెడ్డి గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## స్పీడ్ బ్రేకర్లు రైలింగ్ ఏర్పాటు చేయండి

### - ఎన్ ఎచ్ ఆర్ సి ఎన్ జి ఓ,పెద్దపల్లి జిల్లా చైర్మన్ మాచిడి దిలీప్



పెద్దపల్లి,జనవరి17:(ప్రజాకలం ప్రతినిధి)మంథని పట్టణంలో పలు ప్రాంతాలలో స్పీడ్ బ్రేకర్లు,రైలింగ్ లు ఏర్పాటు చేయాలని మంథని పట్టణానికి చెందిన మాచిడి దిలీప్ శుక్రవారం మంథని మున్సిపల్ చైర్మన్ కు పలువురు పట్టణ వాసులతో కలిసి వినతి పత్రం అందజేశారు.మంథని లోని బొక్కల వాగు కట్ట పై ప్రతి రోజు ఉదయం సాయంత్రం సమయంలో వాకింగ్ చేయడానికి పాదచారులు చాలా మంది వస్తు వెళ్తుంటారని అదే సమయంలో కొంత మంది వాహనాలు వేగంగా వెళ్లడంతో యాక్సిడెంట్స్ జరిగి హాస్పిటల్ పాలై అప్పులపాలవుతున్నారని,మరి కొంత మంది తమ జీవితాలను కోల్పోతున్నారని,బ్రిడ్జిపై 16 గురువారం యాక్సిడెంట్లో ఓ తల్లి ప్రాణాలు కోల్పోవడం చాలా బాధ కలిగించిందన్నారు.గతంలో కూడా బొక్కల వాగు పై నుంచి వాహన చోదకులు వాగులో పడినా సంఘటనలు కూడా ఉన్నయాన్నారు.మంథని 12వ వార్డు సుభాష్ నగర్ బొక్కల వాగు కట్ట పైన ఉన్న రోడ్డు,బ్రిడ్జి వద్ద స్పీడ్ బ్రేకర్లు,రెయిలింగ్ ఏర్పాటు చేసి కొంతలో కొంతైనా ఈ ప్రమాదాల నుంచి ప్రజలను రక్షించాలని వినతి పత్రంలో పేర్కొన్నట్టు తెలిపారు.

## ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకోవాలి

### - జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

### - తబిత సంరక్షణ కేంద్రం పిల్లలతో భేటీ అయిన జిల్లా కలెక్టర్



పెద్దపల్లి,జనవరి17:(ప్రజాకలం ప్రతినిధి)జీవితంలో ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని వాటి సాధన దిశగా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.శుక్రవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ను సమీకృత జిల్లా కలెక్టరేట్ లో రామగుండంలోని తబిత సంరక్షణ కేంద్రం పిల్లలు వచ్చి కలిసారు.తబిత ఆశ్రమంలో చదువుతున్న 10 మంది విద్యార్థులను గుర్తించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష వారికి భూపాల్ పల్లి జిల్లా కాటారం ప్రభుత్వ గురుకుల పాఠశాలలో ప్రవేశం కల్పించారు.ఇటీవల సంక్రాంతి సెలవులకు ఆశ్రమానికి వచ్చిన పిల్లలు జిల్లా కలెక్టర్ ను కలిసి తమ బాగా చదువు కుంటున్నామని,జీవితంలో ఉన్నత స్థాయిలో ఉంటామని తెలిపారు.జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,మనకు జీవితంలో అనేక కష్టాలు,బాధలు వస్తాయని,వాటిని అధిగమించి ధైర్యంగా నిర్దేశించుకున్న లక్ష్యాల సాధన కోసం కృషి చేయాలని కలెక్టర్ పిల్లలకు సూచించారు.ప్రతిరోజు పౌష్టికాహారాన్ని తీసుకోవాలని,వ్యాయామం చేయాలని,కొంత సమయం క్రీడలకు కేటాయించాలని,ఉల్లాస వాతావరణంలో చదువుకోవాలని,చదువుపై శ్రద్ధ వహించి ఉన్నత స్థాయికి చేరుకోవాలని కలెక్టర్ ఆకాంక్షించారు.గురుకులాల్లో సీట్ ఇప్పించిన జిల్లా కలెక్టర్,జిల్లా సంక్షేమ అధికారి వేణుగోపాల్ కు,జిల్లా బాలల పరిరక్షణ అధికారి కమలాకర్ కు పిల్లలు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి వేణుగోపాల్,జిల్లా బాలల పరిరక్షణ అధికారి కమలాకర్ సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## నగరంలో పారిశుధ్య చర్యలు పకడ్బందీగా చేపట్టాలి

### - స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ

రామగుండం,జనవరి17:(ప్రజాకలం ప్రతినిధి)రామగుండం నగరపాలక సంస్థ పరిధిలో పారిశుధ్య చర్యలు పకడ్బందీగా చేపట్టాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ తెలిపారు.శుక్రవారం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్



జే.అరుణ శ్రీ రామగుండం నగరపాలక సంస్థ పరిధిలోని వివిధ ప్రాంతాల్లో పర్యటించి పారిశుధ్య నిర్వహణ ఇతర సమస్యలను ప్రత్యక్షంగా పరిశీలించారు.విటల్ నగరలో ప్రమాదకరంగా పగుళ్లు చూపిన వంతెన పరిశీలించిన అదనప కలెక్టర్ యుద్ధ ప్రాతిపదికన మరమ్మతులు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.గౌతమి నగర్ లోని కాంపోస్టు యార్డ్,డ్రై రిసోర్స్ సెంటర్ ను పరిశీలించారు.తడి చెత్తతో కంపోస్ట్ తయారీ పటిష్టంగా జరిగేలా చర్యలు చేపట్టాలని అన్నారు.అనంతరం ఆదనపు కలెక్టర్ పారిశుధ్య వాహన చోదకులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ మాట్లాడుతూ,ఉదయం 5 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు క్షేత్రస్థాయిలో ఉండి విధులు నిర్వహించాలని ఆదేశించారు.సేకరించిన చెత్తను ఎక్కడపడితే అక్కడ పడ వేయకుండా డంపింగ్ యార్డ్ కు రవాణా చేయాలని అన్నారు.ప్రభుత్వ ఉత్తర్వులకు ప్రకారం పారిశుధ్య కార్మికులకు ఇవ్వవలసిన ఉపకరణాలు దుస్తులు వగైరా వెంటనే అందజేయాలని అధికారులను అదుపు కలెక్టర్ ఆదేశించారు.ఈ పర్యటనలో నగరపాలక సంస్థ అసిస్టెంట్ కమిషనర్ రామలింగ,ఈఈ రామన్,సానిటరీ ఇన్స్పెక్టర్లు నాగభూషణం,సునీల్ రాథోడ్, పర్యావరణ ఇంజనీరింగ్ మధుకర్ తదితరులు అదనపు కలెక్టర్ వెంట ఉన్నారు.

### రెండువేల గొంతుకలు..రెండు లక్షల గుతుపలతో..

## హైదరాబాద్ లో బలప్రదర్శన

### - సూడో మేధావులు మాలలపై విషం కక్కొద్దు

### - జాతీయ అధ్యక్షులు పసుల రాంమూర్తి



గోదావరిఖని, జనవరి 17: (ప్రజా కలం ప్రతినిధి) త్వరలో హైదరాబాద్ లో రెండు వేల గొంతుకలు.. రెండు లక్షల గుతుపలతో వర్గీకరణకు అనుకూల నాయకుల భరతం పడుతామని మాలమహానాడు ఆఫ్ ఇండియా జాతీయ అధ్యక్షులు డాక్టర్ పసుల రాంమూర్తి హెచ్చరించారు. మాలలను తక్కువ చేసి మాట్లాడే మాదిగ నాయకుల్లారా ఖాభార్దార్.. మేం తలుచుకుంటే మాటకు మాట.. దెబ్బకు దెబ్బ కొట్టగలం.. కానీ, దేశానికి దిశా దశను నిర్దేశించే ఒక రాజ్యాంగం ఉందన్నారు. శుక్రవారం గోదావరిఖని ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాజ్యాంగం ప్రకారం మాత్రమే దేశంలో జీవించాలని, మేము ఆ రాజ్యాంగానికి కట్టుబడి ఉన్నామన్నారు. చదువు రాని దద్దమ్మలు అందరు మాట్లాడే వాళ్ళు అయ్యారని మండిపడ్డారు. మీకు డప్పు వృత్తి అయితే.. మాకు గుతుపే మా వృత్తి గుర్తుంచుకో మంద కృష్ణ మాదిగ అని అన్నారు. రాజ్యాంగంనకు కట్టుబడి ఉండని వారు భారతదేశం విడిచిపెట్టి వెళ్లాలని డిమాండ్ చేశారు. కొంత మంది బిసి గాయకులు కూడ వర్గీకరణకు మద్దతు చెప్పడం బావ్యంకాదన్నారు. వారు మాలలపై విషప్రచారం మానుకోవాలని అన్నారు. మనువాదుల కుట్ర గూర్చి చెప్తూనే బీజేపీకి అనుకూల వర్గీకరణకు మద్దతూ చెప్పడం వారి దిగజారుడుతనమే అన్నారు. త్వరలో రోజుకో బీజేపీ జిల్లా కార్యాలయాన్ని ముట్టడి చేస్తామన్నారు. ఈ విలేకరుల సమావేశంలో జిల్లా అధ్యక్షులు డాక్టర్ దళితరత్న దేవి లక్ష్మినర్సయ్య, రాష్ట్ర అధ్యక్షులు జూపాక సుధీర్, జాతీయ యువజన కార్యదర్శి మగ్గిడి దీపక్, రాష్ట్ర ఉపాధ్యక్షురాలు అరె దేవకర్ణ. కారెంగుల శ్రీశైల, రాష్ట్ర మహిళ కార్యదర్శి గంట బబిత, జిల్లా యువజన అధ్యక్షులు ఎరుకల రాజ కిషోర్, కందుల కుమార్, బీమా సుధీర్, తిగుట్ల నవీన్, అరె లక్ష్మి, ఎరుకల లావణ్య, కాసార్ల రాజమ్మ, కత్తెరమల్ల సునీత, గడ్డం మాలతీ, కాసార్ల కళావతి, తదితరులు పాల్గొన్నారు.

## మాతా శిశు ఆస్పత్రిపై నిర్లక్ష్యం ఎందుకు?

### - రెండు నెలలుగా డాక్టర్‌ను నియమించలేని దుస్థితి సర్కారుది

### - ఇందిరమ్మ పాలన అంటే ఎమర్జెన్సీ పాలనలా కనిపిస్తుంది

### - మెరుగైన వైద్య సేవలందించిన చరిత్ర బీఆర్ఎస్ సర్కార్‌ది

### - మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్

పెద్దపల్లి,జనవరి 17:(ప్రజాకలం జిల్లాప్రతినిధి)

ఆడబిడ్డల కాన్పు తల్లిదండ్రులకు భారం కాకూడదనే గొప్ప ఆలోచనతో ఆనాడు బీఆర్ఎస్ ప్రభుత్వంలో మాతా శిశు ఆస్పత్రి నిర్మాణం చేసి మెరుగైన సేవలు అందిస్తే ఈనాడు కాంగ్రెస్ ప్రభుత్వంలో ఆ ఆస్పత్రిపై మంత్రి నిర్లక్ష్యం చేస్తున్నాడని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ ఆరోపించారు.శుక్రవారం మంథని పట్టణంలోని మాతా శిశు ఆస్పత్రిని ఆయన సందర్శించి ఆయా వార్డులను పరిశీలించారు. ఆస్పత్రిలో ఎంత మంది డాక్టర్లు ఉన్నారని,సిబ్బంది ఎంతమంది అని సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. రెండు మాసాలుగా గైనకాలిజిస్ట్ వైద్యుల నియామకం జరుగలేదని సిబ్బంది ఆయన దృష్టికి తీసుకువచ్చారు.అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ నిత్యం ముఖ్యమంత్రితో కలిసి తిరుగుతున్న మంథని ఎమ్మెల్యే తన సొంత నియోజకవర్గంలోని మాతా శిశు ఆస్పత్రిలో ఒక వైద్యుడిని నియమించకపోవడం దురదృష్టకరమన్నారు.ప్రజల ఓట్లతో గెలిచిన నాయకుడికి ఒక పెద్ద పదవి వస్తే ప్రజలు ఎంతో ఆనందిస్తారని,తమకు ఎంతోమేలు జరుగుతుందని ఆశిస్తారని,కానీ ఇక్కడ మాత్రం అందుకు బిన్నంగా జరుగుతోందన్నారు.మంథని ప్రజల ఓట్లతో గెలిచి మంత్రిగా అయిన మంథని ఎమ్మెల్యే మంథని ప్రజల కష్టాలను పట్టించుకోవడం లేదని,రెండు నెలలుగా మాతా శిశు ఆస్పత్రిలో ఒక గైనకాలజిస్ట్ డాక్టర్‌ను నియమించడంలో విఫలం అయ్యారని ఆయన ఎద్దేవా చేశారు.మంత్రి హోదాలో ఉండి ఈ ప్రాంత ప్రజలను పురోగతిలోకి తీసుకెళ్లాల్సి ఉండగా అందుకు బిన్నంగా తిరోగమనంలోకి తీసుకెళ్తున్నారని ఆయన అన్నారు.మంథని ఎమ్మెల్యేను ఐదు సార్లు,ఆయన తండ్రిని మూడు సార్లు ఎమ్మెల్యేగా గెలిపిస్తే మంథని ప్రజలను ఓట్ల యంత్రాలుగానే చూస్తున్నారే తప్ప వారి గురించి ఏనాడు ఆలోచన చేయలేదని అన్నారు.రెండు నెలలుగా వైద్యుడిని నియమించకపోవడం ఎవరి తప్పో ఆలోచన చేయాలన్నారు. తాము ప్రజల సమస్యలపై ప్రశ్నిస్తే వాటికి సరైన సమాధానం చెప్పకుండా కింది స్థాయి నాయకులతో తనను దూషించిపిస్తున్నారని,మాతా శిశు ఆస్పత్రి విషయంలో ఒక



స్పష్టత ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు.ఆనాడు తాను ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో మంథనిలో మాతా శిశు ఆస్పత్రిని మంజూరీ చేయించి నిర్మించామని,అటుతర్వాత వైద్యులను నియమించి ఈ ప్రాంత ఆడబిడ్డలకు కాన్పులు చేయించామని అన్నారు.సామాజిక వైద్యశాలలో ఆడబిడ్డలు కాన్పులై వేసవికాలంలో ఉక్కపోతతో ఇబ్బందులు పడుతుంటూ తన ఆడబిడ్డల్లా బావించి ఏసీలు పెట్టించామని,అలాగే మాతా శిశు ఆస్పత్రిలో కూలర్లు అందించామని ఆయన గుర్తు చేశారు.ఈనాడు మంథని ఎమ్మెల్యే మంత్రి అయ్యారని ఆస్పత్రికి మంచి రోజులు వచ్చాయని,మరిన్నిసౌకర్యాలు మెరుగుపడుతాయని భావిస్తే అందుకు బిన్నంగా ఆస్పత్రిని నిర్లక్ష్యంగా వదిలేశారని ఆయన వాపోయారు.ఒక వైద్యురాలు లేకపోవడంతో ఆస్పత్రిలో సుమారు 20మంది సిబ్బంది ఖాళీగా ఉండాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయని,ఎంతో మంది ఆస్పత్రికి వైద్యంకోసం వచ్చి డాక్టర్ లేక గోదావరిఖరి, కరీంనగర్ లాంటి పట్టణాలకు వెళ్లాల్సిన దుస్థితి ఏర్పడిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. మంథనికి 30కిలో మీటర్ల దూరంలోనే కలెక్టర్ కార్యాలయం ఉందని,అయినా కలెక్టర్ ఈ విషయంపై దృష్టి పెట్టకపోవడం బాధాకరమన్నారు.తరచూ ఈ ప్రాంతంలో పర్యటించే కలెక్టర్ మాతాశిశు ఆస్పత్రిలో వైద్యుల నియామకం ఎందుకు చేయడం లేదని ఆయన అన్నారు.ఇప్పటికైనా మంథని ఎమ్మెల్యే స్పందించి మాతా శిశు ఆస్పత్రిలో వెంటనే వైద్యురాలును నియమించి మెరుగైన సేవలుఅందించేలా చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.పుట్ట మధూకర్ వెంట పలువురు బీఆర్ఎస్ నాయకులు,తదితరులు ఉన్నారు.

## ధర్మారం మండల కేంద్రంలో తీన్మార్ మల్లన్న జన్మదిన వేడుకలు



ఎండపల్లి, ధర్మారం జనవరి 17 : ( ప్రజా కలం ప్రతినిధి ) ధర్మపురి నియోజకవర్గం ధర్మారం మండల కేంద్రంలో శుక్రవారం రోజున వరంగల్ -నల్గొండ- ఖమ్మం ఉమ్మడి జిల్లాల పట్టుభద్రుల ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న జన్మదిన వేడుకలు తీన్మార్ మల్లన్న టీం ధర్మారం మండల అధ్యక్షులు ఎర్రం సంజీవ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది ఎర్రం సంజీవ్ మాట్లాడుతూ తీన్మార్ మల్లన్న జన్మదిన వేడుకలు ధర్మారం మండల తీన్మార్ మల్లన్న టీం సభ్యుల ఆధ్వర్యంలో నిర్వహించినందుకు చాలా సంతోషంగా ఉందని తెలిపారు అలాగే ప్రజా సమస్యలపై అనునిత్యం పోరాడుతున్న మల్లన్న టీం లో పనిచేస్తు న్నందుకు చాలా సంతోషకర విషయమని తెలియజేస్తూ రానున్న రోజుల్లో ధర్మారం మండల కేంద్రంలో తీన్మార్ మల్లన్న టీం ను పెద్ద మొత్తంలో బలోపేతం చేస్తామని తెలియజేశారు ఈ కార్యక్రమంలో తీన్మార్ మల్లన్న ధర్మారం మండల ఉపాధ్యక్షులు భూపెల్లి ప్రసాద్ ప్రధాన కార్యదర్శి శాతరాజుల సుమన్ ప్రచార కార్యదర్శి ఎండి అశ్రాఫ్ అలీ సలహాదారులు ఎండి బాబా అంబేద్కర్ సంఘం జిల్లా సీనియర్ నాయకులు గొట్టే లింగయ్య మండల కార్యదర్శి ముత్తునూరి అంజయ్య ధర్మారం టౌన్ ప్రధానకార్యదర్శి మహమ్మద్ రఫీక్ దొంగతుర్తి గ్రామ శాఖ అధ్యక్షులు బండి శ్రీకాంత్ ఎర్రగుంటపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు రేగుంట భీమయ్య పాక రవీందర్ ధర్మారం టౌన్ ఉపాధ్యక్షులు అనిల్ ఇంజపూరి స్వామి దుటా శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## గుల్లకోట ఎమ్మార్పీఎస్ నూతన గ్రామ కమిటీ ఏకగ్రీవ ఎన్నిక

### - ఎమ్మార్పీఎస్ ఎంఎస్ఎఫ్ నూతన కమిటీ ఎన్నిక



ఎండపల్లి, జనవరి 17 : ( ప్రజా కలం ప్రతినిధి ) జగిత్యాల జిల్లా ధర్మపురి నియోజకవర్గం ఎస్సీ వర్గీకరణ లక్ష్యంగా ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ జగిత్యాల జిల్లా ఎమ్మార్పీఎస్ కమిటీ ఆదేశాల మేరకు శుక్రవారం గుల్లకోట గ్రామంలో శుక్రవారం రోజున ఎమ్మార్పీఎస్ మరియు మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ నూతన కమిటీని ఎండపల్లి మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు చెన్న కుమార స్వామి ఆధ్వర్యం లో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎమ్మార్పీఎస్ గ్రామ అధ్యక్షులుగా ఓరుగంటి నాగేష్, ఉపాధ్యక్షులుగా జంగిలి లచ్చయ్య, ప్రధాన కార్యదర్శిగా రామగిరి వెంకటేష్, అధికార ప్రతినిధిగా మిట్ట నరేష్, కోశాధికారిగా ఉప్పులేటి సాయికిరణ్, ప్రచార కార్యదర్శిగా దావుల నారాయణ, కార్యదర్శిగా ఉప్పలేటి లక్ష్మణ్, సంయుక్త కార్యదర్శిలుగా జంగిలి లక్ష్మణ్, రామగిరి సురేష్, గౌరవ అధ్యక్షులు గా చుంచు మల్లేశం సలహాదారు లుగా జంగిలి రమేష్, చుంచు శంకర్ ముఖ్య సలహాదారులుగా దావుల దామోదర్ కార్యవర్గసభ్యు లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు అలాగే మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ కమిటీ నియామకం మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ నూతన కమిటీని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు చెన్న కుమారస్వామి ఆధ్వర్యం లో గుల్లకోట గ్రామంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎం ఎస్ ఎఫ్ నూతన అధ్యక్షులుగా దావుల జీవన్, ఉపాధ్యక్షులుగా రామగిరి శ్రావణ్, ప్రధాన కార్య దర్శిగా రామగిరి నవీన్, స్పోక్ పర్సన్ గా రామగిరి రాజ్ కుమార్ ప్రచార కార్యదర్శిగా ఉప్పులేటి అజయ్ కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు నూతన ఎమ్మార్పీఎస్ ఎంఎస్ఎఫ్ కమిటీలకు మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు చెన్న కుమారస్వామి పలువురు పార్టీ నాయకులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నట్లు మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు చెన్న కుమారస్వామి తెలిపారు.

### మెట్ పల్లి ఆర్డీవో తో కలిసి రేషన్ కార్డ్ సర్వేలో

## పాల్గొన్న జువ్వాడి కృష్ణారావు



మెట్ పల్లి: ప్రతినిధి జనవరి 17 (ప్రజా కలం)రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొని అమలు చేయబోతున్న రేషన్ కార్డు పంపిణీ కోసం నిర్వహిస్తున్న సర్వేలో భాగంగా ఈరోజు కోరుట్ల నియోజకవర్గ మెట్ పల్లి పట్టణంలో నిర్వహించిన సర్వేలో మెట్ పల్లి ఆర్డీవో శ్రీనివాస్ తో కలిసి రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు జువ్వాడి కృష్ణారావు 17వ వార్డులో పర్యటించారు ఈ సందర్భంగా కృష్ణారావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ తన ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన ఆరు గ్యారంటీల్లో భాగంగా అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డ్ అందిస్తుందని అందులో భాగంగానే ఇంటింటి సర్వే నిర్వహిస్తున్నామని అన్నారు ఈ కార్యక్రమంలో ఆర్డీవో తో పాటు మెట్ పల్లి మండల రెవెన్యూ అధికారి శ్రీనివాస్ ఎంపీడీవో మున్సిపల్ కమిషనర్ ఏఓ ఏఈఇతర అధికారులతో పాటు మెట్ పల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జెట్టి లింగం, మాజీ సర్పంచ్ పుదరి నర్సాగౌడ్ తుమ్మనపల్లి రాంప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ మార్కెట్ క్యాలెండర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే

### - అభివృద్ధి పనులను చూపుతున్న మార్కెట్ క్యాలెండర్



పెద్దపల్లి,జనవరి17:(ప్రజాకలం జిల్లాప్రతినిధి) వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్పర్సన్ ఈర్ల స్వరూప ఆధ్వర్యంలో మార్కెట్ కమిటీ పాలకవర్గం ముద్రించిన 2025 నూతన సంవత్సర క్యాలెండర్ ను శుక్రవారం పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయ రమణారావు చేతుల మీదుగా ఆవిష్కరించారు.ఎమ్మెల్యే విజయరమణా రావు హయాంలో చేసిన పెద్దపల్లి ప్రజల చిరకాల స్వప్నం పెద్దపల్లిలో ఆర్టీసీ బస్‌డిపో మంజూరు,ఉమ్మడి జిల్లాకు వర ప్రదాయినిగా నిలవబోయే పత్తిపాక రిజర్వాయర్ డీపీఆర్ పనుల కోసం ఐదు కోట్ల రూపాయలు మంజూరు,ఇచ్చిన మాట ప్రకారం 2లక్షల వరకు రుణమాఫీ, నియోజకవర్గంలో 3వేల 5వందల మంది సీఎం ఆర్ఎఫ్ దరఖాస్తు చేసుకోగా,2వేల మందికి పైగా రూ.9కోట్ల 50లక్షల రూపాయలను మంజూరు,140 మందికి వివిధ ఆస్పత్రుల్లో వైద్య ఖర్చుల కోసం ఎల్‌వోసీలు,1309 మందికి కళ్యాణలక్ష్మి పథకం ద్వారా13 కోట్ల పది లక్షల రూపాయలు అందజేత,33వేల 706 మంది రైతులకు 243 కోట్ల రుణ మాఫీ,209 మంది రైతులకు 10కోట్ల 95లక్షల రూపాయలు రైతు బీమా,10వేల 488 మంది రైతులకు బోనస్ క్వింటాల్‌కు 500 రూపాయల చొప్పున 35కోట్ల 33లక్షల సన్నవడ్లకు బోనస్ రూపంలో చెల్లింపు,10వేల 488 మంది పేద విద్యార్థులకు గురుకుల విద్యాలయాల్లో ప్రవేశాలు,వసతి గృహాల్లోని విద్యార్థులకు 40 శాతం మెస్ ఛార్జీల పెంపు, నిరుద్యోగులకు భరోసా కల్పిస్తూ యువవికాసం సభలో ఉద్యోగ నియామక పత్రాల అందజేత లాంటి పలు అభివృద్ధి పనులను క్షుణ్ణంగా తెలుపుతూ క్యాలెండర్ ను ముద్రించడం అందర్ని ఆకర్షించింది.ఎమ్మెల్యే విజయరమణా రావు చేస్తున్న అభివృద్ధి పనులను చూపుతూ క్యాలెండర్ విడుదల చేయడంపట్ల ఎమ్మెల్యే సంతోషం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ఏఎంసి వైస్ చైర్మన్ కూర మల్లారెడ్డి,ఏఎంసీ సభ్యులు కరుణాకర్,ఎడ్ల మహేందర్,కొమురయ్య, శ్రీనివాస్,రాజేశం,గౌస్ మీయా,సరోత్తం రెడ్డి తోపాటు నూగిళ్ళ మల్లయ్య, మాజీ జెడ్పిటిసి గోపగాని సారయ్య గౌడ్,దొడ్డ శంకర్,తదితరులు పాల్గొన్నారు.

# హెల్మెట్ ధరించి బయటికి రావాలి

**- ట్రాఫిక్ ఎస్ఐ హరిశేఖర్**



గోదావరిఖని, జనవరి 17: (ప్రజా కలం ప్రతినిధి)

రామగుండం ట్రాఫిక్ పోలీసులు వినూత్న కార్యక్రమం నిర్వహించారు. ఇప్పటి వరకు హెల్మెట్ లేకుండా బైక్ నడిపితే ఫైన్ వేసే వారు.. కానీ, శుక్రవారం ఉదయం నుంచి నో హెల్మెట్ నో ఎంట్రీ అంటూ గోదావరిఖని పట్టణం నుంచి రాజీవ్ రహదారి మీదకు వచ్చేవారు. హెల్మెట్ ధరించకుంటే వారికి ఫైన్ వేయకుండా ఇంటికి వెళ్లి హెల్మెట్ పెట్టుకొని రమ్మని తిప్పి పంపిస్తున్నారు. దీనితో వాహనదారులు షాక్ కు గురై చేసేది ఏమీ లేక ఇంటికి వెళ్లి హెల్మెట్ ధరించి వస్తున్నారు. ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించి బయటి కి రావాలని ట్రాఫిక్ ఎస్ఐ హరిశేఖర్ సూచించారు. లేదంటే రాజీవ్ రహదారిపై ప్రయాణం చేయలేరని ట్రాఫిక్ ఎస్ పేర్కొన్నారు. మున్సిపల్ టి-జంక్షన్లో మిమ్మల్ని ట్రాఫిక్ పోలీస్ అడ్డుకొని తిప్పిపంపిస్తారని అన్నారు.

# ఘనంగా ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న జన్మదిన వేడుకలు

**ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న టీమ్ రాష్ట్ర కమిటీ సభ్యులు, ములుగు జిల్లా ఇంఛార్జీ అచ్చునూరి కిషన్**



ములుగు జిల్లా ప్రతినిధి,జనవరి 17 ప్రజాకలం:

శుక్రవారం రోజున హైదరాబాద్ క్యూ న్యూస్ కార్యాలయంలో ప్రజా గొంతుకు ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా తీన్మార్ మల్లన్న టీమ్ ములుగు జిల్లా ఇంఛార్జీ అచ్చునూరి కిషన్ ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న కి శాలువా కప్పి, తీన్మార్ మల్లన్న ఫోటో చిత్రపటాన్ని ఇచ్చి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న మాట్లాడుతూ పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన టీమ్ సభ్యులకు, మిత్రులకు, అభిమానులకు, శ్రేయోభిలాషులకు ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న టీమ్ స్టేషన్ ఘనపూర్ ఇంచార్జీ బాణాల రాజుకుమార్, భూతుకూరి శ్రీధర్, దురిశెట్టి విజయ్, కొమ్మ శ్రీనివాస్, మార్త శ్రీనివాస్, భూశెట్టి శ్రీకాంత్, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# ఉర్సు ఉత్సవంలో భాగంగా ఘనంగా దీపారాధన కార్యక్రమం

**- ముఖ్య అతిథిగా పాల్గొన్న తెలంగాణ వక్ బోర్డ్ చైర్మన్ సయ్యద్ అజ్మతుల్లా హుస్సేన్**



జనవరి 17, ప్రజాకలం ప్రతినిధి. (వరంగల్ /పర్వతగిరి)

వరంగల్ జిల్లా పర్వతగిరి మండలం అన్నారం షరీఫ్ గ్రామంలో యాకూబ్ షావలి దర్గా ఉర్సు ఉత్సవాలు శుక్రవారం రెండవ రోజు దీపారాధన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ రాష్ట్ర వక్ఫ్ బోర్డు చైర్మన్ సయ్యద్ అజ్మీత్ ఉల్లా హుస్సేన్ తోపాటు కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ వరద రాజేశ్వరరావు, కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బొంపెల్లి దేవేందర్ రావు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జాటోత్ శ్రీనివాస్ నాయక్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు గొడుగు బిక్షపతి పాల్గొని పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అలాగే అన్నదాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వక్ఫ్ బోర్డు ఇన్స్పెక్టర్ రియాజ్, సూపరిండెంటెంట్ షేక్ ముంతాజ్ హుస్సేన్, కాంగ్రెస్ నాయకులు భాస్కర్ నాయక్, సారంగపాణి, వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు, కార్యకర్తలు ముజావర్లు ఎండి గౌస్, ఎండి యాకుబ్ పాషా, ఎండి షాబీర్ పాషా, ఎండి ఖాజా పాషా దర్గా సిబ్బంది, అశేష భక్తజనం పాల్గొన్నారు.

# నిరుపేద ప్రతిభా విద్యార్థినికి 10 వేల ఆర్థిక సహాయం అందజేసిన ఉపాధ్యాయుడు చేడే శ్రీనివాస్



మధిర జనవరి 17 (ప్రజాకలం న్యూస్)

మధిర మండలంలోని మహదేవపురానికి చెందిన నందిని ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సర కాలేజీ ఫీజు కట్టడానికి ఆర్థిక ఇబ్బందులు పడుతున్న విషయం తెలుసుకున్న ఉపాధ్యాయుడు చేడే శ్రీనివాస్ తన మిత్రునికి తెలియపరచగా వారు స్పందించి ఇచ్చినటువంటి ఆర్థిక సహాయంను నందినికి ఈరోజు అందజేశారు. ఈ సందర్భంగా కుమారి నందిని, విద్యార్థిని యొక్క అమ్మ దాతకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత ఉపాధ్యాయులు కోట జయరాజు ,చేడే శ్రీనివాస్, చేడే సునీతలు పాల్గొన్నారు.

# బహిరంగంగా బెల్ట్ షాపుల దందా

**- పట్టించుకోని ఎక్సైజ్ శాఖ..**



వాజేడు జనవరి 17(ప్రజా కలం)మండల పరిధిలో..వీధికి ఒక బెల్టు షాపు... పేరుకె కిరాణా దుకాణం...నడిపేది. మద్యం బెల్ట్ దందా...వైన్ షాప్ దక్కించుకున్న నిర్వాహకుడు చిన్న చిన్న బెల్టు షాపులకు మద్యాన్ని నేరుగా ఆటోలతో సప్లై చేస్తున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. షాపు నిర్వాహకులకు మూడు పువ్వులు.. ఆరు కాయలుగా.. జోరుగా సాగుతోంది. సీఎం రేవంత్ రెడ్డి ఎంతో ప్రతిష్టాత్మకంగా బెల్ట్ షాపులను నిరోధిస్తున్నట్లు ప్రకటించారు. కానీ,పల్లెలో మారుమూల తండాల్లో గ్రామాల్లో మత్తులో జోగుతున్నాయి. గ్రామాల్లో పుట్టగొడుగుల బెల్ట్ దుకాణాలు వెలుస్తున్నాయి. నిబంధనలకు విరుద్ధంగా బెల్ట్ షాపులను ఏర్పాటు చేసి అధిక ధరలకు విక్రయిస్తున్నారు. అనేకమంది బెల్ట్ షాపుల్లో మద్యం కొనుగోలు చేసి జేబులు గుల్ల చేసుకుంటున్నారు. అప్పులు చేసి తాగడంతో కుటుంబాలు వీధిన పాలవుతున్నారు.వాజేడు మండల పరిధిలో పలు గ్రామాల్లో బహిరంగంగా బెల్ట్ షాపులు హెడేచ్చగా నిర్వహిస్తున్నారు. అధిక సంఖ్యలో గ్రామాల్లో బెల్ట్ షాపులు కొనసాగుతూ,ఉంటే నిరోధించాల్సిన సంబంధిత శాఖ అధికారులు చోద్యం చూస్తున్నారు. ఒకవైపు గుడుంబా మానేసిన వారికి ప్రభుత్వం స్వయం ఉపాధి మార్గాలతో జీవనం ఉపాధి కల్పిస్తుంటే మరోవైపు బెల్ షాపులు పల్లె ప్రజలను మత్తులో ముంచుతున్నారు. ఎక్సైజ్ శాఖ అధికారులు మాత్రం కన్నెత్తి చూడటం లేదని బహిరంగంగా ప్రజల ఆరోపిస్తున్నారు. మద్యం పచ్చని సంసారాల్లో చిచ్చు పెడుతుంది. ఊరు ఊరు బెల్ట్ షాపులు పుట్టగొడుగుల పుట్టుకొస్తున్నాయి. దీంతో పొద్దంతా పనిచేసే సంపాదించిన సొమ్మును మద్యానికి విచ్చేస్తూ, కుటుంబాలను వీధిన పడేస్తున్నారు. గ్రామాల్లో బెల్ట్ దుకాణాలు నిర్వహించడంతో యువత పెడదారి పడుతున్నారు. అనేకమంది పేరుకే కిరాణ దుకాణం నిర్వహిస్తూ, లోపల మాత్రం మద్యం వ్యాపారం కొనసాగిస్తున్నారు. మత్తులో ఇళ్ల మధ్యలో గొడవలు పెడుతూ, అర్ధరాత్రి వరకు నానా రభస చేస్తున్నారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ప్రతి గ్రామంలో మద్యం ఏరులై పారుతుందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత శాఖ అధికారులు నిద్ర మత్తు వీడి నిర్వాహకులపై కఠిన చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు.

# ఐఆర్సిఎస్ ఆధ్వర్యంలో... కేన్సర్ నిర్ధారణ కొరకు ఉచిత వైద్య శిబిరాలు

**- 900 మందికి కంటి ఆపరేషన్ల, 1200 కళ్ళజోళ్ల పంపిణి**

ప్రజాకలం ప్రతినిధి భద్రాచలం జనవరి 17

ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, మారుతి నర్సింగ్ కాలేజ్, లయన్స్ క్లబ్ భద్రాచలం వారి అధ్వర్యంలో ఎస్ఆర్ వాసవి అసోసియేషన్ యుఎస్ఎ. వారి సహకారంతో మారుతి నర్సింగ్ కళాశాల ప్రాంగణంలో నిర్వహించిన నేత్ర శస్త్ర చికిత్స శిబిరములో నేటి వరకు ఉచితంగా 903 మందికి కంటి ఆపరరేషన్లు ప్రఖ్యాతి చెందిన 'పుష్పగిరి కంటి ఆసుపత్రి' సికింద్రాబాద్ వారి సారథ్యంలో నిర్వహించినారు. ఈ కార్యక్రమంకు ఎ. శ్రీరాములు, జనరల్ సెక్రటరీ, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ తెలంగాణ రాష్ట్రశాఖ ముఖ్య అతిధిగా పాల్గొని కళ్ళజోళ్ళ పంపిణీ చేసి ఈ కార్యక్రమం చేపట్టిన స్వచ్ఛంద సంస్థల సేవలను కొనియాదారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మారుమూల పేద గిరిజన ప్రాంతమైనటువంటి భద్రాచలంలో కేన్సర్ వ్యాధి నిర్ధారణ కొరకు ప్రత్యేక వైద్యశిబిరాలు ఐఆర్ఎస్ఎస్ భద్రాచలం ఆధ్వర్యంలో చేపడతామని, అదే విధంగా ఐఆర్ఎస్ఎస్ రక్తనిధి కేంద్రానికి కావలసిన ఆధునిక పరికరాలు అందజేయుటకు చర్యలు చేపడతామని శ్రీరాములు గారు



తెలిపినారు. ఈ కార్యక్రమంలో శ్రీ యస్. వెంకటపుల్లయ్య, మోటార్ వెహికిల్ ఇన్స్ స్పెక్టర్ భద్రాచలం వారు మాట్లాడుతూ అంధత్వ నివారణ కొరకు స్వచ్ఛంద సంస్థల సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో భాగంగా డా. ఎస్.ఎల్. కాంతారావు డిస్ట్రిక్ కో ఆర్డినేటర్, ప్రోగ్రాం చైర్మన్ మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ శ్రీజితేష్ వి. పాటిల్ వారి అనుమతితో, ప్రాజెక్టు అధికారి ఐటిడిఎ భద్రాచలం శ్రీబి.రాహుల్ సహకారంతో పుష్పగిరి కంటి ఆసుపత్రి వారు ఈ కార్యక్రమము ను నిర్వహించినారని వారికి ధన్యవాదాలు తెలుపుతూ, నేటి వరకు 1200 మందికి కంటి అద్దాలు అందించేందుకు ఎంపిక చేయడం జరిగిందిని, 900 మందిని కంటి ఆపరేషన్లకు ఎంపిక చేసినట్లు తెలిపినారు. ఈ కార్యక్రమంలో డా.ఎస్.ఎల్.కాంతారావు, లయన్.జి. రాజారెడ్డి, లయన్ వై. సూర్యనారాయణ, చారుగుళ్ళ శ్రీనివాస్, డా.వై. భాను ప్రసాద్, డా. వి. కామేశ్వరరావు, జి.సంజీవరావు, రొటేరియన్ కె. అబ్రహం, జి. సుధాకర్రావు, డా.ఆర్.నారాయణ, గోళ్ళ భూపతిరావు, లయన్ పి. సీతారామిరెడ్డి, మారుతి కళాశాల సిబ్బంది, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు..

# అప్పుల బాధతో పురుగుమందు తాగి యువ రైతు మృతి

**- కూసుమంచి మండలం లోక్యతండాలో ఘటన**

పాలేరు జనవరి 17(ప్రజా కలం న్యూస్)

కూసుమంచి మండల పరిధిలోని శుక్రవారం అప్పుల బాధతో ఓ వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడ్డ ఘటన కూసుమంచి మండలంలో శుక్రవారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం లోక్యతండ గ్రామానికి చెందిన రైతు వడిత్య నవీన్ కుమార్ (33) వ్యసాయం, మామిడి మొక్కల వ్యాపారం చేసుకుంటూ జీవనం సాగించేవాడు.వ్యవసాయం, మొక్కల వ్యాపార నిమిత్తం అప్పులు తెచ్చి వ్యవసాయం చేస్తున్న క్రమంలో తరచుగా అప్పుల వాళ్లు ఇంటికి రావడం,ఫోన్లు చేయడం జరుగుతూ ఉండేది.పది రోజుల క్రింద మొక్కల పని మీద వెళ్తున్నానని ఇంట్లో చెప్పి పది రోజులుగా ఇంటికి తిరిగి రాలేదు.కుటుంబ సభ్యులు ఫోన్లు చేసిన ఎత్తక పోవడంతో శుక్రవారం అతను కౌల్ చేస్తున్న వ్యవసాయ పొలంలో శవమై కనిపించాడు. గమనించిన స్థానికులు ఈ విషయాన్ని కుటుంబ సభ్యులకు తెలిపారు. పక్కనే గడ్డి మందు కనిపించడంతో అప్పుల బాధ తట్టుకోలేక వ్యవసాయం పంట మరియు మొక్కలు పూర్తిగా నాశనం అవడం వలన మనస్థాపానికి గురై మృతి చెందాడని, తెచ్చిన అప్పులు తనకి తెలియపర్చలేదని మృతుడి భార్య వడిత్య స్వాతి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న కూసుమంచి ఎస్ఐ నాగరాజు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.



# ఛలో మానుకోట తెలంగాణ ఉద్యమకారుల ఆత్మగౌరవయాత్ర ను విజయవంతం చేయండి

**- తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర స్టీరింగ్ కమిటీ చైర్మన్ డాక్టర్ కె వి కృష్ణారావు**



ఖమ్మం జనవరి 17 (ప్రజా కలం న్యూస్)

ఖమ్మం అమరవీరుల స్థూపం వద్ద జరిగిన సమావేశంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర స్టీరింగ్ కమిటీ చైర్మన్ డాక్టర్ కె వి కృష్ణారావు పాల్గొని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఆధ్వర్యంలో రాష్ట్ర కమిటీ ఆదేశం మేరకు ఈనెల 19న శనివారం మానుకోట పట్టణంలో అనంతరం నుండి అమరవీరుల స్థూపం వరకు జరిగే తెలంగాణ ఉద్యమకారుల ఆత్మగౌరవయాత్రకు తెలంగాణ ఉద్యమకారులందరూ పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు . ఈ సందర్భంగా డాక్టర్ కె వి కృష్ణారావు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ తన ఎన్నికల మేనిఫెస్టోలో ప్రతి తెలంగాణ ఉద్యమకారుడికి 250 చదరపు గజాల ఇంటి స్థలాన్ని మరియు గృహాన్ని నిర్మించుకునేందుకు 10 లక్ష రూపాయలు సహాయం చేస్తానని ప్రకటించింది . 6 గ్యారంటీల పథకంలో 6వ గ్యారంటీగా ఈ అంశాన్ని పొందుపరిచింది . మిగతా 5 గ్యారంటీల పథకాలను అమలు చేస్తూ ఆ అంశాలను పత్రికా ముఖంగా సమావేశల లో చెప్పడం జరుగుతుంది . 6వ గ్యారంటీ అయిన ఉద్యమకారులకు ఇచ్చిన హామీని మాత్రం ఎక్కడా కూడా ఏ ప్రజా ప్రతినిధి కూడా ప్రస్తావించడం లేదు ఎందుకని ? తెలంగాణ ఉద్యమకారులు ప్రభుత్వానికి ఏమీ అన్యాయం చేశారు . గత ప్రభుత్వం కూడా ఉద్యమకారులను పూర్తిగా విస్మరించింది . అప్పుడు ఉద్యమకారులందరూ తమ బలాన్ని గడిచిన ఎన్నికలలో గత ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఓటు వేసి ప్రభుత్వాన్ని గద్దెదించారు . సోనియా గాంధీ మీద మాకు అపారమైన గౌరవం ఉంది . ఇకనైనా సోనియా గాంధీ చొరవతో తెలంగాణ ఉద్యమకారులకు న్యాయం జరుగుతుందని మాకు నమ్మకం ఉంది . ఇప్పటికైనా ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేస్తున్నామన్నారు . ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకాల ఫోరం ఉమ్మడి ఖమ్మం జిల్లా చైర్మన్ పసుపులేటి నాసరయ్య , పగడాల నరేందర్ , రాష్ట్ర కార్యదర్శి రాచమల్ల ఉమా యాదవ్ , ఉమ్మడి ఖమ్మం జిల్లా మహిళా కన్వీనర్ రెడ్డబోయిన వరలక్ష్మి , లింగనబోయిన సతీష్ , బట్టు రాజేంద్ర నాయక్ , బెల్లంకొండ నాగేశ్వరావు , బాలిని భాస్కర్ రెడ్డి , కామని అనంతలక్ష్మి , స్వరూప రెడ్డి , ధనలక్ష్మి , జయ , పద్మ తదితరులు పాల్గొన్నారు .

# నవోదయ ప్రవేశ పరీక్షకు ఏర్పాట్లు పూర్తి

మధిర జనవరి 17( ప్రజా కలం న్యూస్)

మధిర టీవీఎం స్కూల్లో జాతీయ స్థాయిలో జవహర్ నవోదయ విద్యాసంస్థలలో ప్రవేశం కొరకు రేపు మధిర టీవిఎం ఉన్నత పాఠశాలలో నిర్వహించిన ప్రవేశ పరీక్షకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు మధిర మండల విద్యాశాఖ అధికారి వై ప్రభాకర్ తెలిపారు. మధిర టీవీ ఏం సెంటర్ నందు ఇంగ్లీష్ మీడియం నందు 139 తెలుగు మీడియం నందు 16 మొత్తం 155 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు తెలిపారు. విద్యార్థుల హాల్ టికెట్ నందు పరీక్ష సెంటర్ టివిఎం గర్ల్స్ హై స్కూల్ గా ఉన్నప్పటికీ మధిర మెయిన్ రోడ్ లోని టీవీఎం ఉన్నత పాఠశాలలో మాత్రమే పరీక్షా కేంద్రం ఉన్నది కావున విద్యార్థులు వారి తల్లిదండ్రులు సకాలంలో టీవీ పాఠశాలకు విచ్చేయాలని సూచించారు. అడ్మిట్ కార్డు తో పాటు ఆధార్ తీసుకుని రావలసిందిగా తెలిపారు. పరీక్షా సమయం ఉదయం 11:30 నుంచి మధ్యాహ్నం 1:30 వరకు రెండు గంటల సమయం ఉంటుందని, ఎట్టి పరిస్థితుల్లో 11:30 తర్వాత పరీక్ష కేంద్రంలోకి అనుమతి ఉండదు కావున ఒక గంట ముందుగానే పరీక్ష కేంద్రానికి చేరుకోవాలని సూచించారు. ఈ పరీక్షలకు పాలేరు నవోదయ విద్యాలయ సమితికి చెందిన జ్యోతి అబ్జర్వర్ గాను, వై ప్రభాకర్ వ్యవహరిస్తుండగా మేడేపల్లి శ్రీనివాసరావు చీఫ్ సూపరింటెండెంట్, విశ్వనాథం క్లర్క్ గా వ్యవహరించనున్నారు.



# మధిర లయన్స్ క్లబ్ చైర్మన్గా ఎన్నికైన కోనా శ్రీనివాసరావుకు టీవీఎం వాకర్స్ క్లబ్ వారి ఘన సన్మానం



మధిర జనవరి 17( ప్రజా కలం న్యూస్) మధిర యన్స్ క్లబ్ చైర్మన్గా ఎన్నికైన కోన శ్రీనివాసరావును టీవీఎం వాకర్స్ క్లబ్ చైర్మన్ వేముల విశ్వనాథం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. వాకర్స్ క్లబ్ సభ్యులు కోన శ్రీనివాసరావుకు శాలువా కప్పి పుష్పగుచ్ఛంతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో టివిఎం వాకర్స్ క్లబ్ సభ్యులు స్నేహితులు పాల్గొన్నారు.

# జాతీయ స్థాయికి ఎంపికైన ఎస్ఎఫ్ఎస్ విద్యార్థులకు జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అభినందన



ఖమ్మం జనవరి 17( ప్రజా కలం న్యూస్) ఈనెల 7 నుండి 9 వరకు మహబూబ్ నగర్ జిల్లా జడ్చర్ల ఎస్.వి.కే.యం. పాఠశాలలో జరిగిన రాష్ట్ర స్థాయి సైన్స్ ఫెయిర్ పోటీలలో ఎస్ఎఫ్ఎస్ పాఠశాల, బల్లేపల్లి కు చెందిన విద్యార్థులు టి. సత్యసాయి, సిహెచ్. యశ్వంత్ లు ట్రాన్స్పోర్ట్ అండ్ కమ్యూనికేషన్ సబ్ తీమ్ విభాగంలో స్మార్ట్ కార్ అండ్ స్మార్ట్ కమ్యూనికేషన్ టైటిల్తోప్రదర్శించిన ప్రాజెక్టుకు రాష్ట్ర స్థాయిలో ప్రథమ బహుమతి సాధించిన సందర్భంగా విద్యార్థులను, ప్రాజెక్టు గైడ్ టీచరు కే. రోషయ్య లను జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ శుక్రవారం కలెక్టరేట్ లో అభినందించారు. ఈనెల 21 నుంచి 25 వరకు పాండిచ్చేరిలో జరగనున్న సౌత్ ఇండియా స్థాయి పోటీలలో పాల్గొనే విద్యార్థులను, పాఠశాల కరస్పాండెంట్, ప్రిన్సిపాల్ రెవరెండ్ ఫాదర్ రాజారెడ్డి లను జిల్లా కలెక్టర్, డీఈఓ సోమశేఖరశర్మ లు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, రానున్న రోజుల్లో ఖమ్మం జిల్లా నుంచి అత్యుత్తమ ప్రాజెక్టులను జాతీయస్థాయిలో అందించాలని ఆకాంక్షించారు. ప్లాస్టిక్ నిర్మూలించడానికి భవిష్యత్తులో మరిన్ని ప్రాజెక్టులు తయారు చేయాలని సూచించారు.

# క్రికెట్ ఆడుతూ గుండెపోటుతో యువకుడు మృతి

**కూసుమంచిలో విషాదం - గుండెపోటుతో యువకుడు దుర్మరణం**

**విజయ్ తలైవా మరణంతో తీవ్ర విషాదంలో కుటుంబం**

పాలేరు జనవరి 17 (ప్రజా కలం న్యూస్)

కూసుమంచి లో సంక్రాంతి సందర్భంగా ఏర్పాటు చేసిన క్రికెట్ టోర్నమెంట్ లో విషాదకర ఘటన చోటుచేసుకుంది. విజయ్ తలైవా (22)అనే యువకుడు క్రికెట్ ఆడుతూ కుప్పకూలిపోయాడు. స్థానిక యువకులు క్రికెట్ పోటీలు నిర్వహిస్తుండగా ఆటలో పాల్గొన్న విజయ్ తలైవా రెండు ఓవర్లు బ్యాటింగ్ చేశాడు. మూడో ఓవర్లో మొదటి బంతికి అవుట్ కావడంతో ఆటలో ఎప్పుడు ముందుండే వ్యక్తి కావడంతో మనస్థాపానికి గురయ్యాడు. వెంటనే బ్యాట్ కింద పడేసి కుప్పకూలిపోయాడు. తోటి క్రీడాకారులు హుటాహుటిగా కూసుమంచిలోని ఒక ఆసుపత్రికి తీసుకెళ్లగా అక్కడ పరిశీలించిన వైద్యులు ఖమ్మం తీసుకువెళ్లాలని సూచించారు. అయితే విజయ్ తైలవాను ఖమ్మం తీసుకువెళ్లగా.. పరీక్షలు చేసిన డాక్టర్లు విజయ్ తలైవా గుండెపోటుతో అప్పటికే అతను చనిపోయినట్లు నిర్ధారించారు. విజయ్ మరణంతో తల్లిదండ్రులు తీవ్ర విషాదంలో ఉన్నారు.అప్పటి వరకు హుషారుగా పని చేస్తూ..అందరితో కలివిడిగా గడిపిన విజయ్ ఒక్కసారిగా కుప్పకూలి మరణించడంతో విజయ్ తలైవా ఇంట్లో విషాద ఛాయలు అలుముకున్నాయి. ఎలాంటి ఆరోగ్య సమస్యలు లేకపోయినా సడన్ గా చిన్న వయసులోనే గుండెపోటుతో మరణించడంతో గ్రామస్తులు, అతని స్నేహితులు ఈ ఘటనను జీర్ణించుకోలేకపోతున్నారు.



### నేడు ఖమ్మంలో ప్రముఖ సినీ తారతో

## భీమా జువెలరీస్ ఓపెనింగ్




ఖమ్మం జనవరి 17( ప్రజా కలం న్యూస్ )

నేడు ఖమ్మం నగరంలోని శనివారం ఖమ్మం వైరా రోడ్ నందు బాబురావు పెట్రోల్ బంక్ ఎదురుగా భీమా జువెలరీస్, వజ్రాలు, వెండి ఆభరణాల, షోరూం ప్రముఖ సినీ తారతో శనివారం సాయంత్రం నాలుగు గంటలకి ప్రారంభోత్సవం జరగబోతున్నది. అనంతరం బంగారు ఆభరణాలు, మరియు వజ్ర ఆభరణాలు, కస్టమర్ నచ్చే విధంగా అన్ని హంగులతో ప్రజలలోకి తీసుకొస్తున్నామని నిర్వాహకులు అన్నారు. ఈ కార్యక్రమానికి విచ్చేసే మా కస్టమర్ లందరికీ హృదయపూర్వక స్వాగతం పలుకుతున్నామని భీమా జువెలరీస్ పి ఆర్ ఓ పురుషోత్తం అన్నారు. ప్రజల ఆధార అబిమానాలతో మా జ్యువెలరీలో మీకు నచ్చే విధముగా ఆభరణాలు ఉంటాయని అన్నారు. ఈ కార్యక్రమానికి ప్రజలందరూ హాజరుకావాలని పురుషోత్తం అన్నారు.

### ఫిబ్రవరి నెలాఖరుకు వెలుగుమట్ల అర్బన్ పార్క్

## అభివృద్ధి పనులు గ్రౌండింగ్ అవ్వాలి

**- వెలుగుమట్ల అర్బన్ పార్క్ అభివృద్ధి పై అధికారులతో కలిసి సమీక్ష చేసిన జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**

ఖమ్మం జనవరి 17( ప్రజా కలం న్యూస్ )

ఖమ్మం నగరంలోని శుక్రవారం వెలుగుమట్ల అర్బన్ పార్క్ అభివృద్ధి పనులు ఫిబ్రవరి నెలాఖరుకు గ్రౌండింగ్ అయ్యేలా అన్ని చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. శుక్రవారం అటవీ శాఖ కార్యాలయ వీడియో కాన్ఫరెన్స్ హాల్లో ఖమ్మం నగరపాలక సంస్థ కమీషనర్ అభిషేక్ అగస్త్య, జిల్లా అటవీ అధికారి సిద్దార్థ్ విక్రమ్ సింగ్ లతో కలిసి వెలుగుమట్ల అర్బన్ పార్క్ అభివృద్ధి పనుల కార్యాచరణ పై అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, వైరా హైవే రోడ్ నుండి వెలుగుమట్ల అర్బన్ పార్క్ కు రోడ్డు నిర్మాణానికి చర్యలు తీసుకోవాలన్నారు. సంబంధిత భూ యజమానులతో సంధి చర్చలు జరిపి భూ సేకరణ పూర్తి చేయాలన్నారు. రోడ్డు నిర్మాణంతో భూ ధరలు పెరిగి, యజమానులు లాభపడతారన్నారు. అర్బన్ పార్క్ వెనుక భాగం ఫెన్సింగ్ చేపట్టాలన్నారు. సరిహద్దు వివాదాల వద్ద జాయింట్ సర్వే చేపట్టే, సమస్యలు పరిష్కరించాలన్నారు. హైవే రోడ్ పై అర్బన్ పార్క్ వెళ్లే చోట మంచి ఆకర్షణీయమైన ఆర్చ్ ఏర్పాటుచేసి, బస్ స్టాండ్ ఏర్పాటుకు చర్యలు చేపట్టాలన్నారు. అర్బన్ పార్క్ కు మినీ బస్ లు నడిపేలా కార్యాచరణ చేయాలన్నారు. అర్బన్ పార్క్ వద్ద పార్కింగ్ కు ఏర్పాట్లు చేయాలన్నారు. బయటి తినుబండారాలకు అనుమతి ఇవ్వవద్దని, పార్క్ లోపలి క్యాంటీన్ పదార్థాలను



మాత్రమే అనుమతించాలని అన్నారు. క్యాంటీన్ ను ప్లాస్టిక్ రహితంగా తీర్చిదిద్దాలని, బయో వస్తువులు మాత్రమే వాడేలా చూడాలన్నారు. వాటర్ పాయింట్స్, డస్ట్ బిన్ లు అవసరం మేరకు ఏర్పాటు చేయాలన్నారు. నామ సూచికలు ఆకర్షణీయంగా ప్రదర్శించాలన్నారు. వాకింగ్ ట్రాక్ అధునికీకరించి, వాకింగ్ క్లబ్ లతో మాట్లాడి, వాకింగ్ ట్రాక్ సద్వినియోగం చేసుకునేలా, వాకర్స్ ప్రకృతితో మమేకమై మరింత ప్రయోజనం పొందేలా చూడాలన్నారు. పిల్లలకు ప్లే జోన్, యువతకు అడ్వాంచర్ పార్క్, యోగా, వాకింగ్ ట్రాక్ ఇలా అన్ని వయసుల వారు వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. పార్క్ చుట్టూ పెట్రోలింగ్ చేపట్టాలని, భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని కలెక్టర్ అన్నారు. ఈ సమీక్ష లో ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, ఎఫ్డీవో మంజుల, జిల్లా పర్యాటక అధికారి సుమన్ చక్రవర్తి, పబ్లిక్ హెల్త్ ఇఇ రంజిత్, ఇర్రిగేషన్ ఇఇ రామకృష్ణ, డిఇ రాంప్రసాద్, ఎఫ్ఆర్వో నాగేశ్వరరావు, ఖమ్మం అర్బన్ తహసీల్దార్ రవికుమార్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## బనకచర్ల ప్రాజెక్టుపై రేవంత్ పోరుబాట

హైదరాబాద్ : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టబోయే బనకచర్ల ప్రాజెక్టుపై తెలంగాణ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తోంది. దీన్ని వ్యతిరేకిస్తూ ఏపీతోపాటు కేంద్ర ప్రభుత్వానికి లేఖలు రాయాలని నిర్ణయించింది. విభజన చట్టం ప్రకారం ఏదైనా నదిపై ప్రాజెక్టు నిర్మించాలంటే పొరుగు రాష్ట్రానికి సమాచారం ఇవ్వాలని అది ఇవ్వకుండానే ప్రాజెక్టు ప్రకటన చేశారని ఆగ్రహంతో ఉంది తెలంగాణ. బనకచర్ల ప్రాజెక్టు తెలంగాణ, ఏపీ ప్రభుత్వాల మధ్య తాజా వివాదానికి కారణమయ్యేలా ఉంది. దీనిపై పోరాటం చేయాలని రేవంత్ రెడ్డి సర్కారు నిర్ణయించింది. నదుల అనసంధానం చేస్తామని ఇప్పటికే ప్రటించిన చంద్రబాబు ప్రభుత్వం బనకచర్ల ప్రాజెక్టును ప్రకటించారు. తమను సంప్రదించకుండా ఇలా ప్రాజెక్టు ప్రకటించడంపై అప్పట్లోనే అభ్యంతరం వ్యక్తం చేసిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం దీనిపై కేంద్ర స్థాయిలో పోరాటానికి సిద్ధమైంది.



ఏపీ చేపట్టే నదుల అనుసంధాన ప్రాజెక్ట్ బనకచర్లపై అభ్యంతరం చెబుతూ కేంద్ర జల్‌శక్తి మంత్రి సీఆర్ పాటిల్, ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడి, గోదావరి, కృష్ణా నది యాజమాన్య బోర్డుకు ఘాటైన లేఖ రాయాలని అధికారులకు రేవంత్ రెడ్డి ఆదేశాలు జారీ చేశారు. ఈ ప్రాజెక్టును తెలంగాణ ఎందుకు అభ్యంతరం చెబుతోంది... అనే వివరాలు తెలియజేస్తూ లేఖలు రాయాలని స్పష్టం చేశారు. రెండు రాష్ట్రాల్లో ఏ రాష్ట్రమైనా, ఏ నదిపైనైనా ప్రాజెక్టు చేపడితే జీఆర్ఎంబీ, కేఆర్ఎంబీసహా పొరుగు రాష్ట్రానికి సమాచారం ఇవ్వాలని ఏపీ పునర్విభజన చట్టం స్పష్టం చేస్తోందని అంటోంది తెలంగాణ. ఇదే విషయాన్ని లేఖలో రాయాలని నిర్ణయించారు. నీటి పారుదల శాఖపై సమీక్ష నిర్వహించిన రేవంత్ రెడ్డి బనకచర్లపై అభ్యంతరం తెలియజేస్తూ లేఖ రాయాలని అధికారులు దిశానిర్దేశం చేశారు. ఈ సమీక్షకు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సహా నీటిపారుదల శాఖ ఉన్నతాధికారులు హాజరయ్యారు. కృష్ణా నదీ జలాల విషయంలో కూడా రాజీ పడే ప్రసక్తి వద్దని సూచించారు. ట్రైబ్యునల్స్‌లో గట్టి వాదనలు వినిపించాలని స్పష్టంచేశారు. ఐఎస్ఆర్‌డబ్ల్యూడీఏ-1956 సెక్షన్ 3 ప్రకారం జలాలు కేటాయించేలా వాదించాలన్నారు. పోలవరం ప్రాజెక్టు వల్ల ముప్పు అంశంపై కూడా హైదరాబాద్ ఐఐటీతో చేయిస్తున్న స్టడీ వీలైనంత త్వరగా పూర్తి చేయాలని రేవంత్ స్పష్టం చేశారు. తెలంగాణలో మిగిలిన పెండింగ్ ప్రాజెక్టులు, వాటి అనుమతుల విషయంలో ప్రక్రియను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు సీఎం రేవంత్ రెడ్డి.

భారత ప్రభుత్వం
రసాయనాలు & ఎరువుల మంత్రిత్వ శాఖ
ఫార్మాస్యూటికల్స్ శాఖ
सत्यमेव जयते
pmbi Pharmaceuticals & Medical Devices Bureau of India
प्रधानमंत्री भारतीय जन औषधि परियोजना

స్వయం ఉపాధికి సువర్ణ అవకాశం

ప్రధానమంత్రి భారతీయ జన ఔషధి పరియోజన క్రింద

మీరు సొంతంగా తెరవండి
జన ఔషధి కేంద్ర

జన ఔషధి కేంద్ర యజమానులకు నెలకు రూ.20,000/- వరకు ప్రోత్సాహకం లభిస్తుంది

జన ఔషధి కేంద్రాన్ని ఎలా తెరవాలో తెలుసుకోవడానికి QR కోడ్‌ను స్కాన్ చేయండి




ఆన్‌లైన్ దరఖాస్తుల కోసం దర్శించండి
వెబ్‌సైట్ www.janaushadhi.gov.in లేదా
టోల్ ఫ్రీ హెల్ప్‌లైన్ 1800 180 8080 కు ఫోన్ చేయండి

# టీడీపీ–జనసేన మధ్య విభేదాలు ఉన్నాయా?

విజయవాడ : దేశంలో వన్ నేషన్ – వన్ ఎలక్షన్ గురించి చర్చ జరుగుతోంది. ఈ నేపథ్యంలో ఆంధ్రా రాజకీయాలు ఊహించని టర్న్ తీసుకుంటున్నాయి. కూటమి ప్రభుత్వం ఏర్పడి ఇంకా ఏడాది కూడా కాలేదు. అప్పుడే చీలిక వచ్చే ప్రమాదం ఉందనే విశ్లేషణలు వినిపిస్తున్నాయి. అందుకు కారణం గతంలో, తాజాగా పరిణామాలపై పవన్ కళ్యాణ్ చేసిన వ్యాఖ్యలేననే చర్చ జరుగుతోంది.

1.ఈనెల 8న తిరుపతిలో తొక్కిసలాట జరిగింది. ఆరుగురు ప్రాణాలు కోల్పోయారు. ఈఘటనపై టీడీపీ చీఫ్, ముఖ్యమంత్రి చంద్రబాబు దూకుడు వైఖరిని ప్రదర్శించారు. గత వైసీపీ ప్రభుత్వం టోకెన్ వ్యవస్థను ప్రవేశపెట్టిందని ఆరోపించారు. తొక్కిసలాట జరగడానికి కారణం ఇదేనని వ్యాఖ్యానించారు. కానీ.. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఇందుకు విరుద్ధంగా స్పందించారు. ఈ విషాదానికి కారణమైన వారు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు.

2.ఈ ఘటనపై ఆరాతీసిన ప్రభుత్వం.. అధికారులపై క్రమశిక్షణా చర్యలు తీసుకుంది. ఘటన జరిగినప్పుడు పర్యవేక్షించిన డీఎస్పీ రమణ కుమార్, టీటీడీ శ్రీ వెంకటేశ్వర గోసంరక్షణశాల డైరెక్టర్ కె.హరనాథ్ రెడ్డి ఇద్దరినీ సస్పెండ్ చేసింది. ఆ తర్వాత కూడా మరికొందరు అధికారులను ప్రభుత్వం సస్పెండ్ చేసింది. ఇక్కడితో వివాదం ముగిసిందని అంతా అనుకున్నారు.

3.గతేడాది సెప్టెంబర్‌లో తిరుపతి లడ్డూ వివాదం జరిగింది, ఈ వివాదంలో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి.. లడ్డూ ప్రసాదంలో జంతువుల కొవ్వును 'స్వచ్ఛమైన' నెయ్యితో కలపడానికి అనుమతించారని టీడీపీ, జనసేన ఆరోపించాయి. కచ్చితమైన ఆధారాలు లేనప్పటికీ.. పవన్ కళ్యాణ్ కాషాయ వస్త్రాలు ధరించి 11 రోజుల దీక్ష చేశారు. సనాతన ధర్మాన్ని అణగదొక్కడానికి జగన్, నకిలీ లౌకిక శక్తులు కుట్ర పన్నాయని ఆరోపించారు.

4. తాజాగా తన సొంత నియోజకవర్గం పిఠాపురంలో జరిగిన ఒక కార్యక్రమంలో కళ్యాణ్ మాట్లాడుతూ.. తొక్కిసలాట ఘటనకు టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.అయితే..దేవాదాయ శాఖ మంత్రి, ముఖ్య మంత్రి సహా వేరే ఇతర టీడీపీ నాయకుల నుండి ఇలాంటి డిమాండ్లు రాలేదు.

5.కళ్యాణ్ డిమాండ్ గురించి అడిగినప్పుడు.. టీటీడీ ఛైర్మన్.. క్షమాపణ చెప్పడం వల్ల చనిపోయినవారు తిరిగి రారు. తాము బాధ్యులను గుర్తించి కఠిన చర్యలు తీసుకుంటాము.. ఎవరో క్షమాపణ కోరారని తాను క్షమాపణ చెప్పాల్సిన అవసరం లేదన్నారు. అసలు వివాదం ఇక్కడే మొదలైంది.

6.బీఆర్ నాయుడు క్షమాపణ చెప్పడానికి నిరాకరించడంతో.. జనసేన, బీజేపీ, సంఘ్ పరివార్ – టీడీపీ మద్దతుదారుల మధ్య సోషల్ మీడియా యుద్ధం మొదలైంది. ఇది పెద్ద వివాదంగా మారకముందే.. టీడీపీ జాగ్రత్త పడింది. పవన్ డిమాండ్ చేసిన రెండు రోజుల తర్వాత.. బీఆర్ నాయుడు క్షమాపణలు చెప్పారు. ఆయన గతంలో ధిక్కార వైఖరిని ప్రదర్శించినప్పటికీ.. ప్రభుత్వ పెద్దల నుంచి ఆదేశాలు రావడంతో క్షమాపణలు చెప్పారని ప్రచారం జరుగుతోంది.

7.ఈ మొత్తం ఎపిసోడ్‌లో పవన్ కళ్యాణ్ రాజకీయ విజేత అనే విశ్లేషణలు వినిపిస్తున్నాయి. ఈ ఘటనకు సంబంధించి నిందను పవన్ కళ్యాణ్ తెలుగుదేశం పార్టీపై విజయవంతంగా మోపారనే కామెంట్స్ వినిపిస్తున్నాయి.

8.పవన్ కళ్యాణ్ ఇలాంటి వ్యూహాన్ని అనుసరించడం ఇదే మొదటిసారి కాదు. గతంలో మహిళలపై పెరుగుతున్న నేరాలపై స్పందిస్తూ.. డీజీపీ, హోంమంత్రిని విమర్శించారు. బహిరంగంగా అసంతృప్తి వ్యక్తం చేశారు. ప్రస్తుత హోంమంత్రి తన విధులను సమర్థవంతంగా నిర్వహించలేకపోతే.. తాను హోం మంత్రిత్వ శాఖను చేపట్టవలసి వస్తుందని హెచ్చరించారు.

9.సానుకూల పరిణామాలను పవన్ తన ఖాతాలో వేసుకుంటూ.. లోపాలను సమర్థవంతంగా టీడీపీ ఖాతాలోకి నెట్టేస్తున్నారనే రాజకీయ అభిప్రాయాయలు వ్యక్తం అవుతున్నాయి.

ఇదే సమయంలో.. సనాతన ధర్మ రక్షకుడిగా పవన్ తనకు తాను ప్రాజెక్ట్ చేసుకుంటున్నారు. ఈ నేపథ్యంలో అటు బీజేపీ, ఇటు సంఘ్ పరివార్ పవన్‌కు సపోర్ట్‌గా నిలుస్తున్నాయనే అభిప్రాయాలు ఉన్నాయి.

10.తాజా పరిణామాలతో తెలుగుదేశం పార్టీలో ఆందోళన మొదలైందనే కామెంట్స్ వినిపిస్తున్నాయి. రాష్ట్రంలో హిందూ ఓట్ల ఏకీకరకణ, పవన్ కళ్యాణ్, బీజేపీ ప్రభావం పెరగడం ఇందుకు కారణంగా తెలుస్తోంది. ఈ పరిణామాలు భవిష్యత్తులో లోకేష్‌కు ఇబ్బందికరంగా మారే అవకాశం ఉందనే టాక్ వినిపిస్తోంది. ఈ నేపథ్యంలో.. ఓ ప్రముఖ మీడియాలో 'ఉప ముఖ్యమంత్రి' సాంకేతికంగా రాజ్యాంగబద్ధమైన పదవి కాదని, కళ్యాణ్ మంత్రివర్గంలోని ఇతర మంత్రుల మాదిరిగానే ఉంటారనే కథనం వచ్చింది. దీనిపైనా జనసైనికులు గుర్రుగా ఉన్నారు. ముఖ్యంగా సోషల్ మీడియాలో జనసేన వర్సెస్ టీడీపీ ఫైట్ జరుగుతుంటే.. జనసేనకు బీజేపీ, సంఘ్ పరివార్ మద్దతు ఇస్తున్నాయి. ఇందుకే కూటమిలో చీలిక వచ్చిందనే ప్రచారం జరుగుతోంది.

# భారీగా మద్యం అమ్మకాలు

భీమవరం : రాష్ట్రంలో సంక్రాంతి సంబరాలు అంబరాన్ని అంటుతున్న వేళ కోడి పందేలు, పేకాట, గుండాట వంటి జూద క్రీడల్లో కోట్లు చేతులు మారుతున్నాయి. డబ్బులు వచ్చిన వారు ఆనందంతో ఇళ్లకు వెళ్తున్నారు. డబ్బులు పోయినవారు దుఃఖంతో ఇంటికి వెళ్తున్నారు. భోగి రోజున ప్రారంభమైన కోడి పందేలు, పేకాట, గుండాట రాత్రి పగలు తేడా లేకుండా నిరాటంకంగా కొనసాగుతోన్నాయి. అక్కడే భోజనం, మందు, నీళ్లు, ఇతర తినిబండరాళ్లు స్టాల్స్ పెట్టి అమ్మడంతో పందె రాయుళ్లు, జూద క్రీడలు ఆడేవారు అక్కడ నుంచి వెళ్లటం లేదు.ఇటీవలే రాష్ట్ర ప్రభుత్వం లాటరీ పద్ధతిలో మద్యం షాపులను కేటాయించింది. దీంతో రాష్ట్రంలోని విచ్చల విడిగా బెల్ట్‌షాప్‌లు పుట్టుకొచ్చాయి. ఈ సంక్రాంతి వేళ కొత్తగా సంతలో స్టాల్స్ మాదిగా మద్యం స్టాల్స్ వచ్చాయి. కోడి పందేలు జరుగుతున్న ప్రాంతాల్లో స్టాల్స్ పెట్టి మరి అక్రమంగా మద్యం అమ్మకాలు చేస్తున్నారు. దీంతో రాష్ట్రంలో విచ్చలవిడిగా మద్యం ఏరులై పారుతోంది. స్టాల్స్ పెట్టి మద్యం అమ్మేవారికి స్థానిక అధికార పార్టీ నేతలు అండదండలు ఉన్నాయనే విమర్శలు వస్తున్నాయి. పైగా కోడి పందేల బరుల నిర్వహకులు కూడా వీరికి మద్దతుగా నిలవడంతో ఎవరు ఏమీ అనడం లేదు. ఎక్సైజ్ శాఖ అధికారులు కూడా వారి జోలికి పోవటం లేదన్న వార్తలు వినిపిస్తున్నాయి.కోడి పందేల బరుల వద్ద భారీగా మద్యం అమ్మకాలు జరుగుతున్నాయి. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలోని దేవిపట్నం మండలంలోని ఎం.రావిలంక గ్రామ శివార్లలో మామిడ తోట వద్ద జోరుగా కోడి పందేలు, నంబర్ గుండాట జరుగుతోంది. అక్కడ కోడి పందేలు ప్రాంగణంలో విచ్చల విడిగా మద్యం అమ్మకాలు జరుగుతున్నాయి. వాటర్ బాటిల్స్, కూల్ డ్రింక్స్ తరహాలోనే మద్యం సీసాలు పెట్టి అమ్మకాలు నిర్వహిస్తున్నారు. బహిరంగంగా మద్యం అమ్మే వారిలో మహిళలు కూడా ఉన్నారు. ఉదయం 10 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు అక్రమంగా మద్యం అమ్మకాలు జరుగుతున్నాయి.ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాలో ఒక్క భోగి రోజే అధికారిక లెక్కల ప్రకారం రూ.28.40 కోట్ల మద్యం అమ్మకాలు జరిగాయి. ఇంకా సంక్రాంతి, కనుమ రోజుల లెక్కలు చూస్తే? మరింత పెరుగుతుంది. కాకినాడ జిల్లాలో రూ.11.25 కోట్లు, కోనసీమ జిల్లాలో రూ.7 కోట్లు, తూర్పుగోదావరి జిల్లాలో రూ.10.15 కోట్ల మద్యాన్ని ఆయా జిల్లాల్లోని ఉన్న దుకాణాలు కొనుగోలు చేశాయి.గతేడాది భోగి రోజు రూ.12.60 కోట్ల మద్యం అమ్మకాలు జరిగాయి. అంటే గతేడాది కంటే ఈసారి రూ.15.80 కోట్లు అమ్మకాలు జరిగినట్లు తెలుస్తోంది. అయితే ఇదంతా డిస్టలరీల స్టోర్లు విక్రయించిన లెక్కల ప్రకారమే. అయితే అక్రమంగా మద్యం ఏరులై పారడంతో ఈ లెక్క మారుతుంది. మద్యం ఒక్కటే కాదు సారా కూడా పెద్ద ఎత్తున అమ్మకాలు జరిగాయి?!

# కనిపించని ప్రతిపక్షం

గుంటూరు : ఏ అవకాశం వచ్చినా అంది పుచ్చుకోవాలి. అదే రాజకీయం. చంద్రబాబు ను చూసైనా నేర్చుకుంటారా? అంటే అదీ లేదు. ఎందుకంటే నాలభై ఐదేళ్ల రాజకీయ అనుభవం ఉన్న చంద్రబాబు నుంచి నేటి తరం రాజకీయ నేతలు, పార్టీ అగ్రనేతలు ఎన్నో నేర్చుకోవాలి. చంద్రబాబు వచ్చిన ప్రతి అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటారు. దేనినీ వదలిపెట్టరు. ఎటూ ఆయనకు మీడియా మద్దతు ఉంది కాబట్టి ఇక తాను అనుకున్నది చేసుకుని ముందుకు వెళతారు. ప్రజల్లో ఒకరకమైన వ్యతిరేకతను ప్రభుత్వంపై తేవడంలో చంద్రబాబును మించిన వారు మరొకరు లేరు. గతంలో ఐదేళ్ల కాలంలో వైసీపీ ప్రభుత్వంపై చంద్రబాబు చేసిన సమరాన్ని చూసి కూడా నేడు వైసీపీ నేతలు నేర్చుకోలేకపోతున్నారు. చంద్రబాబు నాయుడు వచ్చిన ఏ అవకాశాన్ని జారవిడుచుకోరు. గతంలో సంక్రాంతి వచ్చిందటే చాలు.. భోగి నాడు నాటి ప్రభుత్వ నిర్ణయాలను వ్యతిరేకిస్తూ పండగ చేసుకునే వారు. ప్రభుత్వ ఉత్తర్వులను అందులో దహనం చేసేవారు. ఒక ఏడాది మూడు రాజధానుల ఉత్తర్వులు.. మరొక ఏడాది చెత్త పన్ను ఉత్తర్వులు.. ఇంకొక ఏడాది విద్యుత్తు బిల్లులు.. మరో ఏడాది నాసిరకం మద్యం ఇలా ప్రభుత్వ విధానాలను ఎండగడుతూ వెళ్లేవారు. ఇక చివర ఏడాది ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ కు సంబంధించిన ఉత్తర్వులను కూడా భోగిమంటల్లో వేసి దగ్ధం చేసి మరీ ప్రజలకు చేరువయ్యారు. అందుకే ఆయనను ప్రజలు ఆదరించారు. సంక్రాంతి నాడు సెంటిమెంట్ ను పట్టించుకోకుండా కేవలం పొలిటికల్ ఆయింట్ మెంట్ ను పూసి మరీ ఆయన జనంలోకి చొచ్చుకెళ్లారు. కానీ ఇప్పుడు కూటమి ప్రభుత్వం అధికారంలో ఉంది. వైసీపీ ప్రతిపక్షంలో ఉంది. కానీ సంక్రాంతి నాడు చేసింది శూన్యం. ఎవరింట్లో వారు నేతలు పండగ చేసుకున్నారు తప్పించి జనంలోకి వచ్చి సమస్యలను ప్రస్తావన తేలేకపోయారు. ఇది పూర్తిగా జగన్ వైఫల్యంగానే చూడాలి.

ఎందుకంటే కనీసం గతంలో చంద్రబాబును చూసైనా జగన్ నేర్చుకోలేదనిపిస్తుంది. అలాగే జగన్ కు చెప్పేవారు కూడా ఎవరూ లేరనే అనిపిస్తుంది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది గడుస్తున్నా సూపర్ సిక్స్ హామీలను అమలు చేయలేదు. అలాగే విద్యుత్తు బిల్లులను పెంచారు. కానీ జగన్ పార్టీ మాత్రం భోగి మంటలు చేసుకుంది. కానీ పిడకలు వేసి కానిచ్చేసింది. ఇలా ఉంటే ఇక జనంలోకి ఎలా వెళతారు సామీ అని సొంత పార్టీ క్యాడర్ ప్రశ్నిస్తుంది. అంది వచ్చిన అవకాశాన్ని చేజార్చుకోవడంలో జగన్ కు మించిన వారు మరొకరు లేరంటూ కామెంట్స్ వినిపిస్తున్నాయి.

# ఐదు నెలల నుంచి జీతాల్లేవ్

విశాఖపట్టణం : ప్రతిష్ఠాత్మక వైజాగ్ స్టీల్‌ప్లాంట్ ఉద్యోగులు.. పండగ పూట కూడా పస్తులే ఉంటున్నారు. ఐదు నెలలుగా స్టీల్‌ప్లాంట్ ఉద్యోగులకు జీతాలు ఇవ్వటం లేదు. దీంతో ఉద్యోగులు ఆందోళన బాట పట్టారు. జీతాలు లేకపోతే పండగ ఎలా చేసుకోవాలంటూ.. కార్మికులు ప్రశ్నిస్తున్నారు.వైజాగ్ స్టీల్‌ప్లాంట్‌లో 9,460 మంది శాశ్వత అధికారులు, ఉద్యోగులు, 12 వేల మంది కాంట్రాక్ట్ ఉద్యోగుల? ఉన్నారు. వీరికి గత కొన్ని నెలలుగా జీతాలు ఇవ్వటం లేదు. సెప్టెంబర్‌లో 50 శాతం, అక్టోబర్ 25 శాతం, నవంబర్‌లో 25 శాతం, డిసెంబర్‌లో 35 శాతం మాత్రమే ఇచ్చారు. కాంట్రాక్ట్ ఉద్యోగులకు నాలుగైదు నెలల నుంచి పూర్తిస్థాయి జీతాలు ఇవ్వటం లేదు. హెఆర్‌ఏ, ఎల్‌టీసీ, ఎల్ఎల్‌టీసీ, దసరా, దీపావళి బోనస్‌ను పూర్తిగా ఆపేశారు. వేతన సవరణ జరగలేదు.కార్మికులను సాగనంపేందుకు యాజమాన్యం కుట్రకు తెరతీసింది. కార్మికులను సాగనంపేందుకు సిద్ధమైంది. వీఆర్ఎస్ పథకం అమలుకు ఆర్ఐఎన్ఎల్ నోటిఫికేషన్ ఇచ్చింది. ఆ నోటిఫికేషన్‌లో 45 ఏళ్ల వయసు, 15 ఏళ్ల సర్వీస్ పూర్తి అయిన వారు వీఆర్ఎస్ దరఖాస్తు చేసుకోవాలని స్పష్టం చేసింది. తద్వారా 2025 మార్చిలోపు వెయ్యి మందిని బయటకు పంపేందుకు యాజమాన్యం సిద్ధమైంది. గత ఐదేళ్ల నుంచి ప్రతి ఏడాది 1000 నుంచి 1,100 మంది ఉద్యోగులు రిటైర్ అవుతున్నారు. వారిస్థానంలో నియామకాలు జరగటం లేదని సీఐటీయూ నేత కేఎం శ్రీనివాస్ వివరించారు. జీతాల కోత విధింపు, ఉద్యోగులకు జీతాల కోత వంటి చర్యలతో కుట్రలు పన్నుతున్నారని విమర్శించారు.మరోవైపు బలవంతగా వీఆర్ఎస్‌కు పంపిస్తున్నారు. ఇప్పటికి ఐదు నెలలుగా జీతాలు ఇవ్వకపోవడంతో ఉద్యోగులు ఆందోళన బాట పట్టారు. పెండింగ్ జీతాలు చెల్లించాలని విశాఖ ఉక్కు కార్మికులు అర్ధనగ్న ప్రదర్శన చేపట్టారు. జీతాలు లేకపోతే పండగ ఎలా చేసుకోవాలంటూ కార్మికులు ప్రశ్నిస్తున్నారు. ఈ దౌర్భాగ్య పరిస్థితికి కేంద్రంలోని ఎన్‌డీఏ, రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వాలే కారణమని ఆరోపిస్తున్నారు.కేంద్ర ప్రభుత్వం విశాఖపట్నం స్టీల్‌ప్లాంట్ (రాష్ట్రీయ ఇస్పాత్ నిగమ్ లిమిటెడ్–ఆర్ఐఎన్ఎల్)ను ప్రైవేటీకరణ చేసేందుకు మొగ్గు చూపుతోంది. ఇప్పటికే కేంద్ర మంత్రి వర్గం ఆమోదం తెలపడంతో చర్యలకు పూనుకుంటుంది. అందులో భాగంగానే స్టీల్‌ప్లాంట్‌లోని ఒక్కో భాగాన్ని ప్రైవేటీకరణ చేసేందుకు సిద్ధపడింది. వైజాగ్ స్టీల్‌ప్లాంట్‌లోని వంద శాతం పెట్టుబడుల ఉపసంహరణకు సంబంధించి ప్రకటన వెలువడిన తరువాత ఒక్కొక్క చర్యలు చేపట్టిందిఇప్పటికే దాదాపు 2,000 మంది ఉద్యోగులను ఛత్తీస్‌గఢ్‌లోని నాగర్‌నర్ స్టీల్‌ప్లాంట్‌కు పంపడానికి సిద్ధపడింది. అలాగే 4,200 మంది స్టీల్‌ప్లాంట్ కాంట్రాక్ట్ వర్కర్స్‌ను తొలగించేందుకు వారికి ఎంట్రీ, ఎగ్జిట్ పాస్‌లను ఇవ్వకుండా కుట్రలు చేసింది. కార్మికులు పోరాటంతో యాజమాన్యం వెనక్కి తగ్గింది. అలాగే బ్లాస్ ఫర్నేస్‌ను నిలిపివేసింది. ఆక్సిజన్ ప్లాంట్‌ను నిలిపివేసింది. మళ్లీ కార్మికుల ఆందోళనతో వెనక్కి తగ్గింది. ఇలాంటి కుట్రలతో వైజాగ్ స్టీల్‌ప్లాంట్ ఉత్పత్తిపై ప్రభావం చూపే విధంగా యాజమాన్యం, కేంద్ర ప్రభుత్వం చర్యలకు పూనుకున్నాయి.తాజాగా స్టీల్‌ప్లాంట్‌కు చెందిన ఒక యూనిట్‌ను ప్రైవేట్ పరం చేసేందుకు రంగం సిద్ధం అయ్యింది.

స్టీల్‌ప్లాంట్‌కు చెందిన ఫైర్ స్టేషన్ నడిపే బాధ్యతను ప్రైవేట్ సంస్థలకు అప్పగించేందుకు నిర్ణయం తీసుకున్నారు. ఇందుకు సంబందించి వైజాగ్ స్టీల్ యాజమాన్యం ఎక్స్‌ప్రెషన్ ఆఫ్ ఇంట్రస్ట్ (ఈవోఐ)కు దరఖాస్తులు ఆహ్వానించింది. స్టీల్‌ప్లాంట్‌కు చెందిన ఆర్ఎంహెచ్‌పీ, సింటర్ ప్లాంట్, కోక్ ఓవెన్స్, స్టీల్‌మెల్ట్ షాప్, బ్లాస్ట్‌ఫర్నేస్, రోలింగ్ మిల్స్, ఎయిర్ సెపరేషన్ ప్లాంట్, సీఆర్ఎంపీ, థర్మల్ పవర్ ప్లాంట్, ఎల్‌పీజీ స్టోరేజ్ ట్యాంక్‌లు, వాటర్ మేనేజ్‌మెంట్ డిపార్ట్‌మెంట్, గ్యాస్ హోల్డర్లు, ఎనర్జీ మేనేజ్‌మెంట్ డిపార్ట్‌మెంట్, స్టీల్‌ప్లాంట్‌లోని ఎలక్ట్రికల్ డిస్ట్రిబ్యూషన్ నెట్‌వర్క్ తదితర కీలకమైన విభాగాల్లో ఫైర్ స్టేషన్ సేవలు అందిస్తుంది.వైజాగ్ స్టీల్‌ప్లాంట్‌ను ప్రైవేటీకరణ కానివ్వబోమని ముఖ్యమంత్రి చంద్రబాబు ఎన్నికల ప్రచారంలో వాగ్దానం చేశారు. కానీ ఇప్పుడు ఒక్కొక్కటి ప్రైవేట్ పరం అవుతుంటే కనీసం స్పందించడం లేదు. మరోవైపు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కూడా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. కానీ ఆయన కూడా మౌనం దాల్చడంపై స్టీల్‌ప్లాంట్ కార్మికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. స్థానిక ఎంపీ భరత్ స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణపై స్పందించడం లేదు. అలాగే ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఆన్‌లైన్‌లో ఫిర్యాదులు కోరిన రామ్మోహన్ నాయుడు, కేంద్ర మంత్రి అయిన తరువాత.. స్టీల్‌ప్లాంట్ గురించి కనీసం పట్టించుకోవడం లేదని కార్మికులు విమర్శిస్తున్నారు.

# చిరంజీవిపై కమలం గురి

విజయవాడ : మెగాస్టార్ చిరంజీవి ప్రజారాజ్యంపార్టీని కాంగ్రెస్ లో విలీనం చేసిన తర్వాత ఆ పార్టీ నాయకుడిగా మారారు. కానీ చివరికి రాజకీయాలపై అసంతృప్తితో వైదొలిగారు . తన రాజ్యసభ సభ్యత్వం ఇంకా రెండేళ్లు ఉన్నప్పటికీ ఆయన సభాసమావేశాలకు కూడా హాజరు కాలేదు. తాను ప్రత్యక్ష రాజకీయాలకు దూరమని ప్రకటించారు. సోదరుడు పవన్ కల్యాణ్‌కు మద్దతు పలికారు.అయితే చిరంజీవిపై బీజేపీ ప్రత్యేకమైన ఆసక్తిని చూపిస్తోంది. ప్రత్యేక ప్రాధాన్యత ను ఇచ్చి ఆయనను రాజకీయాల్లోకి తెచ్చే ప్రయత్నాలు చేస్తోంది.గతంలో పలు మార్లు ప్రధాని మోదీ పాల్గొనే పర్యటనల్లో ఆయనకు అవకాశం కల్పించారు. అదే సమయంలో కేంద్ర మంత్రి అనురాగ్ ఠాకూర్ .. చిరంజీవితో ప్రత్యేక అనుబంధం కొనసాగిస్తున్నారు. గోవాలో ఓ సారి అవార్డు ప్రకటన సందర్భంగా.. మళ్లీ రాజకీయాల్లోకి వస్తారా అని అనురాగ్ ఠాకూర్ అడిగారు కూడా . అయితే చిరంజీవి మాత్రం నిర్మోహమాటంగా... తాను మళ్లీ ప్రత్యక్షరాజకీయాల్లోకి వచ్చేది లేదని స్పష్టం చేశారు. మధ్యలో వైసీపీ కూడా కూడా ఆయనకు రాజ్యసభ సీటు ఆఫర్ చేసిందని ప్రచారం జరిగింది.దాన్ని చిరంజీవి కూడా ఖండించారు. తాను ప్రత్యక్ష రాజకీయాల్లోకి రానని చెప్పారు. అయినా బీజేపీ మాత్రం ఆయనను ఆకర్షించడానికి అదే ప్రయత్నాలు చేస్తోంది. తాజాగా కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఢిల్లీ నివాసంలో జరిగిన సంక్రాంతి సంబరాలకు.. చిరంజీవిని అతిథిగా ఆహ్వానించారు. ప్రత్యేకంగా ఆయననే ఆహ్వానించడం వెనుక ప్రత్యేకమైన సమీకరణాలు లేవని అనుకోలేమని రాజకీయవర్గాలు చెబుతున్నాయి. ఎందుకంటే బీజేపీ ఎం చేసినా పూర్తి స్థాయిలో రాజకీయ కోణంలోనే చేస్తుంది.ఇటీవల చిరంజీవికి రాష్ట్రపతి కోటాలో రాజ్యసభ సీటు వస్తుందన్న ప్రచారం జరిగింది. రాష్ట్రపతి కోటాలో ఆయనకు రాజ్యసభ సీటు ఇవ్వడానికి.. రాజకీయ పార్టీల్లో చేరాల్సిన అవసరం లేదు. బీజేపీలో చేరాల్సిన అవసరం లేదు. రాష్ట్రపతి వివిధ రంగాల్లోని నిపుణులను రాజ్యసభకు నామినేట్ చేసే కోటా అది. అయితే కేంద్రం సిఫారసు మేరకే నామినేట్ చేస్తారు. గతంలో కాంగ్రెస్ తరపున రాజ్యసభకు ఎన్నికైనప్పటికీ చిరంజీవిపై బీజేపీ ప్రత్యేక అభిమానం చూపిస్తున్నందున కళాకారుని కోటాలో ఆయనకు చాన్స్ ఇవ్వొచ్చని చెబుతున్నారు. అయితే దీనికి చిరంజీవి అంగీకరిస్తారా లేదా అన్నది కూడా కీలకమే. రాష్ట్రపతి కోటాలో రాజ్యసభ తీసుకుంటే.. ప్రత్యక్ష రాజకీయాల్లో ఉన్నట్లుగా కాదు. బీజేపీకి అనుకూలంగా మాట్లాడాల్సిన పని లేదు.కానీ.. బీజేపీ సానుభూతిపరుడిగానే అందరూ చూస్తారు. పవన్ కల్యాణ్ ఇప్పటికే బీజేపీతో పొత్తులో ఉన్నందున అలా చూడటం పెద్ద విషయం కాదు. ఇప్పటికే ఆయనను బీజేపీకి దగ్గరగానే చాలా మంది భావిస్తున్నారు. అందుకే రాష్ట్రపతి కోటాలో బీజేపీ పదవి ఇస్తే తీసుకోవడంలో తప్పు లేదని ఎక్కువ మంది భావిస్తున్నారు.

# వైసీపీ గూటికి శైలజానాథ్

అనంతపురం : అనంతపురం జిల్లాలో సింగనమల ఎస్సీ నియోజకవర్గానికి ఒక సెంటిమెంట్ ఉంది. ఇక్కడ ఎవరు గెలిస్తే ఆ పార్టీ అధికారంలోకి వస్తుందని సెంటిమెంట్. గత 30 సంవత్సరాలుగా అదే సెంటిమెంట్ వర్క్ అవుట్ అవుతూ వస్తోంది. కాంగ్రెస్ అధికారంలో ఉండగా శైలజనాథ్ కాంగ్రెస్ అభ్యర్థిగా ఇక్కడ నుంచి ప్రాతినిధ్యం వహించారు. తర్వాత టిడిపి నుంచి శమంతకమణి, ఆమె కుమార్తె యామిని బాల మంత్రులుగా , ఎంఎల్ఏలుగా ప్రాతినిధ్యం వహించారు. ఆ తర్వాత 2019లో వైసీపీ నుంచి జొన్నలగడ్డ పద్మావతి ఎమ్మెల్యేగా గెలిచిన 2024 ఎన్నికల్లో మాత్రం జొన్నలగడ్డ పద్మావతికి వైసిపి టికెట్ దక్కలేదు. తెలుగుదేశం పార్టీ నుంచి బండారు శ్రావణి 2024 ఎన్నికల్లో తొలిసారి ఎమ్మెల్యేగా గెలుపొందారు. వైసీపీ తరపున జొన్నలగడ్డ పద్మావతి స్థానంలో వీరంజానేయులు అనే టిప్పర్ డ్రైవర్‌నీ వైసిపి బరిలోకి దింపింది. దీంతో అక్కడ వైసిపి ఓటమి చవి చూసింది. ఓటమి అనంతరం సింగనమల అసెంబ్లీ సమన్వయకర్తగా వీరాంజనేయులు నియమించింది వైసీపీ అధిష్టానం. కానీ పైకి మాత్రమే వీరాంజనేయులు పేరు కానీ నియోజక వర్గంలో మాత్రం మాజీ ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి భర్త వైసీపీ నాయకుడు ఆలూరు సాంబశివ రెడ్డిదే హవా కొనసాగుతుందని వైసీపీ నేతలే బహిరంగంగా వ్యాఖ్యలు చేశారు.

ఇప్పుడు మరోసారి సెంటిమెంట్ సెగ్మెంట్‌లో మార్పులకు వైసిపి సిద్ధమౌతోంది అని పెద్ద ఎత్తున ప్రచారం సాగుతోంది. వైసిపి సింగనమల నియోజకవర్గం ఇన్చార్జిగా వీరాంజనేయులు కొనసాగుతున్నా ఆయనకు పెద్దగా ఎక్కడ సపోర్ట్ లేదు. దీంతో ఆయన ఉన్న లేనట్టే అని వైసిపి అధిష్టానం భావిస్తూండడంతో ఇక వేరే వ్యక్తి కోసం వెతుకులాట ప్రారంభించింది. ఇదిలా ఉంటే, శైలజానాథ్ వైసీపీలోకి వచ్చే అవకాశం ఉందని మరో ప్రచారం సాగుతోంది. ముఖ్యంగా అనంతపురం జిల్లా సింగనమలలో జరుగుతున్న మార్పులతో శైలజానాథ్ వైసీపీలోకి రానున్నారని టాక్ నడుసోతంది. దీనిపై చర్చలు జరుగుతున్నాయట. 2019లో పద్మావతి అదే స్థానంలో గెలిచింది. 2024లో పద్మావతిపై పోటీ చేసేందుకు బలమైన అభ్యర్థిని వెతుక్కోవాలని చంద్రబాబు భావించడంతో చాలా మంది శైలజానాథ్‌ను తలచుకున్నారు. శైలజానాథ్‌ను తమ పార్టీలో చేర్చుకుని ఎన్నికల్లో పోటీ చేసేలా పెద్ద ఎత్తున ప్రయత్నాలు జరిగాయి. దానికి బదులు చంద్రబాబు శ్రావణిని ఎంపిక చేశారు. వైసీపీ జొన్నలగడ్డ పద్మావతికి బదులు



వీరాంజనేయులు అనే టిప్పర్ ట్రక్ డ్రైవర్‌ను ఎంచుకుంది. కానీ ఎన్నికల్లో ఓడిపోయారు. ఇప్పుడు సింగనమలలో వైసీపీకి కొత్త నాయకుడు కావాలి కాబట్టి జగన్ మళ్లీ శైలజానాథ్‌ను పరిశీలిస్తున్నారు. రాజశేఖర్ రెడ్డి ప్రోత్సహించిన కారణంగానే సాకే శైలజానాథ్ రాజకీయాల్లోకి అడుగుపెట్టారు. తొలిసారిగా 2004లో ఎమ్మెల్యే పోటీ చేసి గెలిచారు. 2009లో మళ్లీ గెలుపొందారు. కిరణ్ కుమార్ రెడ్డి ప్రభుత్వంలో కూడా పని చేశారు. 2014లో శైలజానాథ్ తెలుగుదేశం పార్టీ నుంచి పోటీ చేస్తారని జోరుగా ప్రచారం సాగింది. కానీ అప్పటికే అక్కడ తెలుగుదేశం పార్టీలో మాజీ మంత్రి శమంతకమణి కూతురు యామిని బాలకు టికెట్ కేటాయించారు. దీంతో శైలజనాథ్ కొద్దిరోజులుగా సైలెంట్ అయ్యారు. మరోసారి ఎంపీగా ఉన్న జెసి దివాకర్ రెడ్డి ఒకరోజు శైలజనాథ్ ఇంటికి వెళ్లి తెలుగుదేశం పార్టీలోకి ఆహ్వానించినట్లు అప్పట్లో ప్రచారం సాగింది అయితే 2019 ఎన్నికల్లో తెలుగుదేశం నుంచి పోటీ చేస్తారని గట్టిగా వినపడింది. ఆ టైంలో కూడా శైలజనాథ్‌కు టికెట్ రాలేదు. ఆ స్థానంలో బండారు శ్రావణికి చంద్రబాబు టికెట్ కేటాయించారు. దీంతో శైలజనాథ్ కాంగ్రెస్ పార్టీలోనే కొనసాగుతూ ఉన్నారు. వైసీపీలో చేరికపై శైలజానాథ్ కూడా సానుకూలంగా ఉన్నట్టు తెలుస్తోంది. శైలజానాథ్ కుమారుడుకి మరో స్థానం అడుగుతున్నట్టు ప్రచారం. ఈ సారి నియోజకవర్గాలు పెంచే అవకాశం ఉండడంతో శైలజానాథ్ తన కుమారుడు రిత్విక్‌కి ఒకస్థానం అడుగుతున్నారు అని టాక్ వినపడుతుంది. అందుకు తగ్గట్టు శైలజానాథ్ కుమారుడు కూడా వివిధ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటున్నారు. దీంతో ఈసారి శైలజానాథ్ కుమారుడిని రాజకీయ రంగంలోకి దింపుతాడని కన్ఫర్మ్ అయినట్టు సమాచారం. చూడాలి మరి సెంటిమెంట్ సెగ్మెంట్‌లో ఎలాంటి రాజకీయ పరిణామాలు చోటు చేసుకుంటాయో.

# అప్పుడే ప్రారంభమైన నీటి కష్టాలు

శ్రీకాకుళం : మెళియాపుట్టి మండలంలోని పలు గ్రామాల్లో వేసవికి ముందే దాహం కేకలు వినిపిస్తున్నాయి. నిన్న మొన్నటి వరకు వర్షాలు కురవడంతో కాస్త ఫర్వాలేదనిపించినా సంక్రాంతికే తాగునీటి సమస్య ఏర్పడింది. తాగునీటి పథకాలు పనిచేయకపోవడంతోపాటు బోరు బావులు అడుగంటిపోవడంతో సమస్య తలెత్తింది. సంక్రాంతి పూట తాగునీటి ఇబ్బందులను గతంలో ఎప్పుడూ చూడలేదని ఆయా గ్రామాల ప్రజలు వాపోతున్నారు. మెళియాపుట్టి మండలంలోని మురికింటిభద్ర గ్రామంలోని ఓ వీధి ప్రజలు తాగునీరు కావాంటే సుమారు రెండు కిలోమీటర్లు నడుచుకొని వెళ్తే తప్ప దాహం తీరడంలేదు. అదికూడా పక్కనే ఉన్న పలాస మండలంలోని గోపి వల్లభాపురం గ్రామానికి చెందిన బోరు పంపు వద్దకు వెళ్ళి తెచ్చుకోవాల్సిన దుస్థితి ఏర్పడుతోంది. దీంతో ఆ గ్రామస్థులు తమ గ్రామంలో ఓ వైపు వీధికి నీరు పుష్కలంగాఉంది. ఇంటింటా నీరందిస్తామని పైపులు వేసినప్పటికీ ఫలితం శూన్యమని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. యేటా ఇదే తాగు నీటి సమస్య తలెత్తుతోందని అంటున్నారు. గతంలో వేసవిలో తాగునీటి సమస్య వస్తే ఇప్పుడు మాత్రం జనవరిలోనే ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పలుమార్లు ప్రజా ప్రతినిధులు, అధికారులు దృష్టికి తీసుకువెళ్ళామని అయినా ఫలితం లేదంటున్నారు. సంక్రాంతి టైంలో ఊరూరా బసవన్నలను తిప్పుకొని పొట్టనింపుకొనేవారమని, తమ ఇళ్ళ వద్ద వృద్ధులు మాత్రమే ఉన్నారని, దీంతో తమకు నీటి సమస్య తీవ్రతరంగా ఉందని వాపోతున్నారు. ఇది ఒక్క గ్రామానికి చెందిన సమస్యకాదు. మండలంలోని చాలా పల్లెల కథ. శాంపిల్‌గా ఒక గ్రామంలోని ప్రజలతో మాట్లాడితే అనేక విషయాలు పంచుకున్నారు. ఎన్నికల ముందు నాయకులు ఇచ్చే హామీలకు కొదవలేదు. ఇప్పుడు నీరు లేదని అడిగితే మోహం చాటేస్తున్నారని అంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చెప్పాడనికి చుట్టూ జలవనరులు ఉన్నప్పటికీ తాగడానికి మాత్రం చుక్క నీరుకు కరవు అవుతుందని వాపోతున్నారు. పక్క నుంచే వెళ్లే నీటిని స్టోరేజ్ చేసి వాడుకునేందుకు అవకాశం లేకుండా పోయింది ఏళ్లు దాటుతున్న ప్రాజెక్టులను పెండింగ్ ఉండిపోయని ఆవేదన చెందుతున్నారు. పెద్ద పండుగకు బంధువులు పిల్లలు అందరూ తాగునీటి సమస్య ఎదుర్కొన్నామని అంటున్నారు. బయట నుంచి మంచినీళ్లు కొనుక్కొని తీసుకొద్దాం అంటే ఒక 20 లీటర్ బాటిల్ 30 రూపాయలు ఉంది. అది కూడా తక్కువ మాత్రమే ఇస్తున్నారు. ఉదయాన్నే ఇంట్లో ఒక మనిషి మంచినీరు తెచ్చుకోవడానికి వెళ్లి వచ్చేసరికి మధ్యాహ్నం అవుతుంది. కూలి పనులు కూడా వెళ్లే పరిస్థితి కనిపించడం లేదు. మంచినీరు తెచ్చుకునేసరికి ఆ రోజు పోతుందని మహిళలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మళ్లీ పంచాయతీ ఎలక్షన్స్ రానే వస్తున్నాయి ఇప్పుడు మళ్లీ ఈసారి మన ప్రభుత్వం వచ్చింది కచ్చితంగా చేస్తారు మాటిస్తున్నాను అంటూ నాయకులు గ్రామాలు చుట్టూ తిరుగుతున్నారు.


వావ్!
వావ్! కేవలం కొన్ని వివరాలు
షేర్ చేస్తే ఒక కొత్త కార్‌ని
గెలుచుకునే అవకాశం.
ఆగు! అపరిచిత పాప్-అప్స్‌లో
ఎలాంటి వివరాలు నమోదు చేయవద్దు.
వాటిని స్కామర్లు మిస్ యూజ్ చేయవచ్చు!
ఆకర్షింపచేసే పాప్-అప్స్ పట్ల
అప్రమత్తంగా ఉండండి!
స్కామర్లు మీ వ్యక్తిగత వివరాలను దొంగిలించి
వాటిని మిస్ యూజ్ చేయవచ్చు.
ఆర్‌బీఐ
అంటుంది...
స్మార్ట్ అవ్వండి,
కూల్‌గా ఉండండి
మరిన్ని వివరాల కొరకు https://rbikehtahai.rbi.org.in/up సందర్శించండి
మీ అభిప్రాయం తెలుపుటకు rbikehtahai@rbi.org.inకి వ్రాయండి
జనహితానికై జారీ చేయునది
భారతీయ రిజర్వ్ బ్యాంక్
RESERVE BANK OF INDIA
www.rbi.org.in

## ప్రజలకు సమాచారం అందించడంలో

# పత్రికలు కీలక పాత్ర

- తెలియని విషయాలు తెలియజేయడంలో పత్రికలు ముందుంటాయి
- ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా పత్రికలు నిలవాలి
- ప్రజా కలం పత్రిక క్యాలెండర్ ను ఆవిష్కరించిన
- రంగారెడ్డి జిల్లా డిపిఆర్ఓ వెంకటేశం

మహేశ్వరం, జనవరి 17, (ప్రజా కలం)



ప్రజా కలం క్యాలెండర్ ఆవిష్కరించిన డిపిఆర్ఓ వెంకటేశం

ప్రజలకు సమాచారం అందించడంలో పత్రికలు కీలక పాత్ర పోషిస్తున్నాయని రంగారెడ్డి జిల్లా డిపిఆర్ఓ వెంకటేశం అన్నారు. శుక్రవారం నాడు రంగారెడ్డి జిల్లా డిపిఆర్ఓ కార్యాలయంలో డిపిఆర్ఓ వెంకటేశం ప్రజా కలం రిపోర్టర్ తడక నర్సింహా తో కలిసి ప్రజా కలం పత్రిక క్యాలండర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డిపిఆర్ఓ వెంకటేశం మాట్లాడుతూ ప్రజలకు తెలియని విషయాలు ఎప్పటికప్పుడు తెలియజేయడంలో పత్రికలు ముందు ఉంటాయని ఆయన అన్నారు. ప్రజా సమస్యలను పత్రికలు ప్రభుత్వానికి తెలియజేస్తూ ఆ సమస్యలను పరిష్కరించడంలో పత్రికలు కీలక పాత్ర ఉంటుందన్నారు. ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా పత్రికలు పనిచేస్తూ ప్రజా సమస్యలు పరిష్కరించడంలో పత్రికలు పని చేయాలన్నారు. ఎప్పటికప్పుడు సమాచారం తెలియజేస్తూ ప్రజా కలం పత్రిక అందరికీ ఆదర్శంగా నిలవాలని డిపిఆర్ఓ అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా కలం పత్రిక రిపోర్టర్ తడక నర్సింహా,డిపిఆర్ఓ సురేష్,చందు, తదితరులు పాల్గొన్నారు.

# జనవరి 28 న మహేశ్వరం మందకృష్ణ మాదిగ రాక



- వెయ్యి గొంతులు లక్ష డప్పుల ప్రదర్శనాను ది విజయవంతం చేయండి
- మహేశ్వరం మండల ఇంచార్జి బక్కనీ రవి మాదిగ
- మహేశ్వరం మండల అధ్యక్షులు ఎర్ర గణేష్ మాదిగ

మహేశ్వరం, జనవరి 17, (ప్రజా కలం)

వెయ్యి గొంతులు లక్ష డప్పుల ప్రదర్శనాను విజయవంతం చేయాలని మహేశ్వరం మండల ఇంచార్జి బక్కనీ రవి మాదిగ మహేశ్వరం మండల అధ్యక్షులు ఎర్ర గణేష్ మాదిగ అన్నారు.మంద కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు జనవరి 28న మహేశ్వరం లో జరిగే వేల గొంతులు లక్షల డప్పులు మహా ప్రదర్శనను కార్యక్రమాన్ని విజయవంతం చేయడం కోసం ఈరోజు మహేశ్వరం నియోజకవర్గ కేంద్రం లో మహేశ్వరం మండల్ ఇన్చార్జి బక్కనీ రవి మాదిగ , మహేశ్వరం మండల అధ్యక్షులు ఎర్ర గణేష్ మాదిగ ఆధ్వర్యంలో నిర్వహించిన మాదిగల ప్రజా ప్రతినిధుల సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మార్పీఎస్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు పెంట నోళ్ల నరసింహ మాదిగ , ఎమ్మెస్పి రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు రావుగళ్ళ బాబు మాదిగ, ఎమ్మెస్పి రంగారెడ్డి జిల్లా కోఆర్డినేటర్లు మద్దిలేటి మాదిగ, గట్ట గల్ల ప్రశాంత్ మాదిగ మరియు నాయకులు హాజరై మాదిగ ప్రజాప్రతినిధులు హనుమ గళ్ళ చంద్రన్న, మాజీ ఎంపిటిసి,యాచారం జంగయ్య మాజీ జడ్పిటిసి ,ఒత్తుల రఘుపతి సీనియర్ నాయకులు, స్వర్ణ గంటి నందం మాజీ సర్పంచ్, దుబ్బచెర్ల మాజీసర్పంచ్ సత్యం, రావిరాల మాజీ సర్పంచ్ సురేష్ , నందిపల్లి మాజీ సర్పంచ్, వెంకటయ్య తుమ్మలూరు మాజీ ఎంపీటీసీ, మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ సాధన కోసం 30 ఏళ్లు మడమ తిప్పకుండా మాదిగ జాతి రాజి లేని పోరాటం చేసిందన్నారు. ఈ పోరాట ఫలితంగా వర్గీకరణ ప్రక్రియ తుది దశకు చేరిన సందర్భంలో అమలులోకి తీసుకువచ్చేల చేసి అంతిమ ఘట్టాన్ని పూర్తి చేయాల్సిన బాధ్యత మాదిగ ప్రజా ప్రతినిధులు తీసుకోవాలని అన్నారు. పూర్తిస్థాయి సమయాన్ని ఈ కార్యక్రమానికి అందించాలని విజ్ఞప్తి చేస్తున్నాం అదేవిధంగాదేశమంతా ఎస్సీ వర్గీకరణ న్యాయమని మద్దతు తెలుపుతున్న మాల సామాజిక వర్గాల్లోని స్వార్థపరులు మాత్రం పట్టు విడవకుండా కుట్రలు కుతంత్రాలు చేస్తూ సామాజిక న్యాయాన్ని వ్యతిరేకిస్తున్నారని అన్నారు. ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక శక్తులకు ధన బలం, రాజకీయ బలం మీడియా బలం ఉందని అన్నారు. అందువల్లనే ఎస్సీ వర్గీకరణను అమల్లోకి తీసుకురాకుండా ప్రభుత్వానికి అడ్డు తగులుతున్నారని అన్నారు. ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక కుట్రలకు డప్పుతోనే దీటైన సమాధానం చెప్తామని అన్నారు. వేల గొంతులు లక్షల డప్పులతో వర్గీకరణ వ్యతిరేకులను ఓడించి తీరుతామని అన్నారు. జనవరి28న ప్రతి ఇంటి నుండి ప్రతి ఒక్కరు సంకకు డప్పును వేసుకొని దండోరా మోగిస్తూ మహేశ్వరం కు తరలిరావాలని పిలుపునిచ్చారు. వర్గీకరణ వ్యతిరేకుల గుండెల్లో దండోరా మోగించక తప్పదని హెచ్చరింస్తున్నం. 1000 డప్పులతో రంగారెడ్డి జిల్లా లోని ప్రతి గ్రామనికి గుడిసెకు ప్రజల్లోకి వెళ్తున్నామని తెలియజేస్తున్నాం అదేవిధంగా ఫిబ్రవరి 7న లక్షల డప్పులతో హైదరాబాద్ దిక్కులన్నీ పిక్కటిల్లెల రంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా ప్రతి పల్లె నుంచి భారీ ఎత్తున తరలిరావాలని విజ్ఞప్తి చేస్తున్నాం అన్నారు.ఈ కార్యక్రమంలో బుర్ర రవి మాదిగ,ఎర్ర కృష్ణ మాదిగ, జంగయ్య మాదిగ, శేఖర్ మాదిగ, నందిగామ నరసింహ మాదిగ, ప్రవీణ్ మాదిగ, కృష్ణ మాదిగ, సత్యం మాదిగ, దర్శన్ మాదిగ, జంగయ్య మాదిగ, మహేష్ మాదిగ, ఆగమయ్య మాదిగ, శంకరయ్య మాదిగ, నరసింహ మాదిగ, గణేష్ మాదిగ, అర్జున్ మాదిగ, యాదగిరి మాదిగ, స్వామి మాదిగ, మల్లేష్ మాదిగ, శివ మాదిగ, గొల్లూరు శ్రీశైలం మాదిగ, కొత్తగూడెం జగన్, యాచారం దశరథ మాదిగ, సురేష్ మాదిగ, తదితరులు పాల్గొన్నారు.



# డబల్ బెడ్ రూమ్ ఇండ్లను పంపిణీ చేయకపోతే పంపిణీ చేస్తాం

## సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహా



భూదాన్ పోచంపల్లి, జనవరి 17, (ప్రజా కలం)

భూదాన్ పోచంపల్లి పట్టణ కేంద్రంలో పూర్తయిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను 30 రోజుల్లో ఇండ్లు లేని పేదలకు పంపిణీ చేయకపోతే సిపిఎం ఆధ్వర్యంలో ఇండ్లు లేని పేదలను గుర్తించి పంపిణీ చేస్తామని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం సిపిఎం పట్టణ కార్యాలయంలో పోచంపల్లి పట్టణ కమిటీ సమావేశం జరుగగా ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా నర్సింహా పాల్గొని మాట్లాడుతూ ఆనాడు బిఆర్ఎస్ ప్రభుత్వం ఇల్లు లేని పేదలందరికీ డబుల్ బెడ్ రూమ్ ఇల్లు నిర్మాణం చేసి ఇస్తామని చెప్పి పది సంవత్సరాలు కాలంలో ఏల్లదీసి ఒక్కరికి కూడా ఒక్క ఇల్లు కూడా నిర్మాణం చేసి ఇవ్వలేదని, నిర్మాణం చేసిన ఇండ్లను కూడా పంపిణీ చేయలేదని అన్నారు. పోచంపల్లి పట్టణ పరిధిలో కొన్ని ఇళ్లను నిర్మాణం చేసి కూడా ఎందుకు పేదలకు పంపిణీ చేయలేదో అని అన్నారు. నూతనంగా అధికారం చేపట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇల్లు లేని పేదలందరికీ ఇళ్లు ఇస్తామని చెప్పి సంవత్సరం గడుస్తున్న నూతన ఇండ్లు ఇవ్వకపోగా గత ప్రభుత్వం పూర్తి చేసిన ఇండ్లను కూడా ఎందుకు పంపిణీ చేయడం లేదని ప్రశ్నించారు. గత ప్రభుత్వం మాదిరిగానే ఈ ప్రభుత్వం కూడా మాటలతో కాలమెల్లదిస్తున్నదని అన్నారు. పోచంపల్లి పట్టణంలోని డబల్ బెడ్ రూమ్ ఇండ్లు అరహాత కలిగిన వారికి కాకుండా కొంతమందికి డబ్బులు తీసుకుని ఇవ్వడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి చర్చ జరుగుతుందని అట్లకాకుండా ఇల్లు లేని నిజమైన పేదలకు ఈ 30 రోజులలో మౌలిక సమస్యలు కల్పించి పంపిణీ చేయాలని లేదంటే సిపిఎం ఆధ్వర్యంలో నిజమైన పేదలకు గుర్తించి ఇండ్లను పంపిణీ చేసా-మని నర్సింహా తెలియజేశారు. ఈ సమావేశానికి పట్టణ కమిటీ సభ్యులు వడ్డెపల్లి యాదగిరి అధ్యక్షత వహించగా ఇంకా ఈ సమావేశము పట్టణ కార్యదర్శి దుబ్బాక జగన్, పట్టణ కమిటీ సభ్యులు గూడూరు రామిరెడ్డి, బుగ్గ లక్ష్మయ్య, పోన్నమోని కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## భూ సేకరణకు రావిరాల రైతులు

# పూర్తి వ్యతిరేకత

- రావిరాల నుండి ఫోర్త్ సిటీ రోడ్డు కోసం మా భూములు ఇవ్వలేం
- ప్రభుత్వ విధివిధానాలను రైతులకు తెలియజేసిన అధికారులు
- రైతులకు పూర్తిగా నష్టపరిహారం చెల్లించి భూములను తీసుకోవాలి
- రైతుల అభిప్రాయాలను కలెక్టర్ కు తెలియజేస్తాం
- రావిరాల వార్డు ఆఫీసులో గ్రామ సభ నిర్వహించిన భూ సేకరణ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రాజు
- మహేశ్వరం ఎమ్మార్వో సైదులు



మహేశ్వరం, జనవరి 17, (ప్రజా కలం)



రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం తుక్కుగూడ మున్సిపల్ రావిరాల గ్రామంలో రావిరాల ఎగ్జిట్ నెంబర్ 13 నుండి ఫోర్త్ సిటీ ముచ్చర్ల వరకు వేస్తున్న రోడ్డు కోసం భూసేకరణలో భాగంగా భూమి కోల్పోతున్న రైతులతో రావిరాల గ్రామంలో వార్డు కార్యాలయంలో నిర్వహించిన గ్రామ సభ కార్యక్రమంలో భూ సేకరణ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రాజు,మహేశ్వరం ఎమ్మార్వో సైదులు పాల్గొన్నారు. ప్రభుత్వ విధివిధానాలను రైతులకు వివరించారు. భూమి కోల్పోతున్న రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తూ మాకు పూర్తిగా నష్టపరిహారం చెల్లించి న్యాయం చేసి భూమి తీసుకోవాలని లేని ఎడల బెదిరించి మా భూమి తీసుకుంటే భయపడేది లేదని రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజాభి-ప్రాయ సేకరణలో పలువురు ఆందోళన వ్యక్తం చేశారు. రావిరాల నుండి ఫోర్త్ సిటీ రోడ్డు కోసం తమ భూములను ఇచ్చే ప్రసక్తే లేదని ప్రభుత్వ భూ సేకరణకు రావిరాల రైతులు పూర్తిగా వ్యతిరేకంగా ఉన్నారని తెలిపారు. రైతుల తమ అభిప్రాయాలను స్వేచ్ఛగా తెలియజేయాలని వాటిని కలెక్టర్కు తెలియజేసి రైతుల సమస్యలను పరిష్కారానికి కృషి చేస్తామని అధికారులు అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు శివకుమార్ , యాదగిరి రెడ్డి గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

# వివిధ అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టిన మేయర్ పారిజాత



(ప్రజా కలం) బడంగ్ పేట :

మహేశ్వరం నియోజకవర్గం,బడంగ్ పేట్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలోని పలు డివిజన్లలో వివిధ అభివృద్ధి పనులకు శుక్రవారం స్థానిక మేయర్ చిగిరింత పారిజాత నర్సింహా రెడ్డి శ్రీకారం చుట్టారు. 15వ డివిజన్ సిపి ఎన్ ఆర్ గ్రీన్ సిటీ కాలని, సీత హోమ్స్ కాలనీలలో సిసి రోడ్డు నిర్మాణం పనులతో పాటు16 వ డివిజన్ బాలాపూర్ పాత గ్రామంలో కూడ సీసీ రోడ్డు నిర్మాణం పనులను డిప్యూటీ మేయర్ ఇబ్రహం శేఖర్ తో కలిసి ఆమె ప్రారంభించారు.అదేవిధంగా అల్మాస్ గూడలోని 24వ డివిజన్ జయశంకర్ కాలనిలో సిసి రోడ్డు నిర్మాణం పనులు,26వ డివిజన్ శ్రీశ్రీ హోమ్స్ కాలనిలో ఓపెన్ జిమ్ నిర్మాణం పనులను మేయర్ పారిజాత ప్రారంభించారు.అనంతరం కాలనీల్లో పర్యటించి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.రోడ్లు, డ్రైనేజీ సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తామని ఆమె కాలనీవాసులకు భరోసా ఇచ్చారు. కోట్ల రూపాయల నిధులతో బడంగ్ పేట కార్పొరేషన్ ను అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. నాణ్యమైన పనులతో త్వరతగతిన పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని మేయర్ పారిజాత అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ వంగేటి ప్రభాకర్ రెడ్డి,స్థానిక కార్పొరేటర్లు రామిడి కవిత, ఏనుగు రాంరెడ్డి,హైదరాబాద్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పన్నాల రాజేందర్ రెడ్డి,నాయకులు నవారు మల్లారెడ్డి, శ్రీనివాస్ గౌడ్, తిరుమల్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, వెంకటేష్ గౌడ్,ఎర్ర జైహింద్,తిరుమల్ కాలనీవాసులు, తదితరులు పాల్గొన్నారు

# ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇళ్ళు ఇస్తాం : - మల్ రెడ్డి రంగారెడ్డి

(ప్రజా కలం) ఇబ్రహీంపట్నం :

నియోజకవర్గంలో అర్హులైన ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇళ్ళు వచ్చేలా కృషి చేస్తానని ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి అన్నారు.రంగారెడ్డి జిల్లా, ఇబ్రహీంపట్నం మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో ఇందిరమ్మ మోడల్ ఇంటి నిర్మాణనికి ఆయన శుక్రవారం భూమి పూజ చేసి పనులను ప్రారంభించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో మొదటి విడతగా 3500 ఇళ్లను నిర్మించి ప్రతీ గ్రామంలో నిజమైన పేద వారిని గుర్తించి ఇల్లు ఇచ్చే భాద్యత తాను తీసుకుంటానని చెప్పారు.వచ్చే ఐదేళ్లలో నియోజకవర్గ వ్యాప్తంగా మె-ుత్తం 20 వేల ఇందిరమ్మ ఇళ్లను నిర్మించి పేదలకు అందించే బాధ్యత కాంగ్రెస్ పార్టీదని పేర్కొన్నారు.ఎన్నికల సమయంలో పార్టీ ఇచ్చిన ఆరు గ్యారంటీలను పూర్తి స్థాయిలోఅమలు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# RSS చీఫ్ మోహనభగవత్ పై దేశద్రోహం కేసు నమోదు చేయాలి

## తెలంగాణ NSUI నాయకుడు గొల్ల జాన్

ప్రజాకలం/ కుత్బుల్లాపూర్

సంక్రాంతి రోజు ఆర్ఎస్ఎస్ అధినేత మోహన్ భగవత్ దేశ స్వాతంత్ర్యంపై చేసిన వాక్యలను నిరసిస్తూ NSUI జాతీయ అధ్యక్షులు వరుణ్ చౌదరి పిలుపు మేరకు కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో NSUI ఆధ్వర్యంలో RSS చీఫ్ మోహన్ భగవత్ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈసందర్భంగా గొల్ల జాన్ మాట్లాడుతూ...ఆర్ఎస్ ఎస్, బీజేపీ నాయకత్వం వారు తరుచుగా రాజ్యాంగంపై,అంబేద్కర్ పై, ఇప్పుడు ఈ దేశ స్వాతంత్ర్యంపై వక్రీకరిస్తూ మాట్లాడటం వారికి ఈ దేశ స్వాతంత్ర్యంపై ఉన్న ద్వేషాన్ని నిరూపిస్తుందని హెచ్చరించారు. గతంలో జాతీయ పతకాన్ని ఎగురవెయ్యకుండా అవమానించారని, మళ్ళీ ఇప్పుడు తమ నిజస్వరూపాన్ని బయటపెడుతున్నారని దీని వెనుకాల పైకి హిందూ అనే పదాన్ని ఉపయోగించుకుంటున్నారే తప్ప వారి అసలు ఉద్దేశ్యం మను సిద్ధాంతాన్ని ఈ దేశంలో అమలు చెయ్యడేమేనని అన్నారు. బీజేపీ, ఆర్ఎస్ఎస్ గతంలో హిందూ అనే పదాన్ని వాడేదని నేడు సనాతన లేక మనుధర్మం అంటున్నారని అంటే వారికి హిందూ అనే పదం కూడా వాడరని ఎందుకంటే వారికి ఆ పదంపైన కూడా అభ్యంతమేమన్నారు. ఇది తెలియకుండా కింది వర్గాల వారైన బహుజనులు, దళితులు, అగ్రవర్ణాలైన రెడ్డి, కమ్మ, కాపు, వెలమ కులాల ప్రజలు కూడా వారికి మద్దతు పలుకుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నిజం తెలియడం కొద్ది రోజుల్లోనే తెలుసుకొని వారిని గద్దె దింపుతారన్నారు. స్వాతంత్ర్యం అంటే ఒక పరిపాలకులు పోయి మన పరిపాలకులు రావడమని మరి నేడు మోహన్ భగవత్ రాముడిని ప్రతిష్టించాకే స్వాతంత్ర్యం వచ్చిందని పలకడం స్వాతంత్ర్తం కోసం అమరులైన భగత్సింగ్, చంద్రశేఖర్, సుభాషచంద్ర బోస్, ఝాన్సీ లక్ష్మీబాయి, శివాజీ మహారాజ్ లాంటి లక్షలాది త్యాగాలను తక్కువ చెయ్యడేమేనన్నారు. ఆర్ఎస్ఎస్ స్వాతంత్ర్యం పూర్వమే ఆవిర్భావించినప్పటికీ వారు స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొనకుండా, బ్రిటిష్ వారు ఇచ్చే ఉద్యోగాలు తీసుకొని బ్రిటిష్ వారికి మద్దతు ఇచ్చిన చరిత్ర తప్ప వారికి



స్వాతంత్ర్య సమరయోధులు లేరని పూర్తి చేశారు. ఇది ప్రజలకు తెలిసి చైతన్యవంతులైతే తమ మనుగడకు ప్రమాదమని గ్రహించి చిత్పన్న బ్రాహ్మణులు చేస్తున్న కుట్ర కాబట్టి బ్రాహ్మణ కుట్రలను ప్రజలు తెలుసుకోవాలన్నారు. మరోసారి స్వాతంత్ర్యం పై వక్రీకరించి మాట్లాడకుండా చెయ్యాలంటే మోహన్ భగవత్ ను వెంటనే అరెస్టు చెయ్యాలన్నారు. హిందుత్వ ప్రమేయం లేకుండా గిరిజన సంఘాలు దేశ వ్యతిరేకులుగా మారతాయని భగవత్ చేసిన వాదన ఖండించారు. ఇటువంటి ప్రకటనలు భారతదేశం యొక్క బహువచన సమాజం యొక్క ఆకృతిపై దాడి చేస్తాయని తెలిపారు. మన దేశం యొక్క గొప్ప వైవిధ్యాన్ని తుడిచివేయడానికి RSS యొక్క ఎజెండాను ప్రేరేపిస్తాయని వివరించారు.

చరిత్ర సామాజిక ఐక్యత యొక్క ఈవక్రీకరణకు వ్యతిరేకంగా విద్యార్థులందరూ ఉద్యమించాలని NSUI తెలంగాణ పిలుపునిచ్చింది. ఈ విభజన కథనాలను తిరస్కరించడంలో మాతో చేరండి అని గొల్ల జాన్ పిలుపునిచ్చారు. ఆర్ ఎస్ ఎస్ అధినేత మోహన్ భగవత్ ను అరెస్ట్ చెయ్యాలి లేనియెడల దేశవ్యాప్తంగా ఉన్న బిజెపి ఆఫీసులను కేంద్ర మంత్రుల ఇళ్లను ముట్టడించి నిరసన కార్యక్రమం చేపట్టానికి NSUI సిద్ధంగా ఉందని హెచ్చరించారు.

# సెంట్రిక్ టెలికాం ఇనిషియేటివ్‌లను ఆవిష్కరణ

### సంచార్ సాథీ మొబైల్ యాప్ టెలికాం సేవలు

### 60శాతం గ్రామాలకు డిజిటల్ సేవలు: జ్యోతిరాధిత్య ఎం సింధియా




**కంటోన్మెంట్ జనవరి17 ప్రజాకలం ప్రతినిధి**

దేశవ్యాప్తంగా 60శాతం గ్రామాలకు డిజిటల్ సేవలు అందించేందుకు కేంద్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టుంది.రాబోయే రోజుల్లో ప్రతిగ్రామానికి 100 ఎంబీపీఎస్ స్పీడ్ తో కూడిన ఇంటర్ నెట్ ను అందిస్తామని కేంద్ర మంత్రి జ్యోతిరాదిత్య సింధియా వివరణ ఇచ్చారు. అందులో భాగాగం 2.0 సంచార్ సాథీ మొబైల్ యాప్ టెలికాం సేవలను ప్రారంభించారు. అందుకోసం రాబోయే రోజుల్లో సుమారు 8 లక్షల టవర్స్ ఏర్పటు చేస్తామని ఆయన పేర్కొన్నారు. ఈ సేవలు అందుబాటులోకి వస్తే ఇప్పిటవరకు 66 కోట్ల నుంచి 94 కోట్లకి పెరిగుతుందని స్పష్టం చేశారు.మరోవైపు భారత దేశంలో ప్రపంచవ్యాప్తంగా తెలికామ్,డిజిటల్ రంగాలో గ్లోబల్ లీడర్ గా ఎదిగిందని తెలిపారు.తాజాగా 531 మిలియన్ భారతీయులు ఎలక్ట్రానిక్ బ్యాంకింగ్ విధానంని వినియోగిస్తున్నారని,గత ఏడాదిలో సుమారు 172 బిలియన్ లావాదేవీలు జరిగాయి గుర్తు చేశారు.ఇది కేవలం నేషనల్ బ్రాడ్‌బ్యాండ్ మిషన్ తో సాధ్యమైంది.DBN నిధులతో 4G మొబైల్ సైట్‌లలో ఇంట్రా సర్కిల్ రోమింగ్ బహుళ టెలికాం సర్వీస్ ప్రొవైడర్‌లను ఒకే టవర్ నుండి సేవలను అందించడానికి అనుమతిస్తుంది, ఇది చందాదారులకు అతుకులు లేని సేవా అనుభవాన్ని అందిస్తుంది.

# మెదక్ జిల్లాను చార్మినార్ జోన్ లో కలపాలి

ప్రజా కలం ప్రతినిధి జనవరి 17 మెదక్ జిల్లాను చార్మినార్ జోన్ లో చెప్పాలని మెదక్ జిల్లా బిజెపి మహిళా మోర్చా నాయకురాలు మల్లిక అన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజన్న



సిరిసిల్ల జోన్ లో మెదక్ జిల్లా ఉండడంవల్ల ప్రభుత్వ ఉద్యోగులకు పదోన్నతులు కూడా రాలేకపోయాయని చార్మినార్ జోన్ లో పనిచేస్తున్న ఉద్యోగులకు పదోన్నతులు వచ్చాయని కొద్ది సంఖ్యలో పదోన్నతులు వచ్చిన పదనవృత్తులు పొందినవారు రాజన్న సిరిసిల్ల జిల్లాలోకి ఉద్యోగాల కొరకు వెళ్లవలసి వస్తుందని రిటైర్మెంట్ దగ్గర్లో ఉన్న ఉద్యోగులకు దూరం తమ విధుల కొరకు వెళ్లాలంటే ఇబ్బందిగా ఉందని ఉమ్మడి మెదక్ జిల్లా మంత్రి దామోదర్ రాజనర్సింహ స్పందించి మెదక్ జిల్లాను చార్మినార్ జోన్ లో కలపాలని కోరారు

# నిర్మాణం పూర్తయిన డబల్ బెడ్ రూమ్ ఇండ్లను 30 రోజుల్లో పంపిణీ చేయాలి

### సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నరసింహ

**భూదాన్ పోచంపల్లి :జనవరి 17,(ప్రజా కలం ప్రతినిధి)**

భూదాన్ పోచంపల్లి పట్టణ కేంద్రంలో పూర్తయిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను 30 రోజుల్లో ఇండ్లు లేని పేదలకు పంపిణీ చేయకపోతే సిపిఎం ఆధ్వర్యంలో ఇండ్లు లేని పేదలను




గుర్తించి పంపిణీ చేస్తామని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ ప్రభుత్వాన్ని హెచ్చరించినారు. శుక్రవారం సిపిఎం పట్టణ కార్యాలయంలో పోచంపల్లి పట్టణ కమిటీ సమావేశం జరుగగా ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా నర్సింహ పాల్గొని మాట్లాడుతూ ఆనాడు బిఆర్ఎస్ ప్రభుత్వం ఇల్లు లేని పేదలందరికీ డబుల్ బెడ్ రూమ్ ఇల్లు నిర్మాణం చేసి ఇస్తామని చెప్పి పది సంవత్సరాలు కాలంలో ఏల్లదీసి ఒక్కరికి కూడా ఒక్క ఇల్లు కూడా నిర్మాణం చేసి ఇవ్వలేదని, నిర్మాణం చేసిన ఇండ్లను కూడా పంపిణీ చేయలేదని అన్నారు. పోచంపల్లి పట్టణ పరిధిలో కొన్ని ఇళ్లను నిర్మాణం చేసి కూడా ఎందుకు పేదలకు పంపిణీ చేయలేదో అని అన్నారు. నూతనంగా అధికారం చేపట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇల్లు లేని పేదలందరికీ ఇళ్లు ఇస్తామని చెప్పి సంవత్సరం గడుస్తున్న నూతన ఇండ్లు ఇవ్వకపోగా గత ప్రభుత్వం పూర్తి చేసిన ఇండ్లను కూడా ఎందుకు పంపిణీ చేయడం లేదని ప్రశ్నించారు. గత ప్రభుత్వం మాదిరిగానే ఈ ప్రభుత్వం కూడా మాటలతో కాలమెల్లదిస్తున్నదని అన్నారు. పోచంపల్లి పట్టణంలోని డబల్ బెడ్ రూమ్ ఇండ్లు అరహాత కలిగిన వారికి కాకుండా కొంతమందికి డబ్బులు తీసుకుని ఇవ్వడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి చర్చ జరుగుతుందని అట్లకాకుండా ఇల్లు లేని నిజమైన పేదలకు ఈ 30 రోజులలో మౌలిక సమస్యలు కల్పించి పంపిణీ చేయాలని లేదంటే సిపిఎం ఆధ్వర్యంలో నిజమైన పేదలకు గుర్తించి ఇండ్లను పంపిణీ చేస్తామని నర్సింహ తెలియజేశారు. ఈ సమావేశానికి పట్టణ కమిటీ సభ్యులు వడ్డెపల్లి యాదగిరి అధ్యక్షత వహించగా ఇంకా ఈ సమావేశము పట్టణ కార్యదర్శి దుబ్బాక జగన్, పట్టణ కమిటీ సభ్యులు గూడూరు రామిరెడ్డి, బుగ్గ లక్ష్మయ్య, పోన్నమోని కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# డ్రోన్ సహాయంతో టి.బి లక్షణాలు ఉన్న వారి శాంపిల్స్ సేకరణ

అడ్డగూడూర్ /జనవరి 17(ప్రజాకలం ప్రతినిధి)

యాదాద్రి భువనగిరి జిల్లా అడ్డగూడూరు మండలం గట్టుసింగారం గ్రామంలో శుక్రవారం రోజు టీబీ లక్షణాలు వున్నా వారి నుండి శాంపిల్స్ తీసి రామన్నపేట ఏరియా ఆసుపత్రికి పంపి అక్కడినుండి బీబీనగర్ ఎయిమ్స్ ఆస్పత్రికి తరలింపు.ఈ సందర్భంగా అడ్డగూడూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ భరత్ కుమార్ మాట్లాడుతూ..ఈ డ్రోన్ వల్ల




ప్రతి ఒక్క మారుమూల గ్రామాలకు వెళ్లి అక్కడున్నటువంటి టీ బి లక్షణాలు కలిగిన వారి నుంచి శాంపిల్స్ తీసి త్వరగా ఆస్పత్రులకు పంపించడం వల్ల వారి యొక్క లక్షణాలు ఉన్నట్లయితే పేదవారికి మెరుగైన వైద్యం అందించడంతో పాటు తక్కువ సమయంలో టీబీ లక్షణాలున్న వారికి మెడిసిన్ అందించడం ఈ డ్రోన్ చాలా ఉపయోగపడుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో పబ్లిక్ హెల్త్ నర్స్ శారదా. సూపర్వైజర్ సరోజన.ఎం ఎల్ హెచ్ పి మౌనిక. ఏఎన్ఎం విజయ. ఎయిమ్స్ సిబ్బంది. ఎస్ విద్యాసాగర్. నందాకిశోర్.డ్రోన్ పైలెట్స్.ఆశ కరకర్తలు దుర్గమ్మ. మదనమ్మ. ఎస్టిఎల్ఎస్ జానకి తదితరులు పాల్గొన్నారు.

# సాగు చేయని భూములను రైతు భరోసా నుండి తొలగించండి

## -జిల్లా అడిషనల్ కలెక్టర్ ప్రతిమ సింగ్

**ఇబ్రహీంపట్నం, జనవరి 17, (ప్రజాకలం)**

రైతులు సాగు చేసుకుంటున్న ప్రతి ఎకరాకు రైతు భరోసా అందించనున్నట్లు జిల్లా అడిషనల్ కలెక్టర్ ప్రతిమ సింగ్ తెలిపారు. శుక్రవారం యాచారం మండల కేంద్రంలోని రైతు వేదికను ఏడి సుజాత, ఆర్డీవో అనంతరెడ్డితో కలిసి సందర్శించి భూ రికార్డులను పరిశీలించారు. సాగు చేయని భూముల వివరాలను రైతు భరోసా నుంచి తొలగించాలని అధికారులను ఆదేశించారు. గ్రామాల్లో టీములుగా విడిపోయి ఒకే సర్వే నెంబర్లో ఉన్న బై నెంబర్లు గుర్తిస్తూ పకడ్బందీగా సర్వే చేపట్టాలని సూచించారు. రాళ్లు, రప్పలు, గుట్టలు చెట్లు, రైస్ మిల్, పెట్రోల్ బంకులు, ఇతర పరిశ్రమలు, లేఅవుట్ ఉన్న భూములు, రోడ్ల భూములు, భవనాలు నిర్మించుకున్న భూముల వివరాలను రైతు భరోసా నుంచి తొలగించాలని అన్నారు. 21, 23వ తేదీలలో గ్రామసభలు నిర్వహించి సాగుకు యోగ్యం కానీ భూముల వివరాలు చదివి వినిపించి వెబ్ సైట్లో పొందుపరచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో అయ్యప్ప,



ఏవో రవినాథ్, ఆర్ఐలు, రామకృష్ణ, మురళీకృష్ణ, ఏఈవోలు, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఆత్మీయ భరోసాను ఉపాధి హామీకి లింక్ చేయొద్దు

**ఇబ్రహీంపట్నం, జనవరి 17, (ప్రజాకలం)**

ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పేరిట భూమిలేని పేదవారికి ఇస్తామన్న రూ.12వేలు



ఉపాధి హామీ పనికి లింక్ చేయడాన్ని ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోవాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు అంజయ్య ప్రభుత్వానికి డిమాండ్ చేశారు.

శుక్రవారం యాచారం మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ... ఎలాంటి షరతులు లేకుండా భూమిలేని పేదవారికి పథకం వర్తింపజేయాలన్నారు. ప్రభుత్వం ప్రవేశ పెట్టిన 6 గ్యారంటీలను పక్కాగా అమలు చేసేందుకు ప్రభుత్వం కృషి చేయాలన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలను అమలు చేయాలని కోరారు.

# ఎంపీ రఘునందన్ రావును కలిసిన చెప్యాల వెంకట్ రెడ్డి

గజ్వేల్:17 జనవరి 2025 ( ప్రజా కలం ప్రతినిధి)

గజ్వేల్ కి చెందిన బీజేపీ సీనియర్ నాయకుడు సిద్దిపేట జిల్లా బీజేపీ కౌన్సిల్ సభ్యుడు చెప్యాల వెంకట్ రెడ్డి శుక్రవారం



హైదారాబాద్ లో ఎంపీ రఘునందన్ రావును మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా చెప్యాల వెంకటరెడ్డి మాట్లాడుతూ ఎంపీ రఘునందన్ రావు ను మర్యాదపూర్వకంగా కలవడం జరిగిందని, బిజెపి పార్టీ బలోపేతం కోసం కృషి చేయాలని తెలిపారని, మమ్మల్ని ఆత్మీయంగా పలకరించారని ఆనందం వ్యక్తం చేస్తూ, బిజెపి పార్టీ బలోపేతం కోసం నా శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ సిద్దిపేట జిల్లా ఉపాధ్యక్షుడు కుడిక్యాల రాములు, బీజేపీ సీనియర్ నాయకుడు భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# సీఎం వాలీబాల్ కప్ టోర్నమెంట్ వాల్ పోస్టర్ ఆవిష్కరణ

కూకట్ పల్లి, జనవరి 17, ప్రజా కలం ప్రతినిధి:

కే పీ హెచ్ బి కల్చరల్ వెల్ఫేర్ మరియు స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన తెలంగాణ సీఎం వాలీబాల్ కప్ టోర్నమెంట్ వాల్ పోస్టర్ ని రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు బి సంజీవరావు, మేకల మైకల్, కొండల్ రెడ్డి, డివిజన్ ప్రెసిడెంట్ తమ్మినేని ప్రవీణ్ కుమార్, వర్కింగ్ ప్రెసిడెంట్ అరవింద్ రెడ్డి, రేష్మ, నజీర్ బాయ్, కుమ్ము బాబూ, రాజు ముదిరాజ్, శ్రీధర్ చారి, గిరి నాయుడు, తదితరులు పాల్గొన్నారు.





## చిత్తారమ్మ జాతర ఉత్సవాల్లో ప్రతిష్ట భద్రత కల్పిస్తాం:డిసిపి సురేష్ కుమార్

ప్రజాకలం/కుత్బుల్లాపూర్

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని గాజులరామారంలో ఈ నెల 19వ తేదీ నుండి జరగబోయే శ్రీ శ్రీ చిత్తారమ్మ దేవి జాతర వేడుకల సందర్భంగా శాంతి భద్రతల పట్ల మరియు గుడికి వచ్చే భక్తులకు ట్రాఫిక్ అంతరాయం లేకుండా ఏర్పాట్లు చేయాలని ఆలయ కమిటీ సభ్యులు మరియు అడ్వైసర్లు కలసి డీసీపీ పి సురేష్ కుమార్ పోలీస్ సిబ్బందికి సూచించారు. ఈసందర్భంగా డిసిపి మాట్లాడుతూ... చిత్తారమ్మ జాతర ఉత్సవాల్లో గట్టి పోలీస్ బంద్ బస్తు ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. దొంగల పట్ల జాగ్రత్తగా ఉండాలని భక్తులకు సూచించారు. ఎక్కడికి అక్కడే మఫ్టీలో పోలీసులు ఉంటారని ఆలయ కమిటీ సభ్యులకు భరోసానిచ్చారు. ఈసమావేశంలో కూన శ్రీనివాస్ గౌడ్, ఆలయ కమిటీ చైర్మన్ అంతయ్య గౌడ్, ఆలయ కమిటీ సభ్యులు, అడ్వైసర్లు పాల్గొన్నారు.

## నెంబర్ ప్లేట్ లేని వాహనాలు రచ్చ చేస్తుంటే పట్టించుకోని పోలీసులు

ప్రజాకలం ప్రతినిధి మెదక్ జనవరి 17 :



మెదక్ జిల్లా పలు ప్రాంతాల్లో నెంబర్ ప్లేట్ లేని వాహనాలు రోడ్లపై నిర్లక్ష్యంగా తిరుగుతున్నాయి. టేకుమల్, అల్లాదుర్గం, పెద్ద శంకరంపేట్, రేగోడు, నర్సాపూర్, కౌడిపల్లి తదితర మండలాల్లో రెండు చక్రాల వాహనాలు, కార్లు నెంబర్ ప్లేట్స్ లేకుండా స్వేచ్ఛగా ప్రయాణిస్తున్నాయి. అయితే, ఈ విషయంలో పోలీసులు స్పందించడం లేదు. రవాణా శాఖ అధికారులు తనిఖీలు నిర్వహించకపోవడంతో ఈ సమస్య మరింత పెరుగుతోంది. పెద్ద శంకరంపేట్ ప్రాంతంలో అయితే నెంబర్ ప్లేట్ లేని వాహనాలు సాధారణంగా కనిపిస్తున్నాయి. ఈ వాహనాలపై పోలీసులు ఏ చర్యలు తీసుకోవడం లేదు. కొందరు బుల్లెట్ వాహనదారులు సైలెన్సర్లు తీసివేసి రోడ్లపై పెద్ద శబ్దంతో తిరుగుతుండటంతో ప్రజలు తీవ్ర అసౌకర్యాన్ని ఎదుర్కొంటున్నారు. జిల్లా ఎస్పీ, రవాణా శాఖ అధికారులు వెంటనే స్పందించి నెంబర్ ప్లేట్ లేని వాహనదారులపై చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. రోడ్లపై అశాంతి సృష్టించే వాహనాలను నిలువరించకపోతే, ప్రజా భద్రతకు ముప్పు తలెత్తే ప్రమాదం ఉందని స్థానికులు హెచ్చరిస్తున్నారు.



## నిర్వాసితులకు ఎలాంటి అన్యాయం జరగనివ్వకుండా చూస్తాం

### - ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి

మల్కాజిగిరి,జనవరి 17(ప్రజా కలం ప్రతినిధి)

ప్రజల ఆస్తి నష్టపరచడానికి ఆర్ యు బి నిర్మాణం కాదు ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి అర్ యు బి అని నిర్మాణంలో నిర్వాసితులకు ఎలాంటి అన్యాయం జరగనివ్వకుండా చూస్తామని మల్కాజిగిరి శాసనసభ్యుడు మర్రి రాజశేఖర్ రెడ్డి వెల్లడించారు. శుక్రవారం ఆయన గౌతమ్ నగర్ ఆర్ యు బి నిర్మిత ప్రదేశాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా అక్కడ స్థానికులు తాము ఎదుర్కొంటున్న ఇబ్బందులను స్వయంగా శాసనసభ్యులకు వివరించారు. అయితే ఈ ఆర్ యు బి నిర్మాణం వల్ల తమ ఇల్లు కోల్పోవాల్సి వస్తుందని వారు ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా నిర్వాసితులకు ఎలాంటి అన్యాయం జరగకుండా ఆర్ యు బి నిర్మాణానికి స్థల సేకరణ జరుపుతామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఇన్నాళ్లు కష్టపడి నిర్మించుకున్న ఇళ్లను కూల్చివేసేందుకు తాము రాలేదని ప్రజల ట్రాఫిక్ సమస్యను తీర్చడానికి తాము ఆర్ యు బి నిర్మాణానికి పూనుకున్నామని స్పష్టం చేశారు. ఈ నిర్మాణం కోసం రైల్వే ఎలక్ట్రిసిటీ మున్సిపాలిటీ తదితర శాఖలకు సంబంధించిన అధికారులతో ఎన్నో సమీక్ష సమావేశాలు నిర్వహించి ఇప్పటికీ ఒక కొలిక్కి తీసుకు రాగలిగామని ఆయన వివరించారు. ఎమ్మెల్యేతో పాటు అన్ని శాఖలకు సంబంధించిన అధికారులు గౌతమ్ నగర్ కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్ రైల్వే ఇంజనీరింగ్ అధికారులు మరియు ఎలక్ట్రిసిటీ అధికారులు ప్రాజెక్టు అధికారులు జలమండలి మున్సిపల్ జిహెచ్ఎంసి అధికారులు పాల్గొన్నారు.



# ట్రాఫిక్ పోలీసు స్టేషన్ లో వార్షిక తనిఖీలు

## రికార్డులు తనిఖీలు చేసిన డీసీపీ రాహుల్ హెగ్డే

## ట్రాఫిక్ నియమాలు ఆచరించాలి, పాటించాలి:ఏసీపీ శంకర్ రాజు,






**కంటోన్మెటంట్ జనవరి17 ప్రజాకలంప్రతినిధి** రాహుల్ హెగ్డే బి కె ఐ పి ఎస్ డి సి పి ట్రాఫిక్ నార్త్ హైదరాబాద్, శంకర్ రాజు అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ నార్త్ జోన్ యుక్తం గా ట్రాఫిక్ పోలీసు స్టేషన్ తిరుమల గిరి కి వచ్చి వార్షిక తనికి నిర్వహిం చారు. పోలీసు స్టేషన్ లో వినియోగిస్తున్నఅన్ని రికార్డ్స్ ను తనిఖీ చేశారు. ఎప్పటికప్పుడు సజావుగా నిర్వహిస్తున్నారని సంతృప్తిని వ్యక్తం చేశారు. పోలీసు స్టేషన్ పరిసరాలను సైతం తనిఖీ చేసినతర్వాత భాగున్నాయని అభినందనలు తెలిపారు. సిబ్బందితో మాట్లాడి వారి సమస్యలు అడిగి తెలుసుకుని వాటిని పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చారు. ట్రాఫిక్ పోలీస్ సిబ్బంది విధుల నిర్వహనలో పాటించాల్సిన నియమాలు వివరించినారు. వాహనారులకి ఇబ్బంధిలేకుండ ట్రాఫిక్ సాఫీగా వెళ్ళేలా విధులు నిర్వహించాలని, జంక్షన్ వద్ద రొడ్డుదాటే పాదచారులకు సహాయం చేయాలని సూచించారు. ట్రాఫిక్ సిబ్బంది తప్పనిసరిగా ట్రాఫిక్ రూల్స్ పాటించినప్పుడే సమర్ధవంతంగా విధులు నిర్వహిస్తారని గుర్తుచేశారు. హెల్మెట్ ధరించాలి, లైసెన్సు లేకుండా ప్రయాణం చేయరాదని హెచ్చరించారు. జాతీయ రోడ్డు భద్రత మాసంలో భాగంగా హైదరాబాద్ ట్రాఫిక్ పోలీసులు అనేక అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు వివరించారు. ప్రతిరోజూ ట్రాఫిక్ ఉల్లంగాలన పై కేసులు నమోదు చేయడంతోపాటు, ప్రణలకి నష్టం కలిగించే వారి పై చర్యలు తీసుకోవాలని సూచించారు . ఇక సిగ్నల్ జంప్ చేయడం,మద్యం సేవించి వాహనం నడపడం, అధిక వేగంతో వాహనం నడపడం, మైనర్ డ్రైవింగ్ వంటి వాటిపై ప్రత్యేక నిఘా పెట్టాలని సూచించారు. నార్త్ జోన్ ఎ సి పి శంకర్ రాజు వివిధ అవగాహన కార్యక్రమాల ద్వారా పౌరులను ట్రాఫిక్ ఉల్లంగలపై చైతన్య పరుస్తున్నట్లు వివరించారు. తిరుమలగిరి ట్రాఫిక్ సిబ్బంది ప్రమాదాల నివారణకు కృషిచేసినందుకు గాను అభినదించినారు.

# మాలలు పద్ధతి మార్చుకోవాలి

**- అంబేద్కర్ వాదులు పెరగాల్సిన మాలల్లో అల్లరి మూకలు పెరుగుతున్నారు.**

**-ఎస్సీ వర్గీకరణకు మద్దతు తెలుపుతున్న వారిపై మాలలు చేస్తున్న అనాగరిక దాడులు మానుకోవాలి.**

**-ఎస్సీ వర్గీకరణ కోసం నిలబడ్డ నాయకులను , మేధావులు కంటికి రెప్పలా కాపాడుకుంటాం.**

**-ఎం ఆర్ పి ఎస్ రాష్ట్ర అధ్యక్షులు గోవిందు నరేష్ మాదిగ.**



హైదరాబాద్,జనవరి17,(ప్రజా కలం ప్రతినిధి)

ఎస్సీ వర్గీకరణకు మద్దతుగా నిలబడి ధైర్యంగా గొంతువిప్పి మాట్లాడుతున్న మేధావుల మీద, ప్రజా నాయకులు మీద, కళానేతల మీద సామాజిక మాధ్యమాల్లో అసభ్యపదజాలంతో దూషిస్తూ అనాగరిక దాడులు చేస్తున్న మాలలు తమ పద్ధతిని మార్చుకోవాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు గోవిందు నరేష్ మాదిగ హెచ్చరించారు. ఉస్మానియా యూనివర్సిటీలోని ఆర్ట్ కళాశాల ముందు ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఎం ఎస్ ఎఫ్ తెలంగాణ రాష్ట్ర అధికార ప్రతినిధి కొమ్ము శేఖర్ మాదిగతో కలిసి ఆయన మాట్లాడుతూ "ఎస్సీ వర్గీకరణ న్యాయమైనది కాబట్టే లోకమంతా ఏకగ్రీవంగా మద్దతు తెలుపుతుందని అన్నారు. వర్గీకరణ వ్యతిరేకిస్తూ సమాజంలో ఏకాకిగా నిలబడుతున్నది కేవలం మాలలు మాత్రమే అని అన్నారు. సమయం, సందర్భం వచ్చినప్పుడు గీత గీసి న్యాయం వైపు,ధర్మం వైపు నిలబడ్డవాడే నిజమైన వీరుడిగా,మేధావిగా నిలబడుతారని ఇప్పుడు అలాంటి పాత్రనే డా. పృథ్వీరాజ్ యాదవ్, తెలంగాణ విఠల్, విమలక్క,డా. దరువు అంజన్న,సయ్యద్ ఇస్మాయిల్,నల్గొండ గద్దర్, రేలారే గంగ,తీన్మార్ మల్లన్న వంటి నాయకులు,అలాగే ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం,జయప్రకాష్ నారాయణ,ప్రొఫెసర్ హరగోపాల్,ప్రొఫెసర్ నాగేశ్వర్ రావు,కె. శ్రీనివాస్,నందిని సిధారెడ్డి,దేశపతి శ్రీనివాస్,వి. ప్రకాశ్ వంటి మేధావులు పోషిస్తున్నారని అన్నారు. వారి నిబద్ధతకు,వారి ధైర్యానికి మాదిగ జాతి అలాగే సమాజం జేజేలు పలుకుతుందని అన్నారు. వారిని కంటికి రెప్పలా మాదిగ జాతి కాపాడుకుంటుంది. ఎన్నో సమస్యలకు పరిష్కారాలు చూపి దేశ వ్యాప్తంగా పేరు తెచ్చుకున్న మేధావుల మీద బండబూతులతో దాడులు చేయడం మాలలు చేస్తున్న సిగ్గుమాలిన చర్య అని అన్నారు. సామాజిక మాధ్యమాల్లో బూతులు మాట్లాడుతూ,వారి కుటుంబ సభ్యులను దుషిస్తు,వారి వ్యక్తిత్వాలను కించపరుస్తూ అనాగరిక పద్ధతుల్లో దాడులు చేయడం అత్యంత హేయమైన చర్య అని అన్నారు. బుద్ధి,జ్ఞానం ఉంటే ఎస్సీ వర్గీకరణను ఎందుకు వ్యతిరేకించాలో చర్చ పెట్టి మేధావుల మద్దతును పొందాలి కానీ బూతులతో,విషపు రాతలతో దాడులు చేసి వారిని నియత్రించాలని అనుకోవడం దిగజారుడుతనవే అవుతుందని అన్నారు. ఎస్సీ వర్గీకరణ ఎందుకు అవసరం లేదో అందరిని పిలిచి సమావేశాలు పెట్టి చర్చ చేయండి. అంబేద్కర్ మార్గంలో ఆలోచించండి. మాల కులంలో అంబేద్కర్ వాదులు పెరగాల్సిన స్థానంలో అల్లరి మూకలు పెరుగుతున్నారు. దీనికి పూర్తి బాధ్యత మాల మేధావులు, మాల ఉద్యమ నాయకులే వహించాలి.

ఎస్సీ వర్గీకరణను వ్యతిరేకంగా మాల కులంలో విషం నింపడం వల్ల కొంతమంది ఉన్మాద ప్రవర్తనతో రగిలిపోతున్నారు. వాళ్ళను నియంత్రించాల్సిన బాధ్యత మాల నాయకులు మేధావుల మీదనే ఉన్నది. ఈ అనాగరిక చర్యల వల్ల సమాజం అసహించుకునే పరిస్థితి వచ్చింది. ఇకనైనా ఎస్సీ వర్గీకరణను వ్యతిరేకించే మాలలు తమ తీరును మార్చుకోవాలని కోరుతున్నాం. తీరు మార్చుకోకపోతే మాదిగ జాతి అలాగే సమాజం చూస్తూ మౌనంగా ఉండే పరిస్థితి లేదు అని స్పష్టంగా తెలియజేస్తున్నాం. మంద కృష్ణ మాదిగ తన నాయకత్వం మాదిగ ప్రజలకు సామాజిక విలువలు నేర్పి నిర్మాణాత్మకంగా ముందుకు నడుపుతున్నది. కానీ మాల నాయకులు తమ కులానికి విద్వేషాలు నూరిపోయడం, విషాన్ని చిమ్మడం, అనాగరికంగా ప్రవర్తించడం నేర్పారు. అందు వల్లే ఈ రకమైన దాడులను తెగబడుతున్నారు. ఈ ముప్పై ఏళ్లలో మాలలు ఈ భూమి మీద ఏ ఒక్కరినైనా ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా ఒప్పించగలిగారా? అని ప్రశ్నించారు. అన్నదమ్ముల్లా కలిసి ఉండాలని కోరుకునే వాళ్ళు అవలంభించే సంస్కృతి ఇది కాదని అన్నారు. ఈ విష సంస్కృతి నుండి మాలలు బయటపడాలని కోరుతున్నాం. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ సోషల్ మీడియా తెలంగాణ అధ్యక్షులు ఇనుముల అనీల్ మాదిగ,ఎమ్మార్పీఎస్ హైదరాబాద్ జిల్లా అధికార ప్రతినిధి రొట్టెల సునీల్ మాదిగ,ఎంఎస్ఎఫ్ సీనియర్ నాయకులు సామ్రాట్ అజయ్ మాదిగ,హైదరాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి దావు ఆదిత్య మాదిగ, బొల్లికొండ వేణు మాదిగ,నర్వ దాసు మాదిగ,మంద అనీల్ మాదిగ, వంశీ మాదిగ,ప్రదీప్ మాదిగ,సైదులు మాదిగ,హరి ప్రసాద్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

## కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డికి ముందుగా జన్మదిన శుభాకాంక్షలు

### తలకొండపల్లి కాంగ్రెస్ యువ నాయకుడు పెరుమాండ్ల సురేష్

తలకొండపల్లి, జనవరి 17,(ప్రజా కలం)

ప్రజా నాయకుడు, పిలిస్తే పలికే నేత,బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, అలుపెరుగని ప్రజా సేవకులు, నిత్య కృషివరులు, నిరాడంబరులు నిగర్వి దానంలో కర్ణుడు గుణంలో రాముడు ప్రజా నాయకుడు కార్యసాధకుడు,కల్వకుర్తి అభివృద్ధి ప్రదాత,పేదల పెన్నిధి, విద్యావంతుడు, మంచి మనస్సు గల ప్రజల మనిషి జనహృదయనేత పిలిస్తే పలికే నాయకులు విలువలేరిగిన నాయకుడు పరిణితి చెందిన రాజనీతి రాజనీతజ్ఞుడు కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేస్తూ ఈ కొత్త సంవత్సరంలోకి అడుగుపెడుతూ నూతన ఉత్తేజంతో మరింత ముందుకు సాగాలని ఆశిస్తూ యంగ్ అండ్ డైనమిక్ లీడర్ అందరి మన్ననలు పొందిన అభిమాన నాయకుడికి మరొక్క మారు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.



Corporate .Office :1-7-511/4, Gemini Colony, Near Pochamma Temple, Zamistanpur, HYDERABAD, TELANGANA, 500020 Cell: 9010972526

Printed, Published and owned by **Kalakonda Ramakrishna**, Printed at M/s. Swetha Offset Printers, H.No. 2-10-92, Weekly Bazar, Boigally, Nizamabad-503001, Telangana State and Published from H.No. 2-10-92, Weekly Bazar, Boigally, Nizamabad-503001, Telangana State, Editor: **Kalakonda Ramakrishna**, RNI. Regn.No. TELTEL/2010/33275, Cell: 90109 72526, Email:prajakalam2010@gmail.com